VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-[illegible]
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

విశాలాంధ్ర

704621

సంపుటి 25 సంచిక 102 | విజయవాడ 27—7—75 ఆదివారం | 8 పేజీలు 25 పైసలు

నూలు ఉత్పత్తి తగ్గుదల
విద్యుత్ కొరత మూలంగా

కోయంబత్తూరు జూలై 26

విద్యుత్ కొరత మూలంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో గత జూన్ మాసంలో నూలు ఉత్పత్తి మామూలుగా కంటె 19½ శాతం తగ్గిపోయింది.

దక్షిణభారత్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పై విషయం తెలిపారు.

ఈ సంవత్సరం జూన్ అంతంనాటికి 188 నూలు మిల్లుల్లో 60,788 బేళ్ళ నిల్వలున్నాయని తెలిపారు.

ప్రాథమిక చేనేతకేంద్రాల నిల్వలలో 50 శాతం కొనుగోలు: రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కేశవులు ఆదేశం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ జూలై 26

ప్రాథమిక చేనేత సహకార కేంద్రాల వద్ద వున్న వస్త్రాల నిల్వలలో 50 శాతాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఎపెక్స్ సొసైటీను నేడిక్కడ ఆదేశించారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సభలో ఆయన నేడు ప్రసంగించారు. ప్రొక్యూర్‌మెంట్ ధరలో ప్రాథమిక కేంద్రాలకు కనీసం 5 శాతం లాభం ఇవ్వాలని ఆదేశించారు. ప్రాథమిక కేంద్రాలు నూలును ఎక్కడనుండయినా కొనవచ్చని ప్రకటించారు. ఇందువలన ఎపెక్స్ సొసైటీకు నష్టం వస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆ సమస్యను పరిశీలించగలదని హామీ యిచ్చారు.

చేనేత రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15 లోగా ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి నిర్ణయాలు తీసుకొనగలమని వెల్లడించారు.

సెంట్రల్ బ్యాంకునుండి ప్రాథమిక కేంద్రాలకు విడిగొట్టరావలసిన బాటాను తీసుకొనడానికి ప్రయత్నించగలమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న రుణ సంస్థలనుండి చేనేత కార్మికులకు కూడ సహాయం అందేలా చూడగలమన్నారు.

కేంద్రంనుండి లభించే సహాయాన్ని టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కు కేటాయించి మరికొన్ని చర్యలు తీసుకొనగలమన్నారు. చేనేత కార్మికులకు వర్తించే వేతనాలు చెల్లించాలని మాస్టర్ వీవర్సును ఆదేశించినట్లు వెల్లడించారు.

కంట్రోలు వస్త్రాలలో 25 శాతం ఉత్పత్తికి చేనేత కార్మికులకు కేటాయించుటకు హర్షం ప్రకటించారు. కంట్రోలు వస్త్రాల పంపిణీ బాధ్యతనుకూడ వారికి అప్పగించాలని కోరారు.

భారత చేనేత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వల సత్యనారాయణ ప్రసంగిస్తూ ప్రధాని 20 అంశాల కార్యక్రమంలో ఒకటైన చేనేత కార్మికుల వసతి అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే సోషలిస్టు దృక్పథంతో చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక సహకార చేనేత కేంద్రాలకు మార్కెటింగ్ సౌకర్యాన్ని మరింతగా కల్పించాలని కోరారు.

ప్రాథమిక కేంద్రాలు సరిగా పనిచేయుటానికి ప్రభుత్వం పటిష్టవంతమైన చర్యలు తీసుకోవాలని శ్రీ గంటి పున్నయ్య కోరారు.

ప్రాథమిక చేనేత కేంద్రాలవద్దవున్న నిల్వల విడుదలకు సహాయపడాలని శ్రీ అలక కాశాచార్య కోరారు. ఎన్నిక జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులు చేనేత కార్మికుల కష్టాలను తెలుపుతూ ప్రసంగించారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ మిల్లులను కాపాడటానికి రు. 100 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం చేనేతకార్మికుల సహాయానికి సరైనచర్యలు తీసుకోలేకున్నారు.

ప్రభుత్వంనుండి స్పష్టమైన హామీ లేకుండా ఎపెక్స్ సొసైటీ ప్రాథమిక కేంద్రాల నిల్వలను కొనుగోలుచేయ లేకపోతున్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం చైర్మన్ శ్రీ టి. రామకృష్ణయ్య ప్రారంభంలో స్వాగతం చెప్పారు.

సూపర్‌బజార్ మేనేజిమెంటులో సిబ్బందిభాగస్వామ్యం

హైదరాబాదు, జూలై 26

సూపర్‌బజార్ మేనేజ్‌మెంటులో సిబ్బందికి భాగస్వామ్యమిస్తూ సూపర్ బజార్ మేనేజిమెంటును రాష్ట్రప్రభుత్వం నేడు పునర్వ్యవస్థీకరించింది.

ఈ బోర్డులో 50 శాతం మహిళాసభ్యులు వుండటం మరో విశేషం.

అమెరికా ఆయుధాల అమ్మకాలహెచ్చింపు

వాషింగ్‌టన్, జూలై 26

నాలుగు నాటో దేశాలు రెండు వేల మిలియన డాలర్లకంటె ఎక్కువ విలువచేసే నూతన విమానాలకై చేసిన ఉత్తర్వుల కారణంగా గత ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఆయుధాల అమ్మకాలు 910 మిలియన్ డాలర్లకి పెరిగినట్టు రక్షణశాఖ లెక్కలు సూచిస్తున్నాయి.

జూన్ 30 తో పూర్తి అయిన ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆయుధాల అమ్మకం గత సంవత్సరం కంటే 9,4[illegible] మిలియన్ డాలర్లు అధికంగా వున్నాయి.

నాటో సభ్యదేశాలకి గత సంవత్సరం ఆయుధాల అమ్మకాలు తగ్గిపోయినవి, కాని బెల్జియం, డెన్మార్క్, నెదర్లాండ్స్, నార్వేదేశాలు ఫ్రాన్సు మిరేజ్ 1 - బి యుద్ధ కొత్త యు. ఎస్. ఎఫ్. 16 యుద్ధ విమానాలను కొనాలని నిర్ణయించుకొంతో అది పెరిగిందని పెంటగాన్ అధికార వర్గాలు ప్రకటించాయి.

ప్రపంచ వ్యాపితంగా ఆయుధాల అమ్మకాల్ని పెంచడంవల్ల ఫోర్డు ప్రభుత్వం పార్లమెంటులో ఎక్కువ విమర్శలకు గురిఅవుతుంది.

1975 ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఆయుధాల కొనుగోలు దేశాలు 72. గత సంవత్సరంతో పోలిస్తే ఇవి మరో మూడు దేశాలకు పెరిగాయి.

ఇజ్రాయిల్‌తోసహా పశ్చిమాసియాలోని మిగతా అరబ్ దేశాలు అమెరికానుండి ఆయుధాల కొనుగోలులో ప్రథమ స్థానంలో వున్నాయి.

గత సంవత్సరం ఇరాన్ కొనుగోలు చేసిన ఆయుధాలు 2,481,833 డాలర్లయితే యీ సంవత్సరం అది 1,300 డాలర్లకి తగ్గింది.

నూతన ఆర్డర్లలో సౌదీ అరేబియా 1,273,717,000 డాలర్ల విలువగల్గిన ఆయుధాలని కొనుగోలు చేసింది.

గోదావరి జలాల వివాదంపై

తాత్కాలిక ఒప్పందమేదీ జరగలేదని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూలై 26

గోదావరి జలాల సంబంధ వివాదంపై తాత్కాలిక ఒప్పందం ఏదీ జరగలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ స్పష్టీకరించారు.

ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సాల మధ్య తాత్కాలిక అంగీకారం లేదా ఒప్పందం కుదిరినట్లు భోపాల్,బొంబాయినుండి వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

పై నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు అసంపూర్ణంగా ముగిశాయని, సమస్యకు సంబంధించిన ఆయా అంశాలను నాలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారని వచ్చిన వార్తలను విలేకరులు ఆయనదృష్టికి తీసుకరాగా "అధికారస్థాయి చర్చలు ముగిశాకనే ముఖ్యమంత్రుల అంగీకారం సమస్య ఉత్పన్నమవుతుందని" ఆయన అన్నారు.

40 వేల టన్నుల నూకలు ఎగుమతి

హైదరాబాదు, జూలై 26

భారత ఆహార కార్పొరేషన్‌ద్వారా కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 40 వేల టన్నుల నూకలు ఎగుమతి చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

సమగ్ర విద్యాబిల్లు

హైదరాబాదు, జూలై 26

శాసనసభ వర్షాకాల సమావేశం అనగా వచ్చే నెల చివరినాటికి రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో సమగ్ర విద్యా బిల్లును ప్రవేశ పెడుతుందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు.

ఇంకా ఆ సమావేశంలోనే ముందుకురానున్న ప్రధానమైన బిల్లులలో పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ బిల్లు వుంటుందని ఆయన అన్నారు.

ఏటా 1500 కోట్ల పంట నష్టం

బెంగుళూరు, జూలై 26

తెగుళ్ళ, చీడపురుగులు, కలుపు వల్ల ఏటా దేశంలో రు. 1500 కోట్ల విలువగల పంట నష్టమవుతున్నది. ఒక్క కర్ణాటకలోనే రు. 230 కోట్ల పంట [illegible] నాశనమవుతోంది. భారత పెస్టిసైడ్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఆర్. బాబుజా నేడిక్కడ పత్రికా సమావేశంలో పై విషయం తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత ప్రధాని సూచన

న్యూఢిల్లీ, జూలై 26

ప్రస్తుత స్థితి క్రమశిక్షణ, సహకారాల యుగానికి దారితీస్తుందన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ వ్యక్తంచేశారు.

నిన్న తన నివాస గృహంలో [illegible] ప్రసంగిస్తూ ఆమె పై విధంగా ఆశాభావం వెల్లడించారు.

రాష్ట్రాలనుండి వచ్చినవారందరూ ఆయా ప్రాంతాల పరిశుభ్రతబాధ్యతను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

నగరాల పౌర బాధ్యతల నిర్వహణలో పాల్గొనాలని పరిసరాల పరిశుభ్రతపైనే అనుభవజ్ఞులతో అట్టే అవసరముందని ఆమె అన్నారు.

రాజధానిలో కొత్తగా ఆసుపత్రి నెలకొల్పాల్సిన అవసరం వున్నదని ఢిల్లీ రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ జగదీష్‌కపూర్ ప్రధానికి సూచించారు.

రాళ్లు కూలి ముగ్గురు మృతి ఎమ్మిగనూరులో

హైదరాబాద్, జూలై 26

కర్నూలుజిల్లా ఎమ్మిగనూరువీవర్స్‌కోఆపరేటివ్ సొసైటీకి చెందిన గోడౌన్‌లో రాళ్లు కూలి ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ నెల 24 న యీ దుర్ఘటన జరిగింది.

గాయపడిన మరో ఐదుగురిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారని ఇక్కడి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు అందిన సమాచారం తెలుపుతోంది. గాయపడిన వారంతా అపస్మారక స్థితిలో వున్నారు.

మీసా క్రింద మాజీ రాజా అరెస్టు

శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ స్వాధీనం

భోపాల్, జూలై 26

ఒక సంస్థానానికి చెందిన మాజీ రాజాను మీసా క్రింద అరెస్టు చేసినట్టు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు యిక్కడ పత్రికలవారితో చెప్పారు.

దేవస్‌కు 21 కిలోమీటర్ల దూరంలో గల [illegible] నది ఒడ్డునే ఆయనకు సంబంధించిన స్థలంలో ఒక శక్తివంతమైన వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్, రెండు రిసీవర్ సెట్లను స్వాధీనం చేసుకున్న అనంతరం ఈ అరెస్టు జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

అరెస్టు చేయబడిన ఈ మాజీ రాజా జనసంఘ్ మాజీ ఎం. ఎల్. ఎ. అని జనసంఘ్ ఉపాధ్యక్షురాలు విజయరాజె సింధియా (యం. పి) కు అతి సన్నిహితుడని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ ట్రాన్స్‌మీటర్ విదేశంలో తయారైనదని, ట్రాన్స్‌మిటర్‌తోపాటు రెండు పెద్ద, రెండు చిన్న డైనమోలు, ఎంతోదూరంనుండి కంట్రోలుచేయ గలిగే పరికరాలను, కేబుల్ ఇతర పరికరాలు అక్కడే స్వాధీనం చేసుకోవటం జరిగిందని ఆయన అన్నారు.

ప్రపంచంలోని ఏ ప్రాంతం నుండైనా ఈ ట్రాన్స్‌మిటర్ సమాచారాన్ని తీసుకోగలదని, సమాచారాన్ని ఎక్కడికైనా పంపగల శక్తివంతమైనదని ముఖ్యమంత్రి అన్నారు.

షేర్ సింగ్ సస్పెన్షన్

కాంగ్రెస్ పార్టీ నుంచి

న్యూఢిల్లీ, జూలై 26

కేంద్ర మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యులు షేర్‌సింగ్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేశారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నందుకుగాను ఆయనపై ఎ. ఐ. సి. సి అధ్యక్షులు శ్రీ బారువా పై చర్య తీసుకున్నారు.

గుజరాత్‌కు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యులు శ్రీ అమూల్ దేశాయ్‌ను కూడా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించారు.

ముగ్గురు సైన్యాధికారులకు అధికారం అప్పగింత: పోర్చుగీస్ సాయుధ బలగాల ఉద్యమం నిర్ణయం

లిస్బన్, జూలై 26

పోర్చుగల్లో సాయుధ బలగాలు నిన్న ముగ్గురు సైన్యాధికారులకు అధికారం అప్పగించారు.

సాయుధ బలగాలఉద్యమంఅసెంబ్లీ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ అసెంబ్లీ జనరల్‌వాడీ ప్రధాని జనరల్ వాస్కో గాంసాల్వెస్, అధ్యక్షుడు జనరల్ కోస్టాగోమ్స్ జాతీయ భద్రతా దళాల అధిపతి ఒటెలో సరైవా డి కార్వాల్హో కు అధికారం ఇవ్వడానికి అంగీకరించారని చెప్పారు.

ఇది కమ్యూనిస్టు అనుకూల ప్రధాని గాంసాల్వెస్‌కు పూర్తి విజయమని సైన్యంలోని మితవాదులకు దెబ్బ అని ఎ. పి. లేఖరి వ్రాస్తున్నారు.

ఇప్పటికి సర్వాధికారాలున్న పై విప్లవమండలి సలహా సంఘంగా రూపొందుతుందని ఆ ప్రతినిధి అన్నారు.

"కేంద్రీకృత అధికారానికి వీలుగా యీ ముగ్గురు జుంటాకు అధికారం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయించిందని చెప్పారు.

మృణాళ్ గోరే పరారీలో వున్నట్లు ప్రకటన

బొంబాయి, జూలై 26

సోషలిస్టు పార్టీ శాసనసభ్యురాలు శ్రీమతి మృణాళ్ గోరే, హింద్ మజ్దూర్ పంచాయత్ [illegible] శ్రీ యస్. ఆర్. [illegible] ఇద్దరూ పోలీసు కమిషనరు యొక్క నిర్బంధపు ఉత్తర్వులనుండి తప్పించుకు తిరుగుతున్నారని ఒక ప్రభుత్వ గెజెట్ నోటిఫికేషన్ ప్రకటించింది.

వీరిద్దరు బొంబాయికి చెందినవారే అంతరంగిక భద్రతాచట్టం కింద వీరిద్దరిని నిర్బంధంలోకి తీసుకోవాల్సిందిగా పోలీసు కమిషనర్ శ్రీ తంకీవాలె జూన్ 28న ఉత్తర్వులు జారీచేశారు.

జూలై 23 నుండి 30 రోజుల లోగా వీరిద్దరూ పోలీసు కమిషనర్ ముందుహాజరు కావలసివుంది.

చుంగ్ హాంగ్ కాంగ్ పయనం

కలకత్తా, జూలై 26

భారత్‌లో పదిరోజుల పర్యటన అనంతరం గయానా అధ్యక్షులు ఆర్థర్ చుంగ్ నేడు ఇక్కడినుండి హాంగ్‌కాంగ్ బయల్దేరి వెళ్లారు.

ముగ్గురుకన్నా మించితే పన్ను

కర్నాల్, జూలై 26

ముగ్గురుకన్నా మించిన సంతానం గల వారిపై ప్రత్యేక పన్ను విధించేందుకు అనుమతి యివ్వాల్సిందిగా కర్నాల్ పంచాయతీ సమితి హర్యానా ప్రభుత్వాన్ని కోరింది.

ఈ పంచాయతీ సమితి ఆమోదించిన ప్రతిపాదన ప్రకారం నాలుగవ సంతానం గల వారు ప్రతి బిడ్డకు రు. 15 చొప్పున ఐదవ బిడ్డకు రు. 30 చొప్పున. ఆరవ బిడ్డకు రు. 60 చొప్పున. అంతకు పైబడిన సంఖ్యకు రు. 10 చొప్పున పన్ను చెల్లించవలసి వుంటుంది.

ఈ పన్ను క్రింద 156 గ్రామాలలోని ఒక లక్ష 20 వేల జనాభా వస్తుందని సమితి ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ నాథా సింగ్ తెలియజేశారు.

న్యూఢిల్లీ, జూలై 26

గ్యాస్‌ను శుద్ధి చేయబడిన సల్ఫ్యూరిక్ యాసిడ్‌పై టాక్స్ పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

జూలై 26 నుండి అది అమలులోకి వస్తుంది.

రాష్ట్రంలో త్వరలో మరో పాల ఫ్యాక్టరీ

హైదరాబాద్ జూలై 26

రోజూ 8 టన్నుల పాలపొడి ఉత్పత్తి అయ్యే పాలపొడి ఫ్యాక్టరీ అతిత్వరలోనే ఇక్కడ ఉత్పత్తి ప్రారంభిస్తుందని రాష్ట్ర పాడిపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి. వి. రత్నం నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఇది సెంట్రల్ డైరీ ఆవరణలోనే వుంటుందన్నారు.

రాష్ట్రంలో ఇలాంటి ఫ్యాక్టరీలలో ఇది రెండవదని విజయవాడలో ఇప్పుడొకటి పని చేస్తున్నదని ఆయన చెప్పారు.

పాడి కాలంలో ఉత్పత్తిదార్లు అందచేసే పాలను తమ కార్పొరేషన్ పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నదని, ప్రతిపాదిత పాలపొడి ఫ్యాక్టరీ పనిచేయడం ప్రారంభిస్తే ఉత్పత్తిదార్లు అందించే మొత్తం పాలను తీసుకుని వాటిని పొడిగా మార్చడానికి వీలుంటుందని శ్రీ రత్నం తెలిపారు. తరుగు మాసాల కాలంలో ఆ పొడిని తిరిగి పాలుగా మార్చుకోవచ్చునన్నారు.

ఇల్లు కూలి నలుగురి మృతి

శ్రీనగర్, జూలై 26

నగరంలోని జిల్‌గేట్ ప్రాంతంలో ఒక యిల్లు కూలి పడిపోయినందువలన ఒక కుటుంబంలోని నలుగురు వ్యక్తులు మరణించారు.

భారీ వర్షం కురుస్తుండగా యీ ప్రమాదం జరిగింది.

ఈ సంఘటన జరిగిన వెంటనే అక్కడకు వచ్చిన పోలీసులు వేరే గదిలో నిద్ర పోతున్న యిద్దరు పిల్లలను రక్షించగలిగారు.

డా॥ జైనకు యావజ్జీవ శిక్ష

న్యూఢిల్లీ, జూలై 26

శ్రీమతి విద్యాజైన్ హత్యకేసులో ప్రఖ్యాత కంటి వ్యాధినిపుణులు డా॥ యన్. యస్. జైనతోసహా మిగతా ఆరుగురు తోటి ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షను విధించారు.

డా॥ జైన్ భార్య శ్రీమతి విద్యాజైన్ ను 73 డిసెంబరు 4 రాత్రి డిఫెన్స్‌కాలనీలోని వారి యింటి వెలుపల పొడిచి చంపారు.

ఢిల్లీ సెషన్స్‌జడ్జి శ్రీ కె. యస్. సిద్దు విధించిన యావజ్జీవ కారాగార శిక్షలో మిగతా ఆరుగురు ముద్దాయిలు డా॥ జైన మాజీ కార్యదర్శి శ్రీమతి చంద్రేశ్‌శర్మ, మాజీ పైలటు శ్రీ రాకేశ్ కౌశిక్, రాజస్థాన్‌కు చెందిన ఉజాగర్‌సింగ్, కర్తార్‌సింగ్, ఢిల్లీ సమీపంలోని భల్లాభర్ క్షేత్రం యజమాని భగీరథ్‌సింగ్, అతని మేనల్లుడు.

ఎనిమిదవ ముద్దాయి అయిన టాక్సీ డ్రైవరు రాంజీ అప్రూవర్‌గా మారినందువల్ల అతన్ని వదిలివేశారు.

పాక్‌లో వరదలు

ఇస్లామాబాద్, జూలై 26

పాక్‌లోని పశ్చిమ పంజాబ్‌లో వరదల వల్ల 49 మంది మృతి చెందారని, 251 గ్రామాలు వరదలకు గురయ్యాయని అధికార వర్గాలు తెలిపాయి.

అమెరికా స్థావరాల స్వాధీనానికి టర్కీ ప్రభుత్వ నిర్ణయం

అంకారా, జూలై 26

టర్కీలోని అమెరికా స్థావరాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు టర్కీ నేడు ప్రకటించింది.

టర్కీపై [illegible] ఆయుధ సరఫరాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా ప్రతినిధుల సభ గత గురువారం తిరస్కరించినందున టర్కీ ఈ చర్య తీసుకుంటున్నది.

నాటో కార్యకలాపాలకు మాత్రమే ఉపయోగించినంతకాలం టర్కీ రక్షణప్రాంతం స్థావరంగానే వుంటుంది

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీ విషయం తెలిపారు.

1969 జూలై 5 న టర్కీ, అమెరికాల మధ్య కుదిరిన సమిష్టి రక్షణ ఒప్పందాన్ని, దాని ఇన్‌సిరిక్ స్థావరం అమెరికా అధీనత ఒప్పందాలు చెల్లవని తెలిపారు.

ఫోర్డ్ పర్యటన ప్రారంభం

వాషింగ్‌టన్, జూలై 26

యూరప్ భద్రతా సహకార ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు ఫోర్డు నేడు బలపరిచారు.

హెల్సింకీలో యీ ఒప్పందంపై సంతకాలు జరుగనున్నాయి.

అయితే బాల్టిక్ రాజ్యాలను సోవియట్ "స్వాధీనం చేసుకోవడాన్ని" లేదా ప్రస్తుత తూర్పుయూరప్ సరిహద్దులను శాశ్వతంగా గుర్తించబోమని ఫోర్డ్ అన్నారు.

ఫోర్డ్ విదేశాంగమంత్రి కిసింగర్‌తో యూరప్ దేశాల పర్యటనకు బయలు దేరారు.

ఆయన పోలెండ్ ఫిన్లాండ్, యుగోస్లావియా, రుమేనియాలలో పర్యటిస్తారు.

హెల్సింకీలో శిఖరాగ్ర సభకు హాజరవుతారు.

సీటో కూటమి రద్దుకు అమెరికా సంసిద్ధత?

వాషింగ్‌టన్, జూలై 26

థాయిలాండ్, ఫిలిప్పీన్సు గనక సీటో సైనిక కూటమిని రద్దు కోరుకున్నట్లయితే అమెరికా అందుకు సిద్ధంగా వున్నదని అధికార వర్గాలు నేడిక్కడ సూచన ప్రాయంగా తెలిపాయని రాయిటర్ భోగట్టా. అయితే ఆ రెండు దేశాలు ఇప్పటికి అలాంటి ప్రతిపాదనేదీ చేయలేదని ఆ వర్గాలు తెలిపాయి.

సీటో కూటమిలో థాయిలాండ్, ఫిలిప్పైన్స్, పాకిస్తాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, అమెరికాలు సభ్య దేశాలు.



ఆగష్టు 1 విడుదల! ఉదయం ఆటతో

జయప్రద మూవీస్

నాకూ స్వతంత్రం వచ్చింది

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: ఎం. ప్రభాకరరెడ్డి

దర్శకత్వం: లక్ష్మీదీపక్

కథ,మాటలు: గణేష్ పాత్రో

ప్రముఖ నాటక రచయిత శ్రీ గణేష్ పాత్రో తనజీవితానుభవాన్ని, గ్రామీణ జీవితాన్ని నాటికల రూపంలో రచించారు దానినే యీనాడు చలన చిత్రంగా రూపొందించారు · ఈనాడు గ్రామీణ ప్రాంతంలో 100 కి 80మంది దరిద్రం 40మంది గర్భదరిద్రం ఎందుకు అనుభవిస్తున్నారు?.... గ్రామీణ ప్రాంతంలో కష్టజీవులు బానిస బ్రతుకులు ఎందుకు సాగిస్తున్నారు?....

VEEKAY

నవయుగ



లంకంత ఆస్థి పెద్దన్నగారి యాజమాన్యంలో ఆ ఆస్థి అంతా వారి ఎస్టేటులో పనిచేస్తున్న ఉద్యోగులు సగం చక్కబెట్టుకున్నారు పోయినఆస్థిని ఈ అన్నదమ్ములు ఎలా తిరిగి రాబట్టుకున్నారు!

రంజిత్ శ్రీ మూవీస్

చీకటి వెలుగులు

ఈస్ట్‌మన్‌కలర్

కథ దర్శకత్వం కె.ఎస్. ప్రకాశరావు

నిర్మాత కౌమూరి రంజిత్‌కుమార్



ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు

రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్

బలిపీఠం

ఈస్ట్‌మన్‌కలర్

యదార్థవాది లోకవిరోధి అంటారు! అయినప్పటికిన్నీ....నేను....కోర్టులో నిజం చెప్తేస్తూవుంటాను!....యస్సు! యస్! యస్! అమ్మమ్మ! ఈ యస్సు ఎంతమాత్రమునున్నూ యస్సుకాదు!

ఈ యస్సు గారిపై మీ తీర్పు ఏమిటి?

నిర్మాత వై. సునీల్ చౌదరి

మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం దాసరినారాయణరావు

VEEKAY

విశాలాంధ్ర
1975 జులై 27 ఆదివారం

పురానా ఆర్థిక నేరాలు

ఆధునిక సమాజంలో వ్యక్తి స్వాతంత్ర్యం అన్న భావనకు కొన్ని పరిమితులున్న వాస్తవాన్ని యిప్పటికి దాదాపు అన్ని రాజ్యాంగాలు, న్యాయశాస్త్ర విధానాలు ఏదో ఒక మేరకు గుర్తిస్తున్నాయి. వైయక్తిక స్వేచ్ఛకు సంబంధించిన వాక్స్వాతంత్ర్య, భద్రతా, భావ ప్రకటనా స్వాతంత్ర్యాలను, ఆర్థిక పరమైన వ్యాపార స్వేచ్ఛను ఒకే రకంగా చూడడం సరికాదన్న అభిప్రాయం కూడా నానాటికీ బలపడుతోంది.

ఒకప్పుడు సాంప్రదాయకంగా అనుల్లంఘనీయమైన వ్యక్తిగత స్వాతంత్ర్యంలో భాగం పరిగణించబడుతూవచ్చిన కంట్రాక్టులు, ఆస్తి హక్కులు, వాణిజ్య వ్యాపార స్వేచ్ఛలకు చట్టపరంగా వెలువడిన కొత్త అధ్యాయాలు, భాష్యాలతో ఆర్థిక నేరాలకు సంబంధించి గణనీయమైన శిక్షాస్మృతి విభాగం యిప్పటికే కొంతవరకు రూపొందింది.

వ్యాపారస్వేచ్ఛ పేరిట దొంగనిల్వలను దోపిడీకానీ, వృత్తి స్వాతంత్ర్యం పేరిట స్మగ్లింగ్ కార్యకలాపాలు యితర అక్రమాలనుకానీ, ధర ఒప్పందం అంటూ జరిగే అక్రమ వ్యాపార పద్ధతులను కానీ వ్యక్తి స్వాతంత్ర్యం పేరిట కాలదోషంపట్టిన సాంప్రదాయిక న్యాయశాస్త్ర భావనలను పూర్తిగా సమర్థించడం ఈనాడు సాధ్యం కాదు. అందుకే స్వేచ్ఛా ప్రపంచంగా పరిగణించబడే పెట్టుబడిదారీ దేశాలలో సైతం ఆర్థిక నేరాలకు సంబంధించి పై అవగాహనలో కూడ ఎంతో కొంత మార్పు వచ్చింది. గుత్త ధోరణులకు వ్యతిరేకంగా చట్టాలు అమల్లో వున్నాయి.

పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా పుణ్యమా అని మన దేశంలో కూడా పన్నుల ఎగవేత, దొంగనిల్వలవల్ల లాభార్జన, స్మగ్లింగ్ వంటి పురానా ఆర్థిక నేరాలు బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. చట్టాలున్నా చిన్న చేపలను మింగి బలిసే తిమింగలాలవంటి గుత్త సంస్థలు ప్రాబల్యాన్ని పుంజుకొంటున్నాయి. ఇందుకు సరకుల ఉత్పత్తి, ధరల నిర్ణయం, మార్కెటింగ్ లాంటి విషయాల్లో అనేక విధాలైన అక్రమ పద్ధతులు అనుసరింపబడుతున్నాయి. ఎన్ని కమిషన్లు సిఫారసు చేసినా, మరెన్నో చట్టాలు చేయబడినా వ్యక్తిగత స్వాతంత్ర్యాలకు ప్రత్యేకించి ఆస్తి, వ్యాపార, వృత్తి పరమైన హక్కులకు సంబంధించి పాత అవగాహన యింకా కొనసాగుతుండటం మూలాన ఆచరణలో అవి అమలు జరిగేందుకు అనేక రకాల ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి.

వ్యక్తిగత స్వాతంత్ర్యాలకు, ప్రజల సామూహిక సామాజిక-ఆర్థిక ప్రయోజనాలకు మధ్య సమన్వయం వుండాలని ఏదో యిటీవల లోక్‌సభలో ప్రధాని ఒక సందర్భంలో పేర్కొన్నారు. అదే ఆచరణలో వ్యక్తం గావడం లేదు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు, ఆదేశ సూత్రాలకు మధ్య సమన్వయ దృష్టితో పరిశీలించవలసి వచ్చిన సందర్భాలలో న్యాయస్థానాలు యిచ్చిన తీర్పులలో అత్యధిక భాగం అందుకు నిదర్శనం. మరో సందర్భంగా ఆమే ప్రస్తావించినట్లు సాంకేతిక కారణాలపై చివరికి అరెస్టు కాగానే విడుదల అయ్యేందుకు వీలుగా కొందరు స్మగ్లర్లు ముందుగానే బెయిల్ ఉత్తర్వులు పొందగలిగారంటే అది కూడా దాన్నే సూచిస్తుంది. తాజాగా ఆర్థికమంత్రి పేర్కొన్నట్లు దర్యాప్తు దశలోనే ఆదాయపు పన్ను, సంపదపన్ను కేసుల్లో స్టే ఉత్తర్వులు పొందే అవకాశం వుండటం మూలంగా ఎదురవుతున్న యిబ్బందులూ ఆ పరిస్థితికి చిహ్నమే.

ఆర్థిక నేరాలను ప్రత్యేక దృష్టితో పరిగణించి వాటి విషయంలో యింతవరకు వస్తున్న ధోరణికి భిన్నమైన దృక్పథం అనుసరించవలసిన అవసరాన్ని ఈ పరిస్థితి తెలియచేస్తుంది. ఆదేశ సూత్రాల అమలుకై ఉద్దేశించబడిన జాతీయకరణ, భూ సంస్కరణలు మొదలైన అంశాలకు సంబంధించి కోర్టు పరిశీలనలకు జోక్యానికి అవకాశాలను పరిమితం చేసినట్లే వీటి విషయంలోనూ రాజ్యాంగ పరమైన, చట్ట పరమైన ఏర్పాట్లను సత్వరం రూపొందించవలసి వుంటుంది. ఇది ఎంత త్వరగా జరిగితే జాతీయ ప్రయోజనాలకు అంత శ్రేయస్కరం.

సమస్తిపూర్ బాంబుదాడిలో ప్రధాన నిందితుని అరెస్టు

పాట్నా, జులై 25

సమస్తిపూర్ బాంబు దాడికి ప్రధాన కారకుడైన వ్యక్తిని సి.బి.ఐ. అధికారులు అరెస్టు చేసినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ దాడిలో అప్పటి రైల్వే మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా మరణించిన విషయం పాఠకులకు విదితమే.

కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో ఈ వ్యక్తిని సి.బి.ఐ. అధికారులు అరెస్టు చేశారు.

నిషేధించబడిన ఆనంద్ మార్గ్‌కు చెందిన కార్యకర్త యిచ్చిన సమాచారం ఆధారంగా సి.బి.ఐ. అధికారులు ఆ వ్యక్తిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

జనవరి 2 న జరిగిన సమస్తిపూర్ బాంబుదాడికి, ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. యన్. రే కారుపై బాంబు విసిరిన ఘటనకు ఆనంద్ మార్గ్ కార్యకర్తలు కారణమని సి.బి.ఐ. నిర్ధారణకు వచ్చింది.

మిశ్రా హత్యకు ప్రత్యేకంగా బాంబు విసిరిన వ్యక్తికోసం సి.బి.ఐ. అధికారులు దేశవ్యాప్తంగా గాలింపు జరుపుతున్నారు.

మిగులు భూమి అప్పగింత

దేవాదాయశాఖ మంత్రి నిర్ణయం

విశాఖపట్నం, జులై 25

భూ సంస్కరణల అమలును వేగిరపరచేందుకు దోహదం చేయటానికి తన మిగులు భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి స్వాధీనం చేయగలనని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు వేదికపై ప్రకటించారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని ధృవీకరించటానికి ఏర్పాటు చేయబడిన విశాఖజిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం తాలూకాలో తనకు గల 10.4 హెక్టార్ల మిగులు భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తానని అన్నారు.

అంతకు ముందు మంత్రి బోనసరు, విశాఖపట్నం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సీతారామరాజు మాట్లాడుతూ తనకుగల 32 హెక్టార్ల మిగులు భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తానని తెలిపారు.

భారత్‌కు సోవియట్ న్యూస్‌ప్రింట్

మాస్కో, జులై 25

ప్రస్తుత సంవత్సర వాణిజ్య పథకం కింద అక్టోబర్-డిసెంబర్ల మధ్య 24 వేల మెట్రిక్ టన్నుల న్యూస్‌ప్రింట్‌ను సోవియట్ నుండి దిగుమతి చేసుకునేందుకు భారత్ సదోవ కాంట్రాక్టు చేసుకుంది.

మెట్రిక్ టన్నుకు భారత్ రు. 2,950 చెల్లిస్తుంది. ప్రపంచ మార్కెట్‌లో ప్రస్తుతం ఇది అతి తక్కువ ధర.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎం. ఎస్. మిశ్రా నాయకత్వాన వచ్చిన భారత ప్రతినిధివర్గం ఇక్కడ రెండు రోజుల సంప్రదింపులు జరిపిన అనంతరం కాంట్రాక్టుపై సంతకాలు జరిగాయి.

షట్సూత్ర పథకం కింద లభించిన నిధుల కేటాయింపు

హైదరాబాదు, జులై 26

1975-76లో షట్సూత్ర పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రు. 18 కోట్ల ప్రత్యేక సాయం తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతాలకు [illegible] నిష్పత్తిలో వివిధ జిల్లాలకు కేటాయిస్తారు.

తెలంగాణాకు రు. 675 లక్షలు, రాయలసీమకు రు. 485.89 లక్షలు, కోస్తా ఆంధ్ర ప్రాంతానికి రు. 289.11 లక్షలు వస్తాయి.

మిగతా మొత్తం పరిశ్రమలు, ఉన్నత విద్య కింద ప్రాంతీయ పథకాలకు కేటాయించారు.

జిల్లావారీ కేటాయింపు ఇలా వుంది (లక్షల రూపాయలలో):

శ్రీకాకుళం 69.64, విశాఖపట్నం 68.88, తూర్పు గోదావరి 44.35, పశ్చిమ గోదావరి 6.74, కృష్ణా 16.46, గుంటూరు 20.15, ప్రకాశం 61.13

కడప 78.54, అనంతపురం 100.93, కర్నూలు 91.65, మహబూబ్‌నగర్ 127.27, హైదరాబాద్ 47.44, మెదక్ 82.95, నిజామాబాద్ 43.95, అదిలాబాద్ 43.40, ఖమ్మం 65.10, నల్గొండ 93.66

కమ్యూనిస్టు తోడ్పాటు లేనిదే ప్రభుత్వం ఏర్పాటు అసాధ్యం

ఇటలీ సోషలిస్టుపార్టీ స్పష్టీకరణ

రోమ్, జులై 25

ఇటలీలో కమ్యూనిస్టుల తోడ్పాటును పరోక్షంగానైనా తీసుకోకపోతే తాము ప్రభుత్వంలో చేరబోమని సోషలిస్టుపార్టీ నాయకుడు ఫ్రాన్సిస్కో డీ మార్టినో స్పష్టం చేశారు.

జూన్ ఎన్నికలలో మంచి విజయాలు సాధించిన కమ్యూనిస్టులకు ఈ ప్రకటనతో ప్రభుత్వ ప్రవేశం ఇచ్చేందుకు అనువైన మార్గం వేస్తున్నారని అమెరికా వార్తాసంస్థ ఎ. పి. వ్యాఖ్య. ఇటలీ ప్రభుత్వ మనుగడకు సోషలిస్టు పార్టీ అత్యంత కీలక పాత్ర వహిస్తోంది. కమ్యూనిస్టు పార్టీ తోడ్పాటు లేనిదే ప్రధాని అల్డోమూరో (క్రిస్టియన్ డెమొక్రాట్) ఏర్పరిచే ప్రభుత్వంలో భాగస్వామ్యాన్ని తాము నిరాకరిస్తున్నామని మార్టినో అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఇలావుండగా అమిందోరె ఫాన్‌ఫనీ స్థానంలో పార్టీకి కొత్త నాయకుడిని ఎన్నుకునేందుకు క్రిష్టియన్ డెమొక్రాట్లు తీవ్రమైన ముఠా తగవుల్లో తలమునకలవుతున్నారు. ఎన్నికల్లో కమ్యూనిస్టు వ్యతిరేకి అయిన ఫాన్‌ఫనీ, పార్టీలో తిరుగుబాటువల్ల పదవిని కోల్పోయిన విషయం విదితమే.

ప్రధాన మంత్రితో కె. కె. షా చర్చలు

న్యూఢిల్లీ, జులై 25

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరిపారు. రాష్ట్ర పరిస్థితిని శ్రీ షా ప్రధానికి వివరించారని తెలుస్తున్నది.

ఫ్యాక్టరీ స్థాయి నిఘా కమిటీలు

ఏర్పరచాలని వరంగల్ పట్టణ — కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తల నిర్ణయం

వరంగల్లు, జులై 24

ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతు ప్రకటిస్తూ, కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ, ఫ్యాక్టరీ స్థాయిలో నిఘా సంఘాలను ఏర్పాటు చేయాలని వరంగల్ పట్టణ కమ్యూనిస్టు, కాంగ్రెసు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

జులై 20 న మాజీ కాంగ్రెసు శాసనసభ్యులు డాక్టర్ టి. యస్. మూర్తి అధ్యక్షతన ఇక్కడ యీ సమావేశం జరిగింది.

సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. కాళిదాసు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ ఖాదర్, ఆజంజాహి మిల్ ఎంప్లాయీస్ అధ్యక్షులు శ్రీ ఐందారపు నాగభూషణరావు, ఆజంజాహి మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. సుందరరాజు నాయుడు, బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. నారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రీ తిరుపతిరెడ్డి, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ టి. వెంకట్రాములు, శ్రీ గోపాలరావులు ప్రసంగించారు.

ఈ సమావేశానికి కాంగ్రెసు ముఖ్యులు శ్రీయుతులు గాజుల అర్జున్, యం. యాదగిరి, గోవిందరావు, టి. నారాయణ తదితరులు హాజరైనారు.

నిర్ణీత ప్రాతిపదికపై మరో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

బోనస్ షేర్ల విడుదల నిబంధనలు పునఃపరిశీలనకు కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 25

అనుమతించబడిన విస్తరణ పథకాలకు విదేశీ వాటాలను తగ్గించటం తదితర కార్యక్రమాల నిమిత్తం పెట్టుబడులను సేకరించటానికి కంపెనీలు జారీచేసే బోనస్ వాటాలకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను సడలించే విషయాన్ని పరిశీలించటానికి నిర్ణయించినట్లు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

కంపెనీలు పెట్టుకొనే దరఖాస్తుల మంచి చెడ్డలనుబట్టి పరిశీలించటం జరుగుతుందని అధికారిక పత్రికా ప్రకటన తెలిపింది.

మంత్రి రాజారామ్‌కు వెనుకబడినవర్గాల సంక్షేమ శాఖ

హైదరాబాద్, జులై 25

విద్యుత్‌శాఖమంత్రి శ్రీ టి. రాజారామ్‌కు వెనుకబడిన కులాలు, తరగతుల సంక్షేమ శాఖను కేటాయిస్తున్నట్లు నేడిక్కడ విడుదలైన అధికార ప్రకటన తెలిపింది. ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుంది.

ఇంతవరకు ఈ శాఖను సాంఘిక సంక్షేమ, సాంకేతిక విద్యాశాఖ మంత్రి నిర్వహిస్తున్నారు.

కాంగ్రెసు నుండి శాంతిపటేల్ తొలగింపు

బొంబాయి, జులై 25

బొంబాయి నగరం మేయర్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అయిన డాక్టర్ శాంతి పటేల్‌ను కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన ప్రకటనలో పై విషయాన్ని తెలిపారు. క్రమశిక్షణ ఉల్లంఘన, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకుగాను ఆయనను బి. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ రజనీపటేల్ పార్టీ నుండి తొలగించారని తెలిపింది.

త్రిలోచన కనుంగో తొలగింపు

భువనేశ్వర్, జులై 25

ఒరిస్సా కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ త్రిలోచన్ కనుంగోను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యత్వం నుండి తొలగించారు.

పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నందుకు గాను ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షురాలు అయిన శ్రీమతి నందిని శతపథి ఆయన్ను తొలగించారని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ బి. మహాపాత్రో పత్రికా ప్రకటనలో తెలిపారు.

మద్రాసుకు మంచి నీటి సరఫరా

ముఖ్యమంత్రి వివరణ

మద్రాసు, జులై 25

మద్రాసు నగరానికి మంచినీటి సరఫరా చేసే విషయంపై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ అన్నారు.

అధికార స్థాయి చర్చలు ముగిసిన తరువాత ఈ విషయంపై మరికొన్ని చర్చలు జరుపుకుంటామని పత్రికా విలేకరులతో అన్నారు.

బాదల్ మంత్రివర్గంపై అవినీతి ఆరోపణల ధృవీకరణ

న్యూఢిల్లీ, జులై 25

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్ అకాలీదళ్ ఆయన మంత్రివర్గ సహచరుల అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంపై చేయబడిన అనేక ఆరోపణలు నిజమేనని తంగాస్ కమిషన్ ధృవీకరించినట్లు తెలియవచ్చింది.

పంజాబ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సత్యపాల్‌డాంగ్, మాజీ అకాలీ సమాచారమంత్రి శ్రీ త్రిలోచన్ సింగ్ రియాసీ నాటి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఈ విషయమై మెమోరాండం సమర్పించగా 1971 అక్టోబరులో ఈ కమిషన్ ఏర్పరిచారు.

మెమొరాండం సమర్పించిన ఇద్దరూ వందకు పైగా ఆరోపణలు చేశారు. వాటిని హోం వ్యవహారాల శాఖ కమిషన్‌కు నివేదించింది.

మణిపూర్‌లో కమ్యూనిస్టు మంత్రి ప్రమాణ స్వీకారం

ఆగస్టు మొదటి వారంలో

ఇంఫాల్, జులై 25

మంత్రి వర్గం ఏర్పాటుకు పూర్వం కాంగ్రెస్‌తో జరిగిన ఒప్పందం మేరకు మంత్రి వర్గంలో తమ పార్టీ పాల్గొంటుందని మణిపూర్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ థాకోమ్ బీరా సింగ్ చెప్పారు.

మిశ్రమ మంత్రివర్గంలో కమ్యూనిస్టు సభ్యుడు ఆగస్టు మొదటి వారంలో ప్రమాణ స్వీకారం చేస్తారని శ్రీ బీరాసింగ్ నిన్న ఇక్కడ పత్రికా వారికి తెలిపారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆమోదం అనంతరం మంత్రివర్గంలో కమ్యూనిస్టు పార్టీ పాల్గొంటుందని మంత్రివర్గ నాయకుడు శ్రీ రాజ్‌కుమార్ దొరేంద్రసింగ్ నిన్న ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు. అధిష్ఠాన వర్గంతో సంప్రదించి మంత్రివర్గం జాబితా రూపొందించేందుకు త్వరలోనే ఢిల్లీ వెళతానన్నారు.

ప్రచురణకర్తలకు విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, జులై [illegible]

ప్రస్తుత పాఠ్యపుస్తకాలకు సంబంధించి అనవసరమైన విషయాలను, శాస్త్రీయమైన భావాలను పొందుపరుస్తూ, సామాజిక, ఆర్థిక దృష్టిని పెంపొందించే విధంగానూ [illegible] సమూలాన్ని అందచేయాలని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ ప్రచురణకర్తలను కోరారు.

ప్రత్యేకంగా కొత్త అక్షరాస్యులైనవారికి సహాయంగా యీ పని చేయాలని అన్నారు.

భారత ప్రచురణకర్తల ఫెడరేషన్ ద్వితీయ మహాసభను ఆయన ప్రారంభించారు.

పుస్తకాల ప్రచురణకు కాగితం ముఖ్యమైన ముడిపదార్థం కాబట్టి, దాని ఉత్పత్తి వ్యయంలో అధికభాగం దీనికే ఖర్చు అవుతుంది. కాబట్టి తెల్లకాగితం తగ్గింపు ధరకు సరఫరా చేయటానికి ఏర్పాట్లు చేసిందని అన్నారు. గత జూన్ ఆఖరునుండి 1.36 లక్షల టన్నులు కేటాయించిందని చెప్పారు. దీనిలో గణనీయమైన భాగం ప్రచురణకర్తలకు వెళ్ళిందని కూడా ఆయన అన్నారు.

తిలక్ జన్మదినం పాటింపు

కొచిన్, జులై 26

ఆగస్టు 1 లోకమాన్య బాలగంగాధర తిలక్ జన్మదినాన్ని పాటించాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది.

ఆగస్టు 9 క్విట్ ఇండియా రోజు నుండి ఆగస్టు 15 దాకా వారం రోజుల పాటు "స్వాతంత్ర్యాన్ని సంరక్షించండి" వారాన్ని పాటించాల్సిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యం. సంబియార్ నేడు అన్ని పార్టీ శాఖలకు విజ్ఞప్తి చేశారు.

ముర్షిదాబాద్ జిల్లాలో వరదలు

బెర్హంపూర్, జులై 26

పశ్చిమబెంగాల్, ముర్షిదాబాద్ జిల్లాలో మయూరాక్షి, బయో, ద్వారకా తదితర నదులకు వరదలు రావటంతో 66 గ్రామాలు నీట మునిగాయి. 15,000 కుటుంబాల ప్రజలు నిరాశ్రయులైనారు.

6,800 హెక్టార్లలోని పంటలు ముఖ్యంగా జూట్, అమన్ వరి పంటలు తీవ్రంగా నాశనమయ్యాయి.

కొన్ని ప్రాంతాలలో వరదనీరు చాలా వరకు తగ్గుముఖం ప్రారంభించింది.

వరదబాధితులకు సహాయ కార్యక్రమాలను ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నట్లు జిల్లా మెజిస్ట్రేటు ద్వారా తెలియవచ్చింది.

సిమ్లాలో లెజిస్లేచర్ అధ్యక్షుల సమావేశం

హైదరాబాద్, జులై 26

రాష్ట్ర లెజిస్లేచర్ల అధ్యక్షుల సమావేశం సిమ్లాలో ఆగస్టు 26 నుండి 27 వరకు జరుగుతుందని అధికార పూర్వకంగా తెలిసింది.

లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. యస్. థిల్లాన్ అధ్యక్షత వహిస్తారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా యీసారి సమావేశం నిరాడంబరంగా జరుగుతుంది.

---

300 అగ్గిపెట్టెల తయారీ కేంద్రాలు మూసివేత

తమిళనాడులో 35 వేల కార్మికుల జీవనోపాధికి దెబ్బ

గుడియాత్తం (తమిళనాడు), జులై 26

తమిళనాడులోని పలు ప్రాంతాలలో పొటాషియం క్లోరేట్ కొరత మూలంగా 300 అగ్గిపెట్టెల తయారీ కేంద్రాలను మూసివేయటంతో 35 వేలమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయారు.

గుడియాత్తం మాచ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ నేడొక ప్రకటనలో పై విషయం తెలిపింది.

గత కొద్ది మాసాలుగా పొటాషియం క్లోరేట్ సరఫరా కాకపోవటంతో అగ్గిపెట్టెల తయారీ కేంద్రాలను మూసివేయవలసి వచ్చింది.

---

19 మంది సీనియర్ ఆఫీసర్ల నిర్బంధ రిటైర్‌మెంట్

లక్నో, జులై 26

గత పదేళ్ళ రికార్డును పరిశీలించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 19 మంది సీనియర్ అధికారులను నిర్బంధంగా పదవీ విరమణ చేయించింది.

పదవీ విరమణ చేయబడిన వారిలో ముగ్గురు ఐ. ఎ. ఎస్., పదకొండుమంది రాష్ట్ర సివిల్ సర్వీసు, ఐదుగురు స్టేట్ పోలీసు సర్వీసు అధికారులున్నారు. పోలీసు అధికారులలో ముగ్గురు పోలీసు సూపరింటెండెంటు పదవులను నిర్వహిస్తున్న వారున్నారు.

స్మగ్లింగ్ నిరోధక బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, జులై 25

విదేశీ మారకద్రవ్య రక్షణ, స్మగ్లింగ్ నిరోధక సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఈ సవరణ బిల్లు ప్రకారం స్మగ్లర్ల డిటెన్షన్‌కు కారణాలను ప్రభుత్వం తెలియచేయనవసరం లేదు.

గత బుధవారం లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. ఏ వ్యక్తికైనా డిటెన్షన్ ఉత్తర్వు అమలులో వున్నంతకాలం ఆ వ్యక్తిని బెయిలుపైగాని, బాండుపైగాని విడుదలచేయటానికి ఈ బిల్లు ప్రకారం వీలులేదు.

ప్రస్తుత అంతరంగిక అత్యవసర పరిస్థితి అమలులో వున్న కాలంలోగాని 1975 జూన్ 25 నుండి 12 నెలల కాలం ఈ రెండింటిలో ఏది తక్కువ వుంటే అంతవరకు ఈ బిల్లు అమలులో వుంటుంది. జులై 15 వ తేదీన రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లును ఆమోదించారు.

గతసెప్టెంబరులో ప్రభుత్వం స్మగ్లింగ్ నిరోధక చర్యలు ప్రారంభించిన నాటి నుండి దేశంలోకి దొంగ వస్తువులరాక తగ్గిపోయిందని బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తెలిపారు.

తప్పు చేసిన 75 మంది అధికార్లను నిర్బంధంగా పదవీ విరమణ చేయించామని 359 మందిని సస్పెండు చేశామని అన్నారు.

విదేశాల నుండి మన దేశానికి వచ్చే ప్రయాణీకుల లగేజీకి సంబంధించిన నిబంధనలను సవరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు. ప్రస్తుతం ఈ నిబంధనలను దొంగ సరుకులను దేశంలోకి చేరవేయటానికి వినియోగించుకుంటున్నారని అన్నారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టు సమిష్టి కార్యాచరణ

అమ్‌లోక్‌రామ్ పిలుపు

హైదరాబాదు, జులై 25

కార్మికవర్గంకోసం సహాయ చర్యల సాధనకు, అంగీకృతమైన కోర్కెలపై సిటీ కాంగ్రెసు కమిటీ తదితర రాజకీయ, సామాజిక శక్తులతో కలిసి సమిష్టి కార్యాచరణలో పాల్గొనేందుకు హైదరాబాదు నగర కమ్యూనిస్టు సమితి తన సహకారాన్ని వెల్లడించింది.

వేదికపై విడుదల చేసిన ఒక ప్రకటనలో నిత్య జీవితావసర వస్తువుల్ని 71-72 ధరలకే సరఫరా చేయాలని, కార్యదర్శి శ్రీ అమ్‌లోక్ రాం డిమాండ్ చేశారు.

ధరల తగ్గుదల స్పష్టంగా కనిపించటం లేదని, బియ్యం ధరలు కూడా చాలా స్వల్పంగా తగ్గినాయని ఆయన అన్నారు.

ఇలాంటి కోర్కెలపైనే కలిసివస్తున్న సిటీ కాంగ్రెస్ కమిటీ తదితర రాజకీయ పార్టీల అవగాహనకు కమ్యూనిస్టు సమితి హర్షం వ్యక్తంచేసింది.

ఉత్తర కొరియా ఉప ప్రధాని భారత్ పర్యటన

న్యూఢిల్లీ, జులై 25

ఉత్తర కొరియా విదేశాంగమంత్రి హోదామ్ జులై 30 న భారతదేశం వస్తున్నారు. ఐదు రోజులపాటు యిక్కడ అధికార పర్యటన జరుపుతారు.

హోదామ్ ఉత్తర కొరియా ఉపప్రధాని కూడా. ఆయన విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్, యితర నాయకులతో అంతర్జాతీయ సమస్యలపైనా చర్చలు జరుపుతారు.

ఉత్తర కొరియాకు సంబంధించి యిలాంటి ఉన్నతాధికారి భారతదేశంలో పర్యటించడం యిదే ప్రథమం.

సోయుజ్-18 యాత్రికుల సన్నాహాలు

తిరుగు ప్రయాణానికి

మాస్కో, జులై 25

సోవియట్ రోదసి ప్రయోగశాలలో రెండు నెలలపాటు వుండి భూమికి తిరిగి రానున్న సోవియట్ వ్యోమగాములు క్లిముక్, సెవస్త్యనోవ్‌లు సన్నాహాలు చేస్తున్నారని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

సోయుజ్-18 వ్యోమనౌకలో వారు అంతరిక్షంలోకి వెళ్ళి, సాల్యూట్‌లో పరిశోధనలు జరిపారు.

తిరిగి సోయుజ్-18 లో వస్తున్నారు. వారు సోయుజ్-18 ఇంజన్‌ను పరీక్ష చేశారు.

ఈజిప్టు సైన్యాల సన్నద్ధత

కైరో, జులై 25

యూదుల కబ్జాలోని సినాయిని ముక్తి చేయడానికి ఈజిప్టు సాయుధ బలగాలు సర్వసన్నద్ధంగా వున్నాయని యుద్ధ వ్యవహారాల మంత్రి జనరల్ మహమ్మద్ అబ్దుల్ ఘనీ గమాసీ అన్నారు.

అరబ్ సోషలిస్టు యూనియన్ కొత్త కాంగ్రెస్‌లో నిన్న ఆయన ప్రసంగించారు.

సూయజ్ కాలువ పునః ప్రారంభించిన శాంతి స్థాపన ప్రయత్నాలకు అడ్డంకి యేమీ కాదని అన్నారు.

ఖండసారి, బియ్యం మిల్లుల ఉద్యోగులకు కనీస వేతనాలు

హైదరాబాదు, జులై 26

ఖండసారి, ఫ్యాక్టరీల బియ్యం, ఫ్లోర్, పప్పు మిల్లుల ఉద్యోగుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ప్రత్తి జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కనీస వేతనాలపై ముసాయిదా ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం వెల్లడించింది. అభ్యంతరాలేమైనా ఉంటే రెండునెలల ముందుగా తెలపాలని కోరింది.

ఈ ప్రకటన మేరకు ఖండసారి ఫ్యాక్టరీలో దినసరి వేతనం కార్మికుడికి రు. 4 రావాలి. ఇతర ఉద్యోగుల నెల ఆదాయాలు రు. 145 నుండి రు. 300 వరకు వున్నాయి.

రైస్ మిల్లులతో సహా బియ్యం, ఫ్లోర్, పప్పు మిల్లుల ఉద్యోగులకు నెల జీతాలు రు. 154 నుండి రు. 273 వరకు వున్నాయి.

ఢిల్లీలో రు. 6 లక్షల ఆదాయపు పన్ను ఎగవేత

న్యూఢిల్లీ, జులై 25

న్యూఢిల్లీలో రు. 6 లక్షల వరకూ అమ్మకంపన్ను ఎగవేత జరిగింది. ఇటీవల నగరంలోని వివిధ ప్రాంతాల్లో 60 మంది వ్యాపారులకు చెందిన 200 ప్రాంతాలపై దాడి చేయగా యీవిషయం వెల్లడయిందని అధికారవాణి కథనం.

100 కేసుల్లో అమ్మకంపన్ను పెద్ద ఎత్తున ఎగవేసినట్లు బయటపడిందని ఢిల్లీ సేల్స్‌టాక్స్ కమిషనర్ వీరేంద్రప్రకాష్ చెప్పారు.

ముగ్గురు వ్యాపారులను అరెస్టుచేశారు. దొంగ ఎకౌంట్లతో పన్ను ఎగవేసిన మరో ముగ్గురు వ్యాపారులపై విచారణ సాగుతోంది.

కోటిరూపాయలతో రాష్ట్రంలో పట్టుపరిశ్రమ అభివృద్ధి

విజయవాడలో చేనేత మంత్రి శ్రీ కేశవులు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జులై 25

కోటి రూపాయల వ్యయంతో రాష్ట్రంలో పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత మంత్రి శ్రీ కె. కేశవులు నేడిక్కడ వెల్లడించారు.

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచీని ఆయన ప్రారంభించారు.

సముద్రమట్టానికి వేయి అడుగుల ఎత్తున పీఠభూమి ప్రాంతాలలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలున్నాయని, యింతకాలం రాష్ట్రంలో అభివృద్ధి కాని పరిశ్రమను అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాయలసీమ అభివృద్ధి మండలి ద్వారా రు. 50 లక్షలు కేటాయించిందని, రాష్ట్ర ప్రభుత్వం రు. 50 లక్షలు కేటాయించిందని వెల్లడించారు.

హైదరాబాద్ సమీపాన వేయి ఎకరాలలో గతసంవత్సరం మీదాన 4 వందల ఎకరాలలో పట్టుపురుగులను పెంచుతున్నట్లు తెలిపారు.

మహిళలకు ఉపాధి

పట్టు పరిశ్రమ అభివృద్ధిలో మహిళలకు ఉపాధి కల్పించటానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వెల్లడించారు.

పట్టుపురుగు గుడ్లను, [illegible], మల్బరీ ఆకును ప్రభుత్వం సరఫరా చేస్తుందని మహిళలు వాటిని పెంచితే ఉపాధి లభించగలదన్నారు.

ప్రారంభోత్సవ సభకు కర్ణాటక రాష్ట్ర సిల్క్ మంత్రి శ్రీ కె. వి. శివలింగప్ప అధ్యక్షత వహించారు.

సొసైటీని అభినందిస్తూ శాసన మండలి సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య, ఆంధ్రప్రదేశ్ హాండ్‌లూం వీవర్స్ కో ఆపరేటివ్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కోశాధికారి శ్రీమతి జోళ్ళగడ్డ సుబ్బమ్మ, మాంటిస్సోరి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కోటేశ్వరమ్మ, శ్రీమతి హేమలతాలవణం, శ్రీమతి పోతూరి [illegible] ప్రసంగించారు.

సొసైటీ అధ్యక్షులు శ్రీ కె. యస్. పార్థసారథి స్వాగతం చెబుతూ తమ సంస్థ పురోభివృద్ధిని వివరించారు.

కార్మికులు ఉచితంగా గృహాలు పొందారని, మంచి వేతనాలను, బోనసును పొందుతున్నారని తెలియజేశారు.

స్థానిక షాపులలో కన్నా తమ షాపులలో చీర అతిచౌక కనీసం రు. 50 తక్కువగా వుంటుందని షాపు నిర్వాహకులు తెలిపారు. రు. 4 లక్షల విలువైన నిల్వ రకాల చీరలున్న యీ షాపులో గరిష్ఠ ధర రు. 1,000. ప్రత్యేకంగా తమ కొరకు దొరుకుతున్నాయి.

విద్యార్థులకు రుణాలు

బెంగుళూరు, జులై 25

వైద్య విద్యార్థులకు రు. 300 నుంచి 600 మేరకు పుస్తకాల కొనుగోలుకు గాను ఋణాలు అందచేయటానికి సిద్ధంగా వున్నామని స్టేట్‌బ్యాంక్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యార్థుల క్షేమం దృష్ట్యా [illegible].

విశాలాంధ్ర ఆదివారం అనుబంధం

నూతన పరిస్థితిలో పార్టీ నూతన కర్తవ్యాలు

[జూన్ 25 దరిమిలా ఏర్పడిన కొత్త పరిస్థితులు విప్లవ ప్రతిఘాత ఫాసిస్టు శక్తుల కుట్ర మొగ్గలోనే తుంచెయ్యబడటంతో, అభివృద్ధినిరోధక శక్తులకూ, ప్రగతిశీల శక్తులకూ మధ్య జరుగుతున్న పోరాటం మన దేశంలో ఓ కొత్త దశకు చేరుకుంది.]

శ్రీ చంద్రరాజేశ్వరరావు

(భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి)

జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన సమీకృతమైన నవ ప్రతిఘాత శక్తులు తెప్పరిల్లుకొనే స్థితిలోకి నెట్టబడిన మీదట, ప్రధాన మంత్రి ఎన్నికల కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు రావడంతో, అవి తిరిగి ధైర్యాన్ని పుంజుకొన్నాయి. అవి తీర్పులోని సాంకేతిక అంశాలను ఆధారం చేసుకొని ప్రధానమంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ ఆకస్మిక దాడికి పూనుకున్నాయి. ప్రధాన మంత్రికి సుప్రీం కోర్టు స్టేను మంజూరు చెయ్యటంగాని ఆమె పెట్టుకున్న అప్పీలుపై సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చే దాకా, శ్రీమతి ఇందిరాగాంధీ పూర్తి అధికారాలతో ప్రధానిగా కొనసాగవచ్చుననడం గాని వాళ్ళకి ప్రతిబంధకం కాలేదు.

మన రాజధాని నగరం ఢిల్లీని స్తంభింప చెయ్యడానికి, దేశంలో మిగతా ప్రాంతాల్లో గందరగోళాన్ని, అరాజకత్వాన్ని సృష్టించడానికి, కేంద్ర ప్రభుత్వాన్ని కైవసం చేసుకోడానికి అభివృద్ధినిరోధక శక్తులు పూర్తి స్థాయి వ్యూహాన్ని తయారు చేశాయి. ఈ వ్యూహ స్వరూపాన్ని గురించి మన పార్టీ కేంద్ర కార్యవర్గ తీర్మానంలో వివరించబడింది. ఆ కుట్రలో సి ఐ ఎ, తదితర సామ్రాజ్యవాద ఏజెన్సీలు కీలకమైన పాత్ర వహించాయన్న విషయం స్పష్టం చెయ్యబడింది.

తమ కుట్ర సకాలంలో భగ్నం చెయ్యబడటంతో, విపక్ష ప్రతిఘాత శక్తుల [illegible] ప్రజాస్వామ్యం, ఇంటిగ్రిటీ, రాజ్యాంగ [illegible] సత్యాగ్రహమే కదా అంటూ తప్పుడు [illegible] నారంభించారు.

అకస్మాత్తుగా ఎందుకీ దుస్సాహసం ?

ఈ వర్ణించిన సత్యాగ్రహం ఒక మేలిముసుగు మాత్రమే, దీని మాటున అధికారాన్ని కైవశం చేసుకోవాలనే తాము నిర్ణీత యావత్తు కుట్రనూ అమలు జరపడమే వాళ్ళ లక్ష్యం. లేకుంటే సరిగా యీ "నిర్ణాయక" సత్యాగ్రహానికి ముందు సాయుధ బలగాలను తిరుగబడమనీ అలా తిరుగబడకుండా ప్రభుత్వానికి విధేయులుగా ఉండేవారిపై కక్షలు [illegible] జయప్రకాశ్ నారాయణ్ దురాగ్రహపూరితమైన ఉపన్యాసం ఇవ్వాల్సిన అగత్యమేమొచ్చింది? ఆకాశవాణి నోరు మూయించాల్సిందిగా తన అనుచరులను రెచ్చగొట్టాల్సిన అవసరమేమొచ్చింది? ప్రధాన మంత్రి అప్పీలు కేసు విచారణలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొనరాదంటూ అజ్ఞాత [illegible] నోరు మూయించుకోవలసిన అవసరమేమొచ్చింది?

మనదేశంలో ప్రజాస్వామ్యం భగ్నం పోతుందంటూ ఏకధాటిగా మొసలి కన్నీరు కార్చే సామ్రాజ్యవాద ప్రభుత్వాలూ, వాటి రాతగాళ్ళూ తమ తమ సొంత దేశాల్లో ఇలాంటిదేమైనా జరిగితే సహించియుండే వాళ్ళేనా? అభివృద్ధి నిరోధక శక్తుల దాడి కదు. సాయుధ బలగాలకు తిరుగబడమని పిలుపిచ్చినదానికి [illegible], ప్రభుత్వానికి విధేయులుగా వున్న వారు కఠినంగా శిక్షింపబడతారనుమా అని బెదిరించటాన్ని ఏ ప్రజాతంత్ర ప్రభుత్వమైనా కూడా సహించియున్నా ఊరుకొంటుందనుకోవడం కన్నా మూర్ఖత్వం వేరేదీ ఉండబోదు.

ఢిల్లీలోను తదితర ప్రాంతాల్లోనూ ఆర్ ఎస్ ఎస్ కార్యాలయాలు సోదా చెయ్యబడినప్పుడు పెద్ద ఎత్తున నిషిద్ధ మారణాయుధాలు కత్తులు, పేలుడు సామాగ్రి, మారణాయుధాలు బయటపడటాన్ని బట్టి మన దేశం ఎలాంటి విద్రోహకర ప్రమాదాన్ని ఎదుర్కొంటుందో స్పష్టమైంది. ఆర్. యస్. యస్. తెలివిగా, మొండితనంతో ఆధునిక ఆయుధాలను తొలగించి యుండకపోతే ఈ సోదాల క్రమంలో పట్టుబడిన సమాచారాన్ని బట్టి, మన దేశ ప్రభుత్వ యంత్రాంగంలో ఎంతలోతుగా, ఎంత విస్తృతంగా ఆర్.ఎస్.ఎస్. వేళ్ళు పాతుకొని వుందో స్పష్టమవుతుంది.

ఆనందమార్గ్ ప్రమాద విస్తృతి

ఆనందమార్గ్ అంటూ మరో పాపిష్టి సంస్థ వుంది. ఆ సంస్థ కార్యాలయాల సోదాల క్రమంలోను, దాని నాయకుని విచారణ సందర్భంగానూ బయటపడిన సమాచారాన్నిబట్టి ఈ ఆనంద్ మార్గ్ మన రాజకీయ వ్యవస్థకు ఎంతటి ప్రమాదకరమైనదో బోధపడుతుంది. ఇన్నాళ్ళూ యీ సంస్థ కేవలం మనదేశపు తూర్పు ప్రాంతానికి పరిమితమైన ప్రాంతీయ సంస్థగానే పరిగణించబడుతూ వచ్చింది. కాని యిప్పుడు, అదొక దేశవ్యాపిత సంస్థ యని, మన ప్రభుత్వ నిర్వాహక ఉన్నతాధికార వర్గంలో దీనికి విస్తృతమైన పలుకుబడి వుందనీ ఇటీవల వెలుగులోకి వచ్చిన సమాచారం తెలియజేస్తుంది.

అయితే ఇంతకీ మితవాద కుట్రకు సంబంధించి వెలుగులోకి వచ్చినది ఆవగింజలో అరవయ్యోవంతు మాత్రమేనని గుర్తుంచుకోవడం అవసరం. ముందు ముందు అన్ని అంశాలూ వెలుగులోకి వచ్చినప్పుడే యీ కుట్ర ఎంత బృహత్తరమైనదో మనకి బోధపడుతుంది.

కుట్రదారులు ప్రాణాంతకమైన ఓ పెద్ద పొరపాటు చేశారు. అధికారాన్ని కైవసం చేసుకోవడానికి, అసలు ప్రజాస్వామ్య వ్యవస్థకే ఎసరు పెట్టడానికి ప్రజాస్వామ్య స్వేచ్ఛలను పూర్తిగా వినియోగించుకొంటున్న క్రమంలో పడిపోయారు వాళ్ళు. ప్రభుత్వమంటూ ఒకటుందనీ, అది కొన్ని చర్యలు తీసుకోవచ్చునన్న ఆలోచనే పోయింది వాళ్ళకి. ప్రధాన మంత్రి అంతటి సాహసిక చర్య తీసుకొంటుందనిగాని, అంత శీఘ్రంగా వర్తించి తమ కుట్రను ఇలా మొగ్గలోనే తుంచేసి భగ్నం చేస్తుందని గాని వాళ్ళు ఊహించలేకపోయారు. విప్లవాత్మక వినాదాలు వల్లిస్తూనే తమ అతివాద అవకాశవాద విధానాలను కొనసాగించుకోవడానికిగాను, ప్రజాస్వామిక స్వేచ్ఛలపై ఆధారపడే నాయకత్వ అవకాశవాదుల గతి పాపం, అంతే అయింది.

ఏదేమైనప్పటికీ దేశంలోని విప్లవ ప్రతిఘాతక కుట్ర ప్రమాదాన్ని తక్కువ అంచనా వెయ్యరాదు. ఆ దెబ్బ కొట్టడానికి ముందే వాటిపై దెబ్బ తియ్యబడ్డందుకు అవి తాత్కాలికంగా చెల్లాచెదరయ్యాయనడంలో సందేహంలేదు కాని, ప్రతిఘాత విప్లవానికి ముమ్మోనలో నిలిచిన ఆర్. ఎస్. ఎస్, జనసంఘ్, మరికొన్ని మితవాద అభివృద్ధినిరోధక పార్టీల గట్టి నాయకులూ, కార్యకర్తలూ రహస్య జీవితంలోకి వెళ్ళిపోయారన్న సంగతి మరచిపోరాదు.

వాళ్ళు తమ శక్తులను తిరిగి కూడగట్టుకొని ఎదురుదెబ్బ తీసే అవకాశంకోసం వేచివున్నారు. వాళ్ళ దగ్గర విస్తారమైన వనరులున్నాయి. అభివృద్ధి నిరోధక స్వార్థపర శక్తులు యీ నాడు ప్రధాని ఇందిరాగాంధీకి తమ విధేయతను ప్రకటిస్తున్నప్పటికీ తరుణం వచ్చినప్పుడు విప్లవ ప్రతిఘాత శక్తులకు తోడ్పాటు నివ్వడానికి వెనుకంజ వెయ్యరు. పాలక పార్టీలోను, ప్రభుత్వ యంత్రాంగంలో సైతం వాళ్ళకి మిత్రులున్నారు. పోతే, సామ్రాజ్యవాదులూ, వాళ్ళ ఏజెంటూ భారత దేశంలో ప్రతిఘాత విప్లవానికి తోడ్పడటానికి సర్వ సంసిద్ధంగా వున్నారు.

కాగా, ప్రజాతంత్ర, దేశభక్తియుత పార్టీలు ఏంత మాత్రం అలసత్వంగా ఉండేందుకు వీలులేదు. అవి కేవలం విప్లవ ప్రతిఘాత శక్తులకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని నిర్విరామంగా కొనసాగించాలి. పునస్సంఘటితమై తిరిగి దెబ్బకొట్టేందుకుగాను అవి చేస్తున్న ప్రయత్నాలను భగ్నం చెయ్యాలి.

దేశభక్తియుత, ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యాల విషయం పరిశీలించేందుకు ముందు దిగ్భ్రాంతిగొలిపే ఈ పరిణామాల వెనకవున్న పాఠాలను అవగతం చేసుకోవడం అవసరం. విజయవాడలో ఈ సంవత్సరం జనవరి మాసాంతంలో జరిగిన మన పార్టీ 10వ మహాసభ, తన రాజకీయ తీర్మానంలో ఎంతో ముందు చూపుతో ఈ క్రిందిమాటలు చెప్పింది.

"రాబోయేకాలం ఒకవంక వామపక్ష ప్రజాతంత్ర శక్తులకూ మరో వంక విప్లవ ప్రతిఘాత శక్తులకూ మధ్య ఘర్షణ తీవ్రతరమయ్యే దశగా ఉండబోతోంది.. భారత దేశ అభివృద్ధి పంథా ఏదైయుండాలన్న కీలక సమస్యపై సంఘర్షణ తీవ్రతరమయ్యే దశ కాబోతోంది అది సంక్షుభితమైన దశగా, ఉన్న పరిస్థితిని ఎన్నో మెలికలూ, మలుపులూ తిప్పేదిగా ఉండబోతోంది."

పట్టుమని సరిగ్గా ఆరునెలలైనా తిరక్కముందే అటువంటి సంఘర్షణ మొదలైంది. భారతదేశంలోవున్న రాజకీయ పరిస్థితిని మన పార్టీ మహాసభ ఖచ్చితంగా పరిశీలన చెయ్యగలిగిందనడానికి అది, వాస్తవికమైన విశ్లేషణను [illegible].

పూర్తిగా ఓకొత్త దశ ఆవిష్కరణ

దేశంలో ఇటీవల సంభవించిన ముఖ్య సంఘటనలకు సంబంధించి, మన పార్టీ కేంద్ర కార్యవర్గం యీ క్రింది విశ్లేషణను చేసింది:

"మనదేశ స్వాతంత్ర్య సంపాదనానంతర చరిత్రలో నేడు పూర్తిగా ఒక నూతనదశ ఆవిష్కరించబడిందన్న ప్రధానాంశాన్ని అన్ని పార్టీ యూనిట్ల దృష్టికి, పరిశీలనకు పార్టీ కేంద్ర కార్యవర్గం తీసుకురాదలచుకుంది. పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా, పూర్తి [illegible] ప్రధానమైన అంతర్భాగమైన బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంక్షోభాన్ని, పార్లమెంటరీ ప్రజాతంత్ర క్రమాన్ని గట్టిగా పునరుద్ధరించడంద్వారా మాత్రమే పరిష్కరించ వీలవుతుంది. తద్వారా, తీవ్రమైన, సామాజిక, ఆర్థిక పరివర్తనలు, మితవాద అభివృద్ధినిరోధక శక్తులపై పోరాటానికి సమర్థమైన ఒక నూతనమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని రూపొందించ వీలవుతుంది. శ్రామిక ప్రజల కనుగుణంగా దాని రాజకీయ స్వేచ్ఛలను, వర్గస్వేచ్ఛలను విస్తృతం చెయ్యడం తప్పనిసరి అవశ్యకత అవుతుంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థ నూతన పరిధులను సంతరించుకోవలసి వుంటుంది. అందులో కార్మికవర్గం, రైతాంగం, యావత్తు శ్రామిక ప్రజానీకం, ప్రజాతంత్ర విభాగాలూ (సెక్షన్లు) పాల్గొని, దాని విధానాలను, నిర్ణయాలను రూపొందించడంలో, అమలు జరపడంలో అంతకంతకు అధికాధికంగా నిర్ణాయక పాత్ర వహించాల్సి వుంటుంది.

"ఇటీవల మనదేశంలో సంభవించిన పరిణామాలు, భారత బూర్జువా వర్గంలో రాజకీయ విభజన, సంపూర్ణ భారత స్వాతంత్ర్య సంపాదనానంతరం ఒక అపూర్వమైన నూతన దశకు చేరుకున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. బూర్జువా వర్గంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర విభాగాలు సామ్రాజ్యవాద అనుకూల, కరడుగట్టిన అభివృద్ధి నిరోధక, గుత్త అనుకూల, భూస్వామ్య అనుకూల కమ్యూనిస్టు వ్యతిరేక విభాగాలపై, ప్రభుత్వ నిర్వహణ యంత్రాంగాన్ని ప్రయోగించటం ఈ నూతన దశయొక్క ప్రత్యేక స్వభావం. కార్మిక వర్గం, రైతాంగం, ఇతర శ్రామిక వర్గాలకూ, సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతీయ బూర్జువా వర్గాలకూ మధ్య ఐక్యసంఘటనను ఏర్పరచుకొనేందుకు ఈ పరిస్థితులు అత్యంతానుకూల అవకాశాలను కల్పిస్తున్నాయి. మితవాద అభివృద్ధినిరోధకులకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటానికి, ఈ ఉమ్మడి పోరాట ప్రయోజనాలకు అనుగుణంగా బూర్జువావర్గంలోని ఈ విభాగం మరింత తీవ్ర ఆర్థిక - సామాజిక విధానాలను అవలంబించేటట్లు చేయడానికి అవకాశాలను కలిగించుతున్నాయి. ఇదే క్రమం ద్వారా జాతీయ ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాధికారంలో అభివృద్ధికర మార్పులు తీసుకురావడానికి వీలవుతోంది. అయితే, ఇందుకు ఎంతో [illegible], వాస్తవికదృష్టి, [illegible]తో కూడిన ఎత్తుగడలను మన పార్టీ అవలంబించాల్సి వుంటుంది."

మనదేశంలో నేడు పూర్తిగా నూతన దశ ఆవిష్కరించబడిందన్న విషయాన్ని గమనించాలి దీని ప్రాముఖ్యత ఏమంటే జాతీయ, సామ్రాజ్యవాద వ్యతిరేక బూర్జువావర్గం పచ్చి అభివృద్ధినిరోధక బూర్జువా వర్గంపై ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించవలసి వచ్చింది. తద్వారా పురోగామి పథాల్ని ఆవిష్కరించింది.

ఇక్కడ పాత పరిస్థితులకు తిరిగి వెళ్ళే ప్రశ్నలేదు. ప్రతిఘాత శక్తులకు వ్యతిరేకంగా, మౌలికమైన సాంఘిక, ఆర్థిక మార్పులకోసం జరిగే పోరాటంలో వాటిని శక్తివంతమైన సాధనాలుగా చేయడానికి వీలుగా పార్లమెంటరీ ప్రజాతంత్ర సంస్థలను తిరిగి తీర్చిదిద్దాలి. విధానాలను, నిర్ణయాలను రూపొందించడంలోనూ, అమలు పరచడంలోనూ ప్రజల క్రియాశీలమైన భాగస్వామ్యంతో వాటికి కొత్తజీవం పోయాలి.

స్వాతంత్ర్యం లభించిన నాటినుండీ గత సంవత్సరాల కాలంలో, ప్రజాస్వామ్యానికీ, దేశ ఐక్యతకూ ప్రమాదం తెచ్చిపెట్టడానికి, ప్రజాతంత్ర స్వేచ్ఛలను ఎక్కువగా అభివృద్ధి నిరోధక, చీకటి శక్తులు - మతోన్మాదం, సాంఘిక దురభిమానం, వివిధ అభివృద్ధినిరోధకత్వం ఉపయోగించుకొన్నాయన్న విషయాన్ని స్పష్టంగా చెప్పవలసివుంది. తమ నీచమైన కపట నాటకంలో వారు కోర్టులను కూడా వినియోగించుకున్నారు. అభివృద్ధి నిరోధకులకు యిలాంటి భయానకమైన స్థాయికి పెరగడానికి బడా వ్యాపారులు యితర అభివృద్ధి నిరోధక వర్గాలు కూడా పెద్ద పాత్ర వహించాయి. శ్రామిక ప్రజల కోర్కెలు లేదా వారి ఆందోళనలకు సంబంధించినంతవరకూ, చట్టాలు యిచ్చే విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదు. ప్రజలు జరిపిన ఈ పోరాటాలను పూర్తిగా విస్మరించారు. లేదా వశీకరించి ప్రాణం.

జయప్రకాశ్ నారాయణ్ తిరుగుబాటు చేయవలసిందిగా బహిరంగంగా పిలుపు నిచ్చినప్పుడుగూడా "స్వేచ్ఛా పత్రికలు"గా చెప్పుకునే ఈ పత్రికలు ఉత్సాహంగా ప్రచురించేవి. పైగా యీ పిలుపుకు విస్తృతమైన ప్రచారం చేసి పెట్టాయి. కాని యీ దారుణమైన విషయాలను బయటపరిచారు.

ఇప్పుడు కొన్ని [illegible] పత్రికా స్వాతంత్ర్యం గురించి గోల చేయడం ప్రారంభించారు. మన దేశం పాత పరిస్థితులకు మరలిపోలేదు. తీవ్రమైన ప్రజాస్వామ్య, మౌలిక, సాంఘిక ఆర్థిక మార్పుల పథంలో దేశాన్ని ముందుకు తీసుకుపోవాల్సి వుంది.

ప్రతిఘాత విప్లవ శక్తులు బలంగా ఉన్నప్పటికీ వాటిని చిత్తుగా ఓడించడం మనదేశ లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థ, ప్రగతిశీల విధానాలను సంరక్షించగలిగితే దేశాన్ని ముందుకు తీసుకుపోగలం.

ఇది సాధ్యం అవుతుంది. ఎందుచేతనంటే, మొదటి విషయం తమ వర్గ సహజ స్వభావం కారణంగా, తమ దుర్భర జీవితాల వల్ల తీవ్ర అసంతృప్తి వున్నప్పటికీ తమలో కొంత రాజకీయమైన గందరగోళం ఉన్నప్పటికీ స్థూలంగా చూస్తే గ్రామీణ ప్రజలు అభివృద్ధి నిరోధకుల వాగాడంబరంతో కొట్టుకుపోలేదు. జయప్రకాశ్ నారాయణ్ ను అరెస్టు చేస్తే భారతదేశం మంటల్లో తగలబడిపోతుందని [illegible] అన్నారు. "లోక్ నాయక్" అరెస్టు తర్వాత అటు గూడా అల్లరి లేదు ఈ నగ్న సత్యం యీ విషయాన్ని స్పష్టంగా తెలియ చేస్తుంది.

అయితే గ్రామీణ ప్రజల తటస్థ వైఖరి ప్రతిఘాత శక్తుల్ని ఓడించడానికి సరిపోదు. ఈ మొత్తం పరిణామాల్లో వారిని [illegible] క్రియాశీలంగా రంగంలోకి తేవాలి. ప్రభుత్వం తరపున ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు జరపాలి. వారికి తక్షణం అవసరమైన సహాయాన్ని యివ్వాలి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇతర తీవ్రమైన, మౌలికమైన సాంఘిక, ఆర్థిక చర్యలను తీసుకోవాలి.

పట్టణమధ్యతరగతి ప్రజలకు సంబంధించి చూస్తే వారిలో పెద్ద సెక్షను తాత్కాలికంగా అభివృద్ధి నిరోధకుల వాగాడంబరంతో కొట్టుకుపోయారు. శక్తివంతమైన రాజకీయ ప్రచారం. పైన తెలియచేయబడిన కార్యక్రమం అమలు ద్వారా వారిని మన వైపు తిప్పగలం.

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్య కార్యాచరణ

రెండవ విషయం, తక్షణావసరం అయిన కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఇతర ప్రజాతంత్ర పార్టీల, ప్రజాసంఘాల, శక్తుల ఐక్యత. ప్రతిఘాత విప్లవ శక్తుల కుట్రలను [illegible] చేస్తూ తీవ్రమైన జాతీయ ఉద్యమం నిర్వహించడానికి ప్రజాతంత్ర సామాజిక కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా అమలు జరపడానికి యీ ఐక్యత అవసరం. ప్రగతిశీల శక్తుల ఐక్యత కావాలన్న భావం యిప్పుడు కాంగ్రెసువాదులలో పెరిగింది.

అందువల్ల కార్యకర్తలలో యీ ఐక్యతను నిర్మించడం భారత కమ్యూనిస్టు పార్టీ, అది నడిపే ప్రజాసంఘాల బాధ్యత. కాంగ్రెసుతో మొత్తంగా ఐక్యత కుదిరే వరకు వేచివుండవలసిన అవసరంలేదు. సాధ్యమైన చోట్ల కాంగ్రెసువాదులతో ఇలాంటి కొత్త కార్యాచరణకు మనం వెళ్ళాలి. ఇది క్రమేణా మొత్తం దేశానికి విస్తరిస్తుంది.

అత్యవసర పరిస్థితి ప్రకటించటంతో మార్క్సిస్టు పార్టీలో గందరగోళం పెరిగింది. తమ అగ్రనాయకత్వ, రాష్ట్ర నాయకుల్లో తీవ్రమైన భేదాభిప్రాయాల కారణంగా మార్క్సిస్టుపార్టీ అత్యవసర పరిస్థితిపై ఎలాంటి వైఖరి తీసుకోలేకపోయింది. [illegible] ప్రదర్శించేదిలేదు అన్న స్థాయికి దిగజారారు. అన్ని స్థాయిలలో స్నేహాత్మకతతో గూడిన రాజకీయ [illegible] మార్క్సిస్టుపార్టీని లేదా దానిలోని కొంత మందిని మనవైపు మరల్చుకోవడం సాధ్యమౌతుంది. అర్థిక కార్యక్రమం అమలుకు జరిగే ప్రజా ఉద్యమాలలోనికి వారిని రాబట్టగలం.

మూడవ విషయం. అభివృద్ధినిరోధకుల శిబిరం పైకి కనపడినంత ఐక్యంగా లేదు. అభివృద్ధినిరోధకపార్టీల మధ్య, కొన్ని అభివృద్ధినిరోధక పార్టీలలో కూడా కుమ్ములాటలు కనపడుతున్నాయి. ప్రగల్భాలు పలికే అభివృద్ధి నిరోధక పార్టీలకు చెందిన కొందరు నాయకులు సంతోషంగా లేరు. తన శక్తులను కూడకట్టుకుంటున్న అభివృద్ధి నిరోధకుల సర్వప్రయత్నాలను వమ్ము చేస్తూ ప్రగతిశీల శక్తులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి ముందుకు నడిచేకొద్దీ యీ భేదాభిప్రాయాలు స్పష్టంగా బయట పడతాయి. అందువల్ల ప్రజల క్రియాశీల తోడ్పాటును సమీకరించడానికి స్థిరంగా ప్రగతిశీల శక్తులు త్వరితగతిన ముందుకు సాగాలి.

చివరి విషయం: మనదేశంలో ప్రతిఘాత విప్లవంపై మనంచేసే పోరాటం

(మిగతా 5వ పేజీలో)

అంతర్జాతీయ మహిళాసంవత్సరం

అంతర్జాతీయ మహిళా సంవత్సరం : ఐరాస మహాసభ

మహిళల సాంఘిక, ఆర్థిక సమానత్వం కొరకు చేసిన చట్టాలను అమలు చేయడం తక్షణ కర్తవ్యం

ఇటీవల మెక్సికో సిటీలో ముగిసిన అంతర్జాతీయ మహిళా సంవత్సర ఐ.రా.స. సమావేశం మహిళల విముక్తి పోరాట చరిత్రలో మైలురాయి వంటిది. వివిధ సమాజాల్లో మహిళల హోదాను గురించి ప్రత్యేకంగా చర్చలు జరపడానికి ఉన్నతస్థాయిలో అంతర్జాతీయ సమావేశం జరగడం ఇదే మొదలు. మహిళల పురోగతికి సమగ్ర కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడానికి అత్యధిక ప్రాముఖ్యత ప్రదర్శించడం కూడా ఇదే ప్రథమం. ఐ. రా. స. సమావేశంలోని ప్రతి ప్రతినిధివర్గం లోనూ మహిళలు వుండడం కూడా ఇదే మొదలు.

శ్రీమతి పార్వతీ కృష్ణన్ (ఎం. పి.)

(భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యురాలు)

అంతర్జాతీయ మహిళా సంవత్సర పాటింపు సందర్భంగా ప్రపంచ మహాసభ జరపాలని మహిళల హోదాపై ఐ. రా. స. కమిషన్ తన 25వ సమావేశంలో యునెస్కోకు (ఐ రా స.) ఆర్థిక సాంఘిక మండలికి సిఫార్సు చేసింది, ఫలితంగానే అంతర్జాతీయ మహిళా సంవత్సర సమావేశం మెక్సికో సిటీలో జరిగింది.

సమావేశం జరగడానికి ముందు ఈ సమావేశం సాధించేదేముంది అని పెదవి విరిచిన ద్వేషజీవులు కొందరు వున్నారు, ఈ సమావేశం అనవసరంగా రాజకీయ మయం అవుతుందని రొమ్ములు బాదుకున్నారు కొందరు. అలాగే మహిళల యొక్క సమగ్రమైన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించగలరా అని శంకలు వ్యక్తం చేసిన నిరాశాజీవులు ఉన్నారు. అయితే సమావేశం ఈ అన్ని జోస్యాలను వమ్ము చేసింది.

సమావేశం అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ మెక్సికో అటార్నీ జనరల్ పెడ్రో పాలిడా తన ప్రారంభోపన్యాసంలో ఈ సమావేశం కర్తవ్యం కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడమేనని నొక్కి వక్కాణించారు.

పురుషులతో సమానత్వం ప్రాతిపదికపై నిరంతర అభివృద్ధి సాధించడంలోనూ, లింగ భేదం ప్రాతిపదికపై అమలులో వున్న వివక్షతను తొలగించడంలోనూ అంతర్జాతీయ శాంతిని పటిష్టం చేయడానికి సహకరించడంలోనూ మహిళలు పాల్గొనేందుకు వీలైన కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడం ఈ సమావేశం కర్తవ్యం అని ఆయన నొక్కి వక్కాణించారు.

143 దేశాలకు చెందిన అధికార పూర్వక ప్రతినిధివర్గ సభ్యులు, అంగోలా జాతీయ సంఘటన, ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్, పాలస్తీనా విముక్తి సంఘటన, ఆఫ్రికా ఐక్యతా సంస్థలాంటి సంస్థలకు చెందిన పెక్కుమంది పరిశీలకులు సమావేశానికి హాజరై ఆ యిన పిలుపుకు సామ్యతా భావంతోనూ, కృతనిశ్చయ భావంతోను ప్రతిస్పందించారు.

అన్ని సమస్యలను చాలా లోతుగా చర్చించి తమ ముందున్న ఆశయాలపై ఏకాభిప్రాయానికి రావడానికి వారక్కడికి వచ్చారు. అంతకుముందు [illegible] వ్యక్తం చేసిన ద్వేషజీవులు సిగ్గుతో తలవంచుకునేలా ప్రతినిధులు అత్యంత శ్రద్ధతో, పరిణతి బుద్ధితో తమ ముందున్న కర్తవ్యంపై చర్చించారు. భవిష్యత్ సవాళ్ళు స్త్రీ పురుషులపై ఒకే విధంగా ప్రసరిస్తాయి, శాంతి, తమసొంత భవితవ్యాన్ని నిర్ణయించుకోవడంలో సంయుక్త బాధ్యత వున్నదన్న విషయం తమకు తెలుసునని ప్రతినిధులంతా స్పష్టంచేశారు.

చర్చించబడిన సమస్యలు

ప్రపంచ భవితవ్యాన్ని రూపొందించే అధికారం తన కొక్కడికే వున్నదని పురుషుడిక చెప్పుకోలేడు. నిర్ణయాధికారంలో స్త్రీ కూడా పురుషునితో పాటు సమానంగా పాలుపంచుకోవలసిందే అందుకనే ప్లీనరీ సమావేశంలోను, రెండు కమిటీల సమావేశాల్లోను 10 రోజులపాటు సుదీర్ఘ చర్చలు జరిగిన అనంతరం సమావేశం చివరన మెక్సికో ప్రకటననూ అంతర్జాతీయ కార్యాచరణ కార్యక్రమాన్ని విస్తృతమైన ఏకాభిప్రాయంతో ఆమోదించింది.

సమావేశంలో చేసిన ప్రసంగాలు ప్రతి దేశంయొక్క సమస్యల వైవిధ్యాన్ని ప్రతిబింబించాయి. అమెరికా, బ్రిటన్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలాంటి పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాల ప్రతినిధులు ప్రసంగిస్తూ ఆర్థికసౌభాగ్యంమాత్రమే దానంతటదే మహిళల సమానత్వాన్ని తెచ్చిపెట్టదన్న విషయాన్ని స్పష్టీకరించారు. స్వీడన్ ప్రధాని ఓలాఫ్ పామే సమావేశంలో ప్రసంగిస్తూ యిలా స్పష్టీకరించారు; "స్త్రీ, పురుషుల మధ్య లాంఛనప్రాయమైన అడ్డుగోడలు బద్దలుకొట్టబడి వుండవచ్చుగాక వాస్తవానికి పారిశ్రామిక దేశాల్లో మహిళల జీవితానికీ పురుషుల జీవితానికీ మధ్య ప్రధానమైన భేదం వుంటోంది. మహిళ తన జీవితంలో ప్రధాన భాగాన్ని గృహనిర్వహణకు పిల్లల ఆలనా పాలనకూ కేటాయించవలసివస్తోంది.

తనకు దొరికిన తక్కువ వేతనం ఉద్యోగంతోనే ఆమె సంతృప్తి పడవలసి వుంది. తన సొంత జీవితాన్ని నిర్దేశించుకోవడంలో ఇతర సంస్థలు మహిళలకు లభించిన అవకాశాలు వాస్తవంలో పరిమితమైనవే."

పోతే మహిళలు స్థిరంగా పురోగమిస్తున్న సోషలిస్టు దేశాల ప్రతినిధులు చేసిన ప్రసంగాలు ఇందుకు పూర్తి భిన్నంగా వున్నాయి.

ప్రప్రథమ మహిళా వ్యోమగామి శ్రీమతి వాలెంటినా తెరిష్కోవా సోవియట్ యూనియన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

తాము అన్నిరకాల ఉత్పాదక, సామాజిక, సాంస్కృతిక జీవనరంగాల్లోనూ పాల్గొంటున్నందుకు సోవియట్ మహిళలు గర్విస్తున్నారన్న వాస్తవాన్ని ఆమె సమావేశం దృష్టికి తెచ్చారు. ఆమె ఇంకా ఈ వాస్తవాలు తెలిపారు:

"పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో పనిచేసే మొత్తం జనాభాలో సగభాగంమంది మహిళలే.

ఆరోగ్యం విద్యా రంగాలలో పనిచేసే మొత్తం సిబ్బందిలో మూడింట రెండు వంతులకు పైగా వున్నారు మహిళలు. ఉన్నత లేదా సెకండరీ విద్య వున్న మొత్తం స్పెషలిస్టులలో (ప్రత్యేక నిపుణులు) 59 శాతంమంది స్త్రీలే. మొత్తం డాక్టర్లలో 71 శాతంవారే. మా దేశంలోని ఇంజనీరు మహిళలే. శాస్త్రీయ రంగాలలో పనిచేసే సిబ్బందిలో మహిళలు 40 శాతం వున్నారు. జాతీయ అంతర్జాతీయ విధానాన్ని రూపొందించే కార్యక్రమాలలో సోవియట్ మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రభుత్వానికి చెందిన ఉన్నత సంస్థలకు ఎన్నుకోబడుతున్న మహిళల సంఖ్య ఏటా పెరుగుతూనే వుంది"

ఇతర సోషలిస్టు దేశాల ప్రతినిధులు కూడా ఇలాంటి విషయాలే వివరించారు.

విప్లవకర మార్పులుకోరే కార్యాచరణ

మహిళలపట్ల వివక్షతకు వ్యతిరేకంగా అనేకదేశాలు రాజ్యాంగ బద్ధమైన, చట్టబద్ధమైన రక్షణలు కల్పించిన మాట వాస్తవం కాగా ఆ రక్షణలను ఇంకా సంపూర్ణంగా అమలు పరచవలసి వున్నది, పలుదేశాల ప్రతినిధుల ప్రసంగాలు ఈ వాస్తవాన్ని ప్రతిబింబించటమేకాక ఈ వాస్తవాన్ని సమావేశం నివేదికలో కూడా చేర్చడం జరిగింది. పోతే "మహిళలు సామాజికరాజకీయ విముక్తి సాధించాలంటే, పురుషులతో సమానంగా ఆర్థికపరమైన, న్యాయసంబంధమైన హక్కులు, పౌర హక్కులు సాధించాలంటే సామాజిక వ్యవస్థలోనే విప్లవకర మార్పులు తీసుకురావడం అత్యవసరమని పలువురు ప్రతినిధులు స్పష్టీకరించారు."

సామ్రాజ్యవాదం, వలసవాదం, అర్థ వలసవాద శక్తులకు వ్యతిరేకంగా, యూదు దురహంకార ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తుల బలం నానాటికీ పెరుగుతున్న విషయాన్ని సమావేశం స్పష్టంగా ప్రతిబింబించింది. వియత్నాం ప్రతినిధులను ప్రతినిధులందరూ సహర్షంగా అభినందించారు. సమావేశంలో మొజాంబిక్ స్వాతంత్ర్యంపై చేసిన ప్రకటనను హర్షోల్లాసాలతో అభినందించారు.

పలు ప్రసంగాల్లో అన్ని రకాల రాజకీయ పీడననూ దోపిడిని నిర్మూలించగల నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పవలసిన ఆవశ్యకతను ప్రస్తావించారు. సమావేశం ఆమోదించిన రెండు ప్రధాన డాక్యుమెంట్లు ప్రత్యేకించి ఈ విషయాన్ని ప్రస్తావించింది అందుకే

అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఉపోద్ఘాతంలో ఈ అంతిమ నిర్ణయానికి వచ్చారు "అంతర్జాతీయ సహకారానికి, శాంతి భద్రతలకూ జాతీయ విముక్తి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం, వలస, అర్థ వలసవాదం నిర్మూలన, ఫాసిజం అలాంటి ఇతర విధానాల నిర్మూలన. అలాగే వర్ణ వివక్ష విధానం రద్దు అవసరం. ఇతరుల ప్రాంతాన్ని బలప్రయోగంతో ఆక్రమించుకోవడాన్ని లేదా అందుకు ప్రయత్నించడాన్ని ఏ రూపంలో ఉన్నా దాని [illegible] లక్షణను అనామోదయోగ్యంగా ప్రకటించడం, వ్యక్తి హోదాను గుర్తించడం, మానవత్వ విలువలను ఎక్కడున్నా గుర్తించి అభినందించడం. ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించడం కూడా అంతర్జాతీయ సహకారానికి, శాంతి భద్రతలకు అవసరం. ఈ లక్ష్యసాధనకై శాంతి పరిరక్షణకు సంబంధించిన అన్నిరకాల కృషిలోనూ స్త్రీలు సంపూర్ణంగా పాల్గొనాలని కార్యాచరణ ప్రణాళిక పిలుపు ఇస్తోంది. నూతన అంతర్జాతీయ వ్యవస్థను నెలకొల్పడంలో పురుషులతో పాటు మహిళలు కూడా తమవంతు పాత్ర నిర్వహించకపోతే నిజమైన శాంతి సాధించబడడం దుస్తరం.

అదేవిధంగా సమావేశం ఆమోదించిన ప్రకటన కూడా ఇలా స్పష్టీకరిస్తోంది.

"యావత్ ప్రపంచ మహిళలు, వారి మధ్య ఎలాటి భేదాలు ఉన్నప్పటికీ అవమానకరమైన దుర్భేద్యమైన అనుభవానికి గురౌతున్నారు; లేదా గురయ్యారు. ఈ విషయంలో వారి చైతన్యం పెరిగేకొద్దీ ఏ రూపంలోనైనా పీడనకైనా వ్యతిరేకంగా పోరాడే శక్తులకు సహజసిద్ధమైన మిత్రులుగా పరిణమిస్తారు అంటే సామ్రాజ్యవాదం, అర్థ వలస, యూదు దురహంకారం, జాతి వివక్ష, వర్ణ వివక్షలాంటి అన్ని పీడన రూపాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తులకు సహజసిద్ధమైన మిత్రులవుతారన్న మాట. తద్వారా ఆర్థిక, సామాజిక మార్పులు కోరాడే విస్తృత విప్లవ శక్తులుగా రూపొందుతారు. రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో ఏ రకం జోక్యాన్నైనా పురుషులూ స్త్రీలూ ఇరువురూ తిరస్కరించడం శాంతి పరిరక్షణకు అవసరం. అది బహిరంగ జోక్యం కానీ రహస్య జోక్యం కానీ ఇతర రాజ్యాలు చేసే జోక్యం కానీ బహుళజాతి కార్పొరేషన్లు చేసే జోక్యం కానీ దేన్నైనా స్త్రీ, పురుషులు తిరస్కరించడం శాంతికి అవసరం. ఎలాంటి రాజకీయ ఆర్థిక ఒత్తిడికానీ ఏవిధమైన బలప్రయోగానికి కానీ గురికాకుండా తమకు నచ్చిన ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థను నిర్మించుకునే దేశాల సార్వభౌమాధికారాన్ని పురుషులూ స్త్రీలూ ఇరువురూ కూడా గౌరవించడం శాంతికి ఎంతో అవసరం."

మహారాష్ట్ర [illegible]మంత్రి భారత ప్రతినిధివర్గనాయకురాలు ప్రభారావ్ తన ప్రసంగంలో ప్రకటనలోనూ కార్యాచరణ ప్రణాళికలోనూ మూర్తీభవించిన భావాలను ప్రతిబింబించారు. దాదాపు అన్ని దేశాల ప్రతినిధులు వారి ప్రసంగాన్ని అభినందించారు. ప్రసంగానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

స్త్రీ పురుషుల సామాజిక దృక్పథాల్లో తీవ్రమైన మార్పు రావలసిన అవసరం వున్నదని ప్రభారావ్ తన ప్రసంగంలో నొక్కి వక్కాణించారు.

ప్రభారావ్ ఇంకా తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"స్త్రీలు సమానత్వం కావాలంటున్నా మంటే పురుషులతో ఘర్షించాలని అర్థం కాదు. ఈ విషయాన్ని ముందు మనం స్పష్టం చేసుకోవాలి. పురుషుల స్థానాన్ని తరగ దోచాలని కూడా అర్థం కాదు. దాని అసలు అర్థం ఏమిటంటే పురుషుడు మాత్రమే కానీ లేక స్త్రీ మాత్రమే కానీ పనిచేయగలరని చెప్పగలిగే ప్రత్యేకరంగాలు లేవు."

ప్రభారావ్ ఇంకా ఇలా అన్నారు: "అన్ని సామాజిక సంబంధాల్లోనూ లోతుగా పాతుకు పోయిన అసమానతలను అధిగమించకుండా మహిళల సంపూర్ణ విముక్తి కానీ, ఆర్థిక రాజకీయ కార్యకలాపాల అన్ని రంగాల్లోనూ వారు పూర్తిగా, స్వేచ్ఛగా పాల్గొనడం కానీ సాధ్యం కానేరదు.

బాల్యదశలోనే మానవుల ఆలోచనా ధోరణిలో సమానత్వ భావన జొప్పించకపోతే సమానత్వ భావన అన్నది సంపూర్ణంగా సమగ్ర కార్యాచరణగా వికసించనేరదు."

సాంప్రదాయ ధోరణులకు స్వస్తి చెప్పండి

విద్యా విధానానికి నూతన దృక్పథాన్ని సంతరించేందుకు, భవిష్యత్ తరాల మానసిక జగత్తులో సమానత్వ భావన పెరిగేందుకు అనువైన వాతావరణం కల్పించడానికి తగిన పాఠ్యగ్రంథాలను రూపొందించాలని సిఫార్సు చేస్తూ ఆమె ఇలా అన్నారు: "పురుషుడు ప్రస్తుత ఆలోచనా ధోరణిని మార్చుకోవడం తప్పనిసరి. ఇది పురుష ప్రపంచమనే మనమంతా అనుకుంటూ ఉంటాం. ఇక్కడ పెత్తనం పురుషునిదే. మన కార్యకలాపాలను నిర్ణయించేది కూడా ఆ పురుషుడే. కాబట్టి సమానత్వ భావనకు అనుగుణంగా అతని మానసిక ధోరణి మార్పుచెందితేగాని ఆ తరహాలో సాధించడం కష్టం."

మహిళల మార్పులేని మరోధోరణి, సాంప్రదాయాలనుచేధించలేని వారి అశక్తి మహిళల పురోగతికి ఆటంకంగా వుంటున్నదని కూడా ఆమె స్పష్టీకరించారు. మహిళలు తమశక్తి సామర్థ్యాలపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కూడా ఆమె ఉద్బోధించారు.

అంతర్జాతీయమహిళాసంవత్సరంలోనూ, మెక్సికో సిటీ సమావేశంలోనూ [illegible] ప్రారంభం అయిందని చెప్పాల్సివుంది. ఆ సమావేశంలో జరిగిన చర్చలు, ఆమోదించబడిన డాక్యుమెంట్లు యావత్ ప్రపంచంలోని స్త్రీ పురుషుల ఆలోచనా ధోరణిని గొప్పగా ప్రభావితం చేసేవిగా ఉన్నాయి. సమావేశంలో జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ప్రతినిధివర్గంచే ప్రతిపాదించబడి ఆమోదించబడిన ఒక ప్రధాన తీర్మానం శాంతిని పటిష్టం చేయాలని, అంతర్జాతీయ సౌమనస్యతకు కృషి చేయాలని, ప్రపంచ నిరాయుధీకరణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తున్నది.

చైనా ఉలిపికట్టె ధోరణి

అయితే చైనా ప్రతినిధివర్గం ఈ తీర్మానంపై దాడి చేసింది. అంతకుముందు చైనా ప్రతినిధివర్గ నాయకులు సోవియట్ యూనియన్ పై తిట్లను లంకించుకున్నారు,

(మిగతా 5వ పేజీలో)

బ్యాంకుల పనివిధానం, రుణవిధానం సమూలంగా మార్చితేనే జాతీయకరణ లక్ష్యాల అమలు సుసాధ్యం



బ్యాంకులను జాతీయంచేసిన ఆరవ వార్షికోత్సవ సందర్భంలో ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో ప్రధాని ఇందిరా గాంధి మాట్లాడుతూ జాతీయకరణ లక్ష్యాలు ఎంత వరకు అమలు జరిగాయి? జరగలేదు? అన్న విషయమై అనేక వాస్తవ విషయాలను వెల్లడించారు. క్లుప్తంగా అవి ఇవి :

"జాతీయకరణ అనంతరం ఇదివరకు లేని నూతన ప్రాంతాలకు బ్యాంకుల కార్యాలు విస్తరించడం, నూతనంగా [illegible] డిపాజిట్లు పెరుగుతుండడం మున్నగు విషయాల్లో అభివృద్ధి సాధించిన మాట నిజమే కాని, జాతీయకరణ వల్ల ప్రజలు పెట్టుకొన్న ఆశలు మాత్రం నెరవేరలేదు. ఇందుకు కారణం బ్యాంకులపాత పని విధానం రుణాలు ఇవ్వడంలో పాత పైఖరి, మారకపోవడం, ఖాతా దారులపట్ల శ్రద్ధకూడా సన్నగిల్లింది. ఈ విషయంలో ఆఫీసర్ల స్థాయిలో కూడా [illegible] ధోరణి వచ్చింది. ఇకపైన బ్యాంకు తమ పని విధానంలో, ఖాతాదారులపట్ల శ్రద్ధలో అభివృద్ధి సాధించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని బ్యాంకు ఉద్యోగులు ఇటీవల హామీ ఇచ్చారు. ఇది సంతోషించతగిన విషయం. అందుచే ముఖ్య నిర్వహణాధికారులు బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులతో కలిసి చర్చించి బ్యాంకుల పని విధానం మెరుగుపరచడానికి వారి సహకారం తీసుకొని ఒక విస్తృతమైన కార్యక్రమాన్ని తయారు చేయాలి. వేలాది బ్యాంకు శాఖల్లో ఏమి జరుగుతూందనేది ఆ బ్యాంకు ఆఫీసర్ల నైపుణ్యం, నాయకత్వం మీద ఆధారపడి ఉంది అందుచే ఆఫీసర్ల స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ అవసరం.

ప్రధాన మంత్రి చెప్పిన ఈ వాస్తవ విషయాలతో బ్యాంకుల జాతీయ కరణ లక్ష్యాలు నెరవేరాలని కోరే జాతీయ వాదులెవరూ తప్పక ఏకీభవింతురు.

బ్యాంకుల పని విధానం బ్యాంకుల రుణ విధానంపాతగాడిలోనే నడుస్తూండ మూలంగానే జాతీయకరణ లక్ష్యాలు నెరవేరక పోవడానికి ప్రధాన కారణమనడం నిస్సందేహం. ఇందుకు ప్రధాన బాధ్యత ఆయా బ్యాంకుల చైర్మన్లు,తదితర ప్రధాన నిర్వహణాధికారులదేననడం కూడా నూటికి నూరు పాళ్ళు నిజం.

బ్యాంకుల జాతీయకరణ లక్ష్యాలు నెరవేర్చడానికి బ్యాంకు ఉద్యోగుల సంఘాలు నిర్దిష్ట ప్రతిపాదనలతో అనేకసార్లుముందుకు వచ్చాయి. కాని స్వార్థపరవర్గాలతో [illegible] ముడివేసుకొన్న బ్యాంకు చైర్మనులు తదితరులు వారి సూచనలను పెడచెవిని పెట్టారు అంతేకాక ఉద్యోగులను [illegible] సాధించే విధానాలను అవలంబించారు.

జాతీయకరణ లక్ష్యాలను అమలు జరుప లేకపోయిన బ్యాంకులు ఈ కాలంలో ఏమి చేసిందన్నది పెద్ద ప్రశ్న.

బ్యాంకు ఉద్యోగుల పూర్తి సహకారం

జులై 19 వ తేదీన అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఎ ఐ బి ఇ ఎ) ప్రధాని ఇందిరాగాంధికి ఒక లేఖ వ్రాస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు తమ పూర్తి తోడ్పాటు ఇస్తామని, ఈ విషయంలో బ్యాంకులు తమవంతు బాధ్యత నెరవేర్చడంలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఇదే లేఖలో జాతీయకరణ అనంతరం కూడా బ్యాంకుల నిర్వహణలో, పని విధానంలో నూతనమైన మార్పులు రాలేదని అందు చేత నూతన పరిస్థితుల కనుగుణంగా నూతన కర్తవ్యాల కనుగుణంగా బ్యాంకుల నిర్వహణను పునర్వ్యవస్థీకరించాలని కోరారు. జులై 19 వ తేదీ నుండి వారం రోజులపాటు [illegible] అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం "సేవావారం" జరుపుతూండటం బ్యాంకు ఉద్యోగుల చిత్తశుద్ధికి దేశభక్తికి నిదర్శనమని చెప్పవచ్చు

ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించడంలో [illegible] కూటమి వ్యతిరేకంగా పోరాడటంలో తమ సంఘశక్తి యావత్తును వినియోగించుతామని ప్రకటించడం కూడా అభినందించ దగిన విషయం.

అందుచేత బ్యాంకుల జాతీయకరణ లక్ష్యాలు నెరవేర్చడంలో ఉద్యోగుల దేశభక్తి యుక్తి తోడ్పాటు ఉండగలదనడంలో ఎట్టి సందేహం లేదని దీనిని బట్టి విదితమౌతుంది.

అట్టి పరిస్థితుల్లో బ్యాంకుల మేనేజిమెంట్లలో ప్రభుత్వం ఎంత త్వరితగతిని మార్పు తీసుకొని వస్తుందన్నది అన్నిటికంటె ముఖ్యంగా బ్యాంకుల రుణవిధానాన్ని జాతీయకరణ లక్ష్యాల కనుగుణ్యంగా ఎంత త్వరిత గతిని మార్పు చేస్తుందన్నది నేటి తక్షణ సమస్య.

ఈ సందర్భంలో గత ఆరుదు సంవత్సరాలుగా బ్యాంకుల నిర్వహణ తీరు, వాటి రుణ విధానం ఏ విధంగా ఉన్నది ఉన్నది విషయం పరిశీలించడం అవసరం.

జాతీయకరణ అనంతరం సాధించిన అభివృద్ధి

1969లో 14 పెద్దబ్యాంకులను జాతీయం చేసిన అనంతరం ఈ బ్యాంకుల డిపాజిట్లు రు. 3992 కోట్లనుండి రు 12 362కోట్లకు పెరిగాయి. బ్యాంకుబ్రాంచీలు 8321నుండి 18 480కి పెరిగాయి. (1974 డిసెంబరు),

1973 జూన్ నాటికి

	ఇచ్చిన రుణం		శాతం
వ్యవసాయ రంగం	440 కోట్ల	8 లక్షలు	8 8
లఘు పరిశ్రమలు	642 ,,	70 ,,	12,0
రోడ్డు రవాణా ఆపరేటరు	62 ,,	51 ,,	1.2
చిల్లర వర్తకులు చిన్న వర్తకులు	95 ,,	2 ,,	1.8
వృత్తిదారులు, స్వయం ఉపాధి కల్పనదారులు	21 ,,	17 ,,	0 4
విద్యారంగం	3 ,,	20 ,,	0.1
మొత్తం	1270 ,,	97 ,,	23 8
బ్యాంకులుఇచ్చినమొత్తంరుణాలు	5336 ,,	77 ,,	

(ఎకనామిక్ సర్వే 1973-74)

ఈ కొత్త బ్రాంచీలు 9859 లో సుమారు 5052 బ్రాంచీలు అంటే 51 శాతం ఇది వరకు బ్యాంకు సౌకర్యాలు లేని ప్రాంతాలలో నెలకొల్పడం జరిగింది. కొత్తగా తెరచిన బ్రాంచీలలో 4771 బ్రాంచీలు అనగా 48 శాతం గ్రామీణ ప్రాంతాలలో తెరవడం గమనించతగిన విషయం.

ఈ అభివృద్ధిని తక్కువ అంచనా వేయ కూడనిమాట నిజమే కాని ఈ నాటికి బ్యాంకులు జాతీయార్థిక వ్యవస్థలో ఏ మౌలిక మార్పును తీసుకొని రావాలని ఉద్దేశించ బడిందో ఆ మార్పులు తీసుకురాలేదన్నమాట కూడా అంగీకరించక తప్పదు.

ప్రధాన లక్ష్యాలు నెరవేరలేదు

మన జాతీయాదాయంలో 41 శాతం పైగా వ్యవసాయరంగంనుండి వస్తుంది. కానీ ఈ రంగానికి ముట్టిన పరపతి మొత్తంబ్యాంకు రుణాల్లో 8 శాతం మాత్రమే. అందుచేతనే ఈనాటికి గ్రామీణ ఆర్థిక జీవితం భూస్వామ్య, వడ్డీవ్యాపారుల గుప్పిటలో చిక్కుకొని ఉంది. బ్యాంకుల జాతీయకరణ పరిణామం దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలకు ఇంకా గగనకుసుమంగానే ఉండిపోయిందనడానికి దీని అర్థం కాదా?

ఒక్క వ్యవసాయరంగం మాత్రమే కాదు. బ్యాంకుల జాతీయకరణ తరువాత ఏ రంగాలకు ప్రధానంగా రుణాలు ఇవ్వాలని అనుకున్నారో అట్టి అత్యవసర రంగాలకు అల్పాదాయవర్గాలకు రుణాలు ఏవిధంగా ముడుతున్నాయో చూదాం.

వ్యవసాయ రంగానికి 8 శాతం రుణం మాత్రమే

జాతీయం చేసిన తరువాత గత సంవత్సరాలకు గూడా మొత్తం 23 లేక 24 శాతంకు మాత్రమే [illegible] ఇవ్వవలసిన రంగాలకు అల్పాదాయ వర్గాలకు బ్యాంకు రుణాలు ఇవ్వబడుతున్నాయి

ఇక దేశంలోని సంపదలో అత్యధిక భాగం చేజిక్కించుకున్న కొద్దిమంది పెట్టుబడిదారీ వాణిజ్య కుటుంబాలకు ఏ విధంగా బ్యాంకు రుణాలు ముడుతున్నాయో చూస్తే అసలుగుట్టు బైటపడుతుంది.

స్వార్థపర వర్గాలకు మెట్టు భాగం

1973 జూన్ నాటికి జాతీయం చేసిన బ్యాంకులు రు. 4304 కోట్లరుణం అనగా 75 5 శాతం భారీ పరిశ్రమలకు మధ్య తరగతి పరిశ్రమలకు, ఎగుమతి ప్రోత్సాహకులకు చేరిన ఇదే వర్గాలకు, హోల్ సేల్ వర్తకులకు అపార ధాన్యం కొనుగోలుకు ఇవ్వబడినాయి.

అంటే ఈ వర్తక బ్యాంకుల రుణ విధానంలో మౌలికమైన మార్పు రాలేదని దీనిని బట్టి స్పష్టమౌతుంది. బ్యాంకులను జాతీయం చేయడానికి ముందు ఇదే పెట్టుబడిదారీ వాణిజ్య వర్గాలు ఏ విధంగా అత్యధిక భాగం రుణాలు పొందుతున్నాయో ఇప్పుడు కూడా ముందు మించి నూటికి 80 వంతుల వరకు కాజేస్తున్నారు. అంటే జాతీయం చేసిన బ్యాంకులు ప్రభుత్వ ప్రకటిత విధానాలను ఎంతమాత్రం అమలు చేయలేదని, వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంపుదలకు జాతీయ అత్యవసర రంగాలకు అల్పాహీనవర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి, నిరుద్యోగ నిర్మూలనకు, ఒక్కమాటలో సామాజికన్యాయం అమలు చేయడానికి బదులు గుత్త పెట్టుబడిదారీ కంపెనీలకు, హోల్ సేల్ వర్తకులకు, సట్టా వ్యాపారులకు మాత్రమే ఎక్కువగా రుణాలిచ్చి, మరింత సంపద కేంద్రీకరణకు, మరింత ఆర్థిక అసమానతల పెంపుదల తోడ్పడ్డాయని రుజువు అవుతుంది.

వ్యవసాయ రంగానికి ఇచ్చిన 8 శాతం రుణాల్లో కూడా అత్యధిక భాగం భూస్వాములు, గ్రామీణ ధనిక వర్గాలకే ముట్టిందన్న విషయం నిర్వివాదాంశం. సహకార బ్యాంకుల రుణాలలో అత్యధిక భాగం గ్రామీణ భూస్వామ్య ధనిక వర్గాల చేతుల్లోనే కేంద్రీకృత మౌతున్న విషయం విదితమే.

గ్రామసీమలలోని నూటికి 80 మందిగా గల వ్యవసాయ కార్మిక, కౌలుదారీ, పేద రైతు కుటుంబాల అవసరాలను బ్యాంకులు ఎంతమాత్రం తీర్చక పోవడం విషయం ప్రభుత్వమే అంగీకరించుతూంది. అందుకే మారటోరియం అమలు జరపడానికి గ్రామీణబ్యాంకులను నెలకొల్పి ఈ అల్పాహీన వర్గాలకు ప్రత్యేక రుణ సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం నేడు ఏర్పడింది. ఇది 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం కూడా.

దేశంలో ప్రజాస్వామ్య విరోధక శక్తులకు బ్యాంకులు తోడ్పడ్డాయని ప్రధాని, ఈ ఢిల్లీ సమావేశంలోనే విస్పష్టంగా చెప్పిన విషయం గమనార్హం.

బ్యాంకు మేనేజ్ మెంట్ల కల్య సారథ్యం

బ్యాంకుల రుణ విధానం ఈ విధంగా పాత గాడిలోనే నడుస్తూ, ప్రధానంగా దేశంలోని పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గాలకు, అధిక లాభార్జనపరులకు మాత్రమే ఉపయోగపడటానికి కారణం బ్యాంకు మేనేజిమెంట్లు అవలంబించే పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గాల అనుకూల ధోరణితప్ప వేరుకాదు.

బ్యాంకు మేనేజ మెంట్ స్థాయిలో, కీలక స్థానాల్లో కూర్చున్నవారికి, పెట్టుబడిదారీ వర్గాలకు, భూస్వామ్యవర్గాలకు గల వర్గ సంబంధాలు, ఆర్థిక లావాదేవీలే ఇందుకు కారణమన్న విషయం రహస్యమేమీ కాదు. జాతీయకరణ అనంతరం ఎన్నికోట్లు పాడు బాకీల క్రింద పోయిందో, ఎన్నికోట్లు లాలూచీ రుణాలుగా ఇవ్వబడినవో, రుణాలు ఇవ్వడంలో ఎన్ని అంతర్గోలాలు గూడుపుఠాణీలు జరుగుతున్నవో, ఎన్ని "గడ్డికింద [illegible]" విశ్వాసఘాతం చేస్తున్నవో అనేక పర్యాయాలు పత్రికలలో బైటపడుతూనే వున్నాయి. ముఖ్య నిర్వహణాధికారుల దుబారా దుర్వ్యయాలు గురించిన ఉదంతాలు కూడా పత్రికలకు ఎక్కకుండా లేవు. ప్రభుత్వానికి ఫిర్యాదులు రాక పోలేదు.

స్టేట్బ్యాంకు చైర్మన్ ఆఫీసుగది అలంకరణకు, ఆధునిక సౌకర్యాలకు కొన్ని వేలు కాదు, కొన్ని లక్షలు దుబారా చేసిన విషయం ఉదాహరణంగా "బ్లిట్జ్" [illegible] బహిర్గతం చేయబడింది ఇలాంటివే అనేక అవకతవకలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

కళంకితమైన ఓవర్ టైమ్ ఎలవెన్సులు

ఇక ఓవర్ టైమ్ ఎలవెన్సుల విషయం ఎంత అపఖ్యాతిగా తయారైనదో పార్లమెంటులో కూడా ప్రస్తావనకు వచ్చింది. ప్రధాని దృష్టికి కూడా రాకపోలేదు. కొన్ని బ్యాంకు మేనేజిమెంట్లు ఈ ఓవర్ టైము ఎలవెన్సులను ఒక ఎరగాచూపి పోటీ సంఘాలను పోషించి తద్వారా కార్మిక సంబంధాలను కలుషితంచేయడం జరిగింది. స్టేట్ బ్యాంకులో ఈ ఓవర్ టైమ్ ఎలవెన్సులు ఏయేటికాయేడు ఎంత పెరిగాయో ఉదాహరణంగా ప్రదేశ్ స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం నిర్దిష్ట సమాచారం ప్రకటించింది

అదే విధంగా రిక్రూట్ మెంట్ లో కూడా మేనేజ మెంట్లు అనేక అవకతవకలు చేస్తున్న విషయం, పోటీ సంఘాలకు బలం చేకూర్చడానికి ఒక సాధనంగా వినియోగించడం కూడ జరిగింది.

అందుచే బ్యాంకు మేనేజిమెంట్లను సమూలంగా సంస్కరించడం, బ్యాంకుల దైనందిన నిర్వహణను పునర్వ్యవస్థీకరించడం బ్యాంకుల రుణవిధానాన్ని ప్రభుత్వ ప్రకటిత లక్ష్యాల కనుగుణ్యంగా పూర్తిగా మార్చడం బ్యాంకుల జాతీయకరణ లక్ష్యాలు నెరవేరడానికి అతి ముఖ్య విషయాలు. ఇందుకు బ్యాంకు ఉద్యోగులు సమర్పించిన ప్రణాళికను సూచనలను ప్రభుత్వం పరిశీలించడం ఎంతో అవసరం.

—పట్టాభి.

SOVIET BOOKS ON CURRENT PROBLEMS

		PAGES	Rs.
SOCIALISM TODAY:			
G. Shahnazarov	Socialist Democracy	150	1-70
M. Senin	Socialist Integration	284	5-10
Y. Lazutkin	Socialism and Wealth	217	3-50
A. Arnoldov	On the Path of Cultural Progress	154	2-20
	Outline History of the Soviet Working Class	387	5-00
Georgi Smirnov	Soviet Man	306	4-00
D. Kukin	Lenin's Plan of Building Socialism in the USSR	204	2-50
CURRENT INTERNATIONAL PROBLEMS:			
	From Anti-Imperialism to Anti-Socialism The Evolution of Peking's Foreign Policy	492	3-00
V. Vysotsky	West Berlin	355	4-50
R.A. Faramazyan	USA : Militarism and the Economy	271	4-80
PROBLEMS OF THE THIRD WORLD:			
G.K. Shirokov	Industrialisation of India	325	4-60
	Industrialisation of Developing Countries	363	6-00
THEORIES AND CRITICAL STUDIES:			
H. Momjan	Marxism and the Renegade Garaudy	232	3-80
V. Usenin	Social Partnership or Class Struggle?	258	4-00
Nina Bogomolova	"Human Relations" Doctrin : Ideological Weapon of the Monopolies	160	2-00

(POSTAGE EXTRA)

Available with all leading Book-sellers. For further particulars please write to:

VISALAANDHRA PUBLISHING HOUSE, Eluru Road, VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE, Sultan Bazaar, HYDERABAD-2.

అంగోలాలో విముక్తి పోరాటం



ఆఫ్రికా అంతటా జాతీయ విముక్తి ఉద్యమాల దీర్ఘకాల పోరాటాలకి విజయ పరంపరలు లభిస్తున్నాయి. పోర్చుగల్ లో ఫాసిస్టుప్రభుత్వం కూలద్రోయబడి నూతన ప్రభుత్వం ఏర్పడటంతో అనేక దేశాలు స్వతంత్ర దేశాలుగా ప్రకటించబడినాయి. మొజాంబిక్, గినిబిస్సావ్, కేప్ వర్డ్ దీవులు స్వతంత్రదేశాలుగా అవతరించాయి. అంగోలా నవంబరు 11 న స్వతంత్ర దేశంగా అవతరించ బోతున్నది.

అయితే అంగోలాలో వివిధ జాతీయ ఉద్యమాలమధ్య ఐక్యత సాధించబడలేదు. ప్రధానమైన విముక్తి సంస్థలమధ్య పోరాటం కొనసాగుతున్నది. విముక్తి ఉద్యమాలలో ప్రధానంగా పేర్కొనదగ్గవి పాపులర్ మూవ్ మెంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ అంగోలా (యం. పి. యల్. ఎ) దీనితోపాటు నేషనల్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ అంగోలా (యఫ్. యన్. యల్. ఎ) యూనియన్ ఫర్ ది టోటల్ ఇండిపెండెన్స్ ఆఫ్ అంగోలా (యు యన్. ఐ. టి. ఎ) వున్నాయి.

మూడు సంస్థలు తమతమ స్థావరాల్లో పైచేయిగా నిలిచి వున్నాయి. విముక్త ప్రాంతాలమీద అధికారం స్థాపించుకునేందుకు పోరాడుతున్నాయి.

యం. పి. యల్. ఎ కు ప్రముఖ విప్లవవాది, కవి, మేధావి, అయిన అగస్టినో నెటో నాయకత్వం వహిస్తుండగా యఫ్. యన్. యల్. ఎ. కు హోల్డెన్ రాబర్టో నాయకత్వం వహిస్తున్నారు యు యన్. ఐ. టి. ఎ కు జోనాస్ సావింబి నాయకుడుగా వున్నారు.

యం. పి. యల్. ఎ. వలస వాదులకు వ్యతిరేకంగా దీర్ఘకాల పోరాటం జరిపింది. దేశ వ్యాపితంగా వున్న యీ విముక్తి సంస్థ విశాలమైన స్వాతంత్ర్యపోరాటసంస్థగా పేరుపొందింది. ప్రజాస్వామ్య అంగోలా కొరకు పోరాడి కాకలు తీరింది.

యఫ్. యన్. యల్. ఎ గిరిజన సంస్థగా ప్రారంభమయింది. ఆఫ్రికాలోని మితవాద ప్రభుత్వాలతో సంబంధాలు కలిగింది. ఈ ప్రభుత్వాలన్ని యం. పి. యల్. ఎ. కు వ్యతిరేకంగా పనిచేశాయి. యూనిటా (యు యన్ ఐ టి ఎ) అన్నదూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదు. పైగా బహుళ జాతి కార్పొరేషన్లతో సంబంధాలున్నాయి వాటితో రాజీ ధోరణి ప్రదర్శించారు

ఇన్ని చిన్న ధోరణులున్న విముక్తి సంస్థలమధ్య సహజంగానే బేధాలు పొడసూపాయి అవి సంఘర్షణలకు, పోరాటాలకు దారితీశాయి.

జూన్ 15 న యీ మూడు సంస్థల నాయకులు కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాటా సమక్షంలో ఒప్పందం చేశారు అంగోలాలో మామూలు పరిస్థితులు ఏర్పాటు చేయడానికి సహకరించాలని అంగీకరించారు. అయితే యఫ్. యల్. యన్. ఎ. నాయకులు ఒప్పందాన్ని ఉల్లంఘించి తిరుగుబాటుకు దిగారు. అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టారు ఈ [illegible] పోలేదు.

అమెరికా, చైనాలుగూడా అంగోలా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే వున్నాయి.

ఒకపక్క సామ్రాజ్యవాద దేశాలు జాతీయ విముక్తి ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసి వలసవాదాన్ని [illegible] ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూస్తున్నాయి మరో ప్రక్క, అతివాద నాయకులతో చైనా నాయకత్వం [illegible] సంస్థల్లో [illegible] చూస్తున్నది.

దీనికి [illegible] మితవాదుల చేతులో చైనా గురువున్న ఆ యుద్ధానికి దారితీస్తున్న [illegible].

నిజానికి గత సంవత్సరం యం. పి. యల్. ఎ, యఫ్. యన్. యల్. ఎ, యు యన్. ఐ. టి. ఎ ప్రతినిధులతో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం అంగోలాలోపరిస్థితిని [illegible] ఎన్నికలకు రంగం సిద్ధంచేసి వుంది. ఇవి అక్టోబర్ లో జరుగవలసి వుంది.

కాని అదేమీ జరగలేదు. అధికారం కోసం పోరాటం జరుగుతున్నది.

గత జనవరిలో జరిగిన [illegible] మూడు విముక్తి సంస్థలు అంగీకరించాయి. తమ తమ సైన్యాలను పోరాటాల నుండి ఉపసంహరించారు. ఆఫ్రికా రాజ్యాల ఐక్యతా సంస్థ యీ మూడు సంస్థలలో ఏకాభిప్రాయం కలిగించి అంగోలాలో విభజన క్రమాన్ని నివారించేటందుకు యత్నాలు చేస్తున్నారు.

ఆయుధ పరిక్ష్రేణుల(?) కాంగ్రెస్ [illegible] జాతీయ విముక్తి సంస్థలు నేతృత్వంతో కృషి చేయవలసి వుంది. దీర్ఘకాలం జరిగిన పోరాటానికి న్యాయం చేకూర్చ వలసి వుంది

ఆఫ్రికా [illegible] ఆఫ్రికారాజ్యాల ఐక్యతా సంస్థఅంగోలాలో శాంతి పరిస్థితి నెలకొల్పేందుకు పూనుకొన్నది. ఉగాండా రాజధాని కంపాలాలో వచ్చే వారంలో 46దేశాలుగల యీసంస్థసమావేశం జరుగనున్నది.

అంగోలాకు శాంతి బృందాలను ఏర్పాటు చేయాలని ఉగాండా అధ్యక్షుడు ఇదీ అమీన్ యీ సభకు సూచించారు.

నవంబరులో జరిగే స్వాతంత్ర్య ఎన్నికలకు ముందు సైనిక, రాజకీయ సంఘర్షణలను తొలగించాలని ఆఫ్రికా రాజ్యాల ఐక్యతా సంస్థ ప్రధాన కార్యదర్శి సూచించారు. అంగోలాలోని విముక్తి సంస్థలతో పాటు [illegible] తటస్థ జాతులతో యీ బృందాన్ని ఏర్పాటు చేయాలని గూడా ఆయన సూచించారు.

అంగోలా సమస్యను కంపాలా సమావేశం [illegible] చేస్తారు.

పూర్వ చరిత్ర

పోర్చుగల్ 15-16 శతాబ్దాల కాలంలో ఆఫ్రికన్ ప్రాంతాలను ఆక్రమించడం ప్రారంభించింది మూడు శతాబ్దాలపాటు యీ ఆక్రమణ సాగింది 1920 లో యీ దురాక్రమణ పూర్తి అయింది, సామ్రాజ్యవాద దేశాలు ఆఫ్రికాను విభజించుకోడానికి జరిగిన విభజనలో తీవ్ర పోరాటం చేశాయి. ఆర్థికంగా, సైనికంగా బలహీనంగావున్న పోర్చుగల్ వాటి వాటితో పోటీకోలేక పోయింది. అయినా వలసవాద దేశాలలో ప్రధానంగావున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వాటిలో అవి కొట్టుకోవడం ప్రారంభం అయింది కనుక పోర్చుగల్ వలసల మనుగడ సాగింది. వలస ప్రాంతాలను [illegible] కలిగింది. పైగా మొదటి యుద్ధం తర్వాత అక్కడి వలస ప్రాంతాల ఎల్లలు నిర్ణయించబడినాయి. వర్సెయిల్స్ ఒప్పందం క్రింద అప్పటికే పోర్చుగీస్ పాలనక్రిందవున్న మొజాంబిక్, పశ్చిమ అంగోలా భూభాగం ప్రాంతం నిర్ణయించబడింది.

అంగోలాను ఆక్రమించుకొన్న నాటి నుండి పోర్చుగల్ అక్కడి సంపద, ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసింది ఆటంకపరచింది అపారమైన ఖనిజ సంపదతోపాటు అనేక ప్రకృతి సంపదలను దోచుకుంది. అంతే వెనుకబడివున్న ఆఫ్రికా జాతీయులను పీడించి దోచింది. పోర్చుగల్ కు తగినంత ఆర్థిక, సాంకేతిక సౌకర్యాలు లేని కారణంగా, పరిశ్రమలు వ్యవసాయం అభివృద్ధి చేయలేని కారణంగా యిది సామ్రాజ్యవాద దేశాలకు మధ్యవర్తిగా ఏదిచేసింది. ఆఫ్రికాను కొల్లగొట్టడానికి అవకాశం కల్పించింది. ఫలితంగా బ్రిటిష్ పెట్టుబడిదారులు, అమెరికన్, బెల్జియం, బ్యాంకుల కంపెనీలు అంగోలాలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు. విశాలమైన వనరులను [illegible] దోచుకున్నారు. యీ ప్రాంతాన్ని అన్నివిధాల [illegible] ఇతర ప్రాంతాలకు వ్యాపారాన్ని నడిపాయి. రేవులద్వారా ముడిసరుకులను ఎగుమతి చేసుకున్నారు.

1929-1933 మధ్య ప్రపంచ ఆర్థిక సంక్షోభం వచ్చింది. ఈకాలంలోనే పోర్చుగల్ లో అధికారంలోకి వచ్చిన ఫాసిస్టు [illegible] ఈ వలస ప్రాంతాలను ఎన్నోవిధాల దోపిడి చేశారు. కొత్త పన్నులు వేశారు. [illegible] అనేక అంక్షలు పెట్టారు. ఎలాంటి హక్కులు లేకుండా చేశారు. ఆఫ్రికన్ జాతీయులపై అంగోలా ప్రజలకుకూడా అపరిమితమైనదోపిడీకి గురిచేశారు.

ఆఫ్రికన్ ప్రాంతాలను "నాగరికత కలిగిన ప్రాంతాలుగా," నాగరికతలేని ప్రాంతాలుగా విభజించి స్థానిక [illegible] తరుపు పెట్టారు.

విముక్తి పోరాటం ప్రారంభ దశ

ఈ వలస దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరిగాయి. 1930 ప్రాంతంలో అంగోలాలో అనేక జాతీయసంస్థలు, వలస వాద వ్యతిరేక సంస్థలు ఆవిర్భవించాయి.

నేషనల్ ఆఫ్రికన్ లీగ్ ఆఫ్ అంగోలా, అంగోలాలో నేటివ్స్ ఫెడరేషన్ అసోసియేషన్ అలాంటివే. ఇవి ప్రధానంగా విద్యా సాంస్కృతికమైన, సంస్కరణవాద స్వభావంగల సంస్థలు. అయితే నేషనల్ ఆఫ్రికన్ లీగ్ వలస వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అభిప్రాయపడింది. లీగ్ ను ప్రకాశ్యంగా సామ్రాజ్యవాదవ్యతిరేక రాజకీయ పార్టీగా మార్చాలని ప్రయత్నాలు జరిగాయి. అయితే క్రియాశీలమైన సంస్థాగత వ్యతిరేకత విస్తరించడానికి అంగోలాలో పరిస్థితులు లేవు. ఈ రెండు సంస్థలు భవిష్యత్తులో జాతీయ విముక్తి ఉద్యమాన్ని నిర్మించడానికి మార్గాన్ని సుగమం చేశాయి.

అయితే 1946లో పోర్ట్ అంబోయిమ్, 1928లో ఆంబ్రిజ్ లో కూలీకార్మికులుసమ్మె చేశారు. 1930లో అంగోలా [illegible] వలస వ్యతిరేక ఉద్యమాలు పెద్దయెత్తున జరిగాయి అంగోలా రాజధాని లువాండాలో తిరుగుబాటు జరిగింది. అయితే వలస వాదులు పోర్చుగల్ నుండి సైన్యాన్ని రప్పించి యీ తిరుగుబాటును అణచివేశారు. 1933 లో గూడా అనేక తిరుగుబాట్లను పోర్చుగీస్ పాలకులు అణచివేశారు.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచ వ్యాపితంగా విముక్తి ఉద్యమాలు పెల్లుబికాయి. ఆ ప్రభావం ఆఫ్రికా దేశాల లో గూడా పడింది.

1940 కి పూర్వం [illegible] వున్న సాంస్కృతిక, విద్యా సంస్థలు, జాతి మత సంస్థలు అంగోలాలోని గ్రామీణ ప్రాంతాల్లో విముక్తి ఉద్యమాన్ని వికాస పర్చడం ప్రారంభించాయి.

1948 లో అంగోలాలో మేధావుల "లెట్ డిస్కవర్ అంగోలా" అనేపేరుతో ఒక సాంస్కృతిక, విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాల తర్వాత ది మూవ్ మెంట్ ఆఫ్ అంగోలా యూత్ అనే సంస్థ ఆవిర్భవించింది ఇది గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాల శివార్లలో ఆఫ్రికన్లను చైతన్య పరచింది. [illegible] విముక్తి ఉద్యమ బీజాలను వేశారు.

అంగోలాలో "టాకోయిజం" అనే రహస్య మత సంబంధ ఉద్యమంగూడా యూరోపియన్ల వ్యతిరేకపాత్ర వహించింది.

1950 దశకం మధ్య కాలంలో ఆఫ్రికా అంతటా విముక్తి ఉద్యమాలు పెల్లుబికాయి ఉధృతంగాలేచాయి.ప్రత్యేకంగా,అంగోలా, మొజాంబిక్ లో తీవ్ర స్థాయికి చేరాయి

1956 ప్రారంభంలో లువాండాలోని విప్లవ మేధావులు అంగోలా ఆఫ్రికన్స్ యునైటెడ్ స్ట్రగుల్ పార్టీ ని స్థాపించారు. అనేక ఇతర అజ్ఞాత సంస్థలతో దీనిని కలిపి అంగోలా ప్రజావిముక్తి ఉద్యమాన్ని నిర్మించారు. ఇది ఐక్య జాతీయ సంఘటన రూపుదాల్చింది. ఇది విముక్తి ఉద్యమానికి గుండెకాయగా రూపొందింది. దీనికి ప్రముఖ కవి, విప్లవ మేధావి, ప్రజాతంత్రవాది, మేధావి అయిన అగస్టినో నెటో నాయకత్వం వహించారు. 1960 లో ఈ విముక్తి ఉద్యమం తన కార్యక్రమాన్ని, నియమనిబంధనలను రూపొందించింది.

వలసవాదంపై అన్నివర్గాల ప్రజలను [illegible] యీ కార్యక్రమం ప్రకటించింది. అంగోలాకు సంపూర్ణ స్వతంత్ర "దేశం" ప్రకటించాలని, రిపబ్లిక్ పద్ధతి ప్రవేశ పెట్టాలని, [illegible] పూర్తి సమాన హక్కులు కల్పించాలని స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని, 8 గంటల పని రోజు ప్రవేశ పెట్టాలని, జాతీయ సంస్కృతిని పెంపొందించాలని యీ కార్యక్రమంలో తెలియచేసింది.

పీపుల్స మూవ్ మెంట్ తోపాటు మరో జాతీయ సంస్థ అంగోలా పీపుల్స్ యూనియన్ గూడా ఏర్పడింది. 1954 లో [illegible] గిరిజన అసోసియేషన్ గా ఇది ఏర్పడింది. [illegible] కాంగో (లియోపోల్డ్ విల్) లో కేంద్ర కార్యాలయం ఒక రాజకీయ పార్టీని వీరు ఏర్పాటు చేశారు. బకొంగో గిరిజన నాయకుడు హోల్డెన్ రాబర్టో దీనికి నాయకుడయ్యాడు ఉత్తర అంగోలాలో యీ పార్టీకి బలం వుంది. రాజకీయ పార్టీ అయిన యీ గిరిజన సంస్థ [illegible] స్పష్టమైన కార్యక్రమం అంటూ లేకపోయింది. తరువాత రాజకీయ కార్యక్రమాన్ని ప్రకటించింది.

1960 చివరలో లియోపోల్డ్ విల్లే లో అంగోలాలో [illegible] మరొకసంస్థ పీపుల్స్ ఎలియన్సు ఏర్పడింది. తరువాత దీనిని డెమోక్రటిక్ పార్టీగా పేరు మార్చారు.

కాంగో స్వాతంత్ర్యం ప్రకటించిన అనంతరం అంగోలాతో సంబంధించిన అనేక జాతీయ సంస్థలు ఆవిర్భవించాయి. అయితే వీటికి స్పష్టమైన రాజకీయ కార్యక్రమంలేదు 1961 ప్రారంభంలోప్రవాసంగా రెండు రాజకీయ కూటములు ఆవిర్భవించాయి. ఒకటి వలస ప్రజా తంత్ర ధోరణిని ప్రతిబింబించే అంగోలా పీపుల్స్ లిబరేషన్ మూవ్ మెంటు రెండోది సంకుచిత జాతీయ ధోరణులను ప్రతిబింబించే గిరిజన సంస్థ అంగోలా పీపుల్స్ యూనియన్. పీపుల్స్ మూవ్ మెంట్ స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రజాతంత్ర సంఘటనను ఏర్పాటు చేయాలని, సంకల్పించింది కనీస కార్యక్రమాన్ని ప్రకటించింది అయితే పీపుల్స్ యూనియన్ నాయకులు సంకుచితతత్వంతో పీపుల్స్ మూవ్ మెంటు ప్రతిపాదించిన ఐక్య సంఘటన ఏర్పాటును తిరస్కరించారు. కాంగోలో [illegible] అధికారానికి వచ్చిన అదూలా, తర్వాత

(మిగతా 4 వ కాలంలో)

నేటి ప్రపంచం

(8 వ కాలం తరువాయి)

షోంబేలు పీపుల్స్ యూనియన్ ను గట్టిగా బలపరిచారు. పీపుల్స్ మూవ్ మెంటును గట్టిగా వ్యతిరేకించారు వారి ప్రోద్బలంతో పీపుల్స్ యూనియన్ అంగోలావిముక్తి ఉద్యమంలో నాయకత్వంకోసం పెద్ద పోరాటం జరిపారు.

1962 లో పీపుల్స్ యూనియన్, డెమోక్రటిక్ పార్టీలు లియోపాల్డ్ విల్లీలో యూనియన్ నాయకుల నాయకత్వాన జాతీయ విముక్తి సంఘటనను నిర్మించింది అంగోలా ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

అయితే పీపుల్స్ మూవ్ మెంటును యీ సంఘటన ఆహ్వానించలేదు. కొంతకాలం విముక్తి ఉద్యమంలోవిడివిడిగా ముందుకుపోసాగింది

1961 ఫిబ్రవరి 4 న పీపుల్స్ మూవ్ మెంటు ఆధ్వర్యాన సాయుధ పోరాటం ప్రారంభం అయింది. లువాండాలోని జైలు, పోలీసు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడి జరిగింది. అప్పటినుండే పీపుల్స్ మూవ్ మెంటు పురోగమించింది అనేక ప్రాంతాలను విముక్తిచేసింది. ప్రజా కమిటీలనుఏర్పాటు చేసింది. పోర్చుగీసు వలస వాదులకు చావుదెబ్బలు తీసి బలమైన విముక్తి సంస్థ అనగా పేరుపొందింది. పోర్చుగల్ ఫాసిస్టు ప్రభుత్వం యీ విముక్తి ఉద్యమాన్ని అణచివేయడానికి ఎన్నో కుట్రలు పన్నుతున్నా ఉద్యమం అప్రతిహతంగా ముందుకు సాగింది.

1963 నవంబరులో కాంగో ప్రధాని అదౌలా "అంగోలాలో ప్రభుత్వాన్ని రాబర్టో నాయకత్వాన ఏర్పాటు చేశారు 1963 లో కాంగో ప్రభుత్వం పీపుల్స్ మూవ్ మెంటుకు సంబంధించిన ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. అనేకమంది నాయకులను అరెస్టు చేసింది, కాంగోలో యీ పార్టీ కార్యకలాపాలను నిషేధించింది.తరువాతపీపుల్స్ మూవ్ మెంటు తన కేంద్ర కార్యాలయాన్ని కాంగో (బ్రజావిల్లి కి మార్చింది.)

అయినా పీపుల్స్ మూవ్ మెంటు ఆఫ్రికా రాజ్యాల ఐక్యతా సంస్థ సహకారంతో తిరిగి విముక్తి పోరాటాన్ని నడపసాగింది. పీపుల్స్ యూనియన్ అనేక ముక్కలుగా చీలిపోయింది. ఈ పార్టీలో అనేకమందికి అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం గూడా లేకపోలేదు.

పీపుల్స్ మూవ్ మెంటు విముక్తి చేసిన ప్రాంతాల్లో కొత్త జీవితం ఏర్పాటుచేసింది. ప్రజా తంత్ర పద్ధతులు ప్రవేశ పెట్టింది [illegible] ఆఫ్రికన్ దేశాల అనేకంతో ఒప్పందాలు కుదుర్చుకున్నది.

తర్వాత 1961 లో జరిగిన పోర్చుగీస్ వలస జాతీయ సంస్థల ప్రథమ మహాసభ, 1965 లో జరిగిన ద్వితీయ మహాసభ అంగోలా అనేక దేశాల విముక్తికి ఎంతో కృషిచేశాయి.

సారధి

రష్యన్ హాస్య కథానిక:

'గడుగ్గాయి పిల్లలు'

నా రాకెట్ అంగారక గ్రహం సమీపిస్తోంది. పక్కనే ఇంకో రాకెట్లో నా తమ్ముడు పావ్కా నా కన్న ముందుగా చేరుకోవాలని రాకెట్లోని మీటలన్నీ నొక్కేస్తూ చాలా బిజీగా వున్నాడు.

"ఆ! సన్నులేం ఉడకవు. నా కన్న నువ్వేం ముందుగా వెళ్ళలేవు" అంటూ నా రాకెట్‌లోని కంట్రోల్ చక్రాన్ని పట్టుకున్నాను. (మా యింట్లో వున్న కుట్టుమిషన్ పై మూతే నా రాకెట్ కంట్రోల్ చక్రం)

ఇంతలో పావ్కా నాకు పోటీగా తన తలమీదవున్న తన రోదసీ టోపీ మా వంటింటిలోని ఇత్తడిపళ్ళెం, సవరించుకుని తాను కూర్చున్న కుర్చీని టకటకలాడిస్తూ "ఏంకాదు, రాకెట్ కాంతికంటే వేగంగా వెళుతుంది, చూస్కో నా తడాఖా" అని కను బొమ్మలు ఎగరేశాడు.

మేము అంగారక గ్రహంమీదకి దిగబోయే సమయం ఆసన్నమైంది. బ్రేకులు (సైకిల్) నొక్కాను. దిగబోయేంతలో ఉరుములాంటి మా అమ్మ కేక వినబడింది.

"ఏమిటిరా వెధవలారా మీరిద్దరూ చేస్తున్న పని? కొంపంతా నానా బీభత్సం చేసేశారే" అని అరిచింది.

"మేం అంగారకగ్రహంమీదకు ఎగురుతున్నామమ్మా" అన్నాను ఉత్సాహంగా.

"ఎదగలేకపోయారు, మీకు అంగారక గ్రహమే కదా కావాల్సింది.

— వాసిలి ఎలోఖిన్

మీ నాన్న వచ్చాక ఇస్తార్లే. ముందుగా ఈ సామానులన్నీ ఎక్కడివక్కడ పెట్టేయండి" అని ఆజ్ఞాపించింది.

ఇక చేసేదిలేకపోయి లేచి మా రాకెట్లను పాత సామానులుగా విడదీసి దాచాం. ఇంతలో ఆఫీసునుంచి మా నాన్న వచ్చారు. మార్కెట్టునుంచి మా అమ్మమ్మ వచ్చింది. ఈ ముగ్గురు పెద్దాళ్ళూ ఎక్కువ మమ్మల్ని దగ్గర కూచోబెట్టి ఓ గంటసేపు ప్రైవేటు చెప్పారు.

"సిగ్గులేదూ మీ ఇద్దరూ పెద్దాళ్ళవుతున్నారు. [illegible] స్కూలుకి వెళ్ళే పిల్లాళ్ళలా నటిస్తారే? అని ఇలాఎన్నిసార్లు చెప్పించుకుంటారు?" అని మా నాన్న హూంకరించాడు.

మేము ఎలా ప్రవర్తించాలో, ఎలా ప్రవర్తిస్తున్నామో అన్న మా బంధువులు కనీసం ఇప్పటికి ఓ వెయ్యి సార్లయినా వినివుంటాం. వచ్చినప్పుడు "ఇదిగో పిల్లల్లారా, అల్లరి చేయకండి. ఏమిటీఅల్లరి, అడవిమనుషుల్లా? చూసో లేరూ?" అని ఒకటే పోరేవారు.

పెద్దవాళ్ళ ప్రైవేటు అయింది. ఎవరి పనుల్లో వాళ్ళు వున్నారు. ఇదే అదను అని మా తమ్ముడ్ని 'ఒరేయ్ ఇలారా' అనిపిలిచి "ఇలా లాభంలేదురా. ఓపనిచేద్దాం మనం పెద్దాళ్ళలా ప్రవర్తిద్దాం. కనీసం ఓవారం రోజులపాటు" అన్నా. సరే అంటే సరే అనుకున్నాం.

మరుసటిరోజు ఇల్లంతా నిశ్శబ్దంగావుంది. మా అమ్మమ్మ మేం జబ్బుగా వున్నామని వంటలోకి [illegible] కాల్చిపెట్టింది. [illegible] సమయానికి మేం తిండి పిల్లల్లా తినేశాం అన్నాం ముక్తకంఠంతో.

సాయంత్రం మా అమ్మతో అమ్మమ్మ అంటున్న మాటలు మా చెవికి పడ్డాయి:

"ఏమిటే పిల్లలిలా అయిపోయారు. వీళ్ళకు [illegible] వాపుందంటావా?"

రాత్రి భోజనాల దగ్గర మొదటిసారిగా మేము ఇద్దరం కూర్చుని భోజనాలు చేశాం. కనీసం రోజులా ఒకళ్ళ నొకళ్ళనైనా గిల్లుకోలేదు. మా అమ్మమ్మ మా ఇద్దరికేసి అనుమానంగా చూసింది. నేను మా తమ్ముడ్ని అలాగా ప్రకారం తన్ని పోయాను. ఇంతలో మా ఉద్యానవనం గుర్తుకు వచ్చి పిరమిడ్‌గా పోగుపెట్టి పోటాపోటీ ముగించాం.

"కాలాలంటే కాకేవు ఆడుకోండి" అన్నారు మా నాన్న. ఆయన మాటలలో కొత్తదనంలేదు.

"ఆడుకోడానికి సమయంలేదు" అంటూ మా తమ్ముడు మ్యాపుల పుస్తకాలు తెరిచాడు.

ఇలా మూడురోజులు గడిచాయి. ఈ మూడురోజుల్లోనూ మేం మా ఉద్యానవనాన్ని అతిక్రమించలేదు. అంతే మా డోర్లూ హాయంగా మా అమ్మమ్మ మమ్మల్నిద్దర్నీ డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళింది. డాక్టరు నాలాగా శ్రద్ధగా మమ్మల్ని పరీక్షించాడు. ఏవో విటమిన్ మందులు రాసిచ్చాడు. మమ్మల్ని మ్యూజియం [illegible] (ఆటస్థలాలకు) తీసుకు వెళ్ళమన్నాడు.

"పీకనిమూస్తుంటే పిల్లల్లో జడత్వం వస్తోందేమో అనిపిస్తోంది. పిల్లలిద్దరూ మందకొడిగా వుంటున్నారు. ఇది ఆరోగ్యవంతులైన పిల్లల లక్షణంకాదు" అంది మా అమ్మమ్మ.

సాయంత్రంలో మా నాన్న మా ఇద్దరికీ అందమైన రెండు బొమ్మ కార్లు తెచ్చారు. అవి చూడగానే ఒక్క గెంతు గెంతి మా నాన్న చేతుల్లోంచి లాక్కోవాలనిపించింది. కానీ అంతలో మా 'ఉద్యానవనం' మమ్మల్ని వెనక్కు లాగింది.

'ఇంతకన్నా చేయదలచిన ముఖ్యమైన పనులున్నాయి అమ్మమ్మ కష్టం పడుతోంది నేను వెళ్ళి సహాయం చేస్తాను' అన్నాను పెద్దమనిషిగా.

"నేను బూట్లు అన్నీ పాలిష్ చేస్తాను" అన్నాడు మా తమ్ముడు. "పోనీ మళ్ళీ రాకెట్ ఆటలెందుకు ఆడుకోకూడదు? నేను మీకు రాకెట్లు తయారు చేసి ఇస్తాను" అన్నారు మా నాన్న.

"ఆ! అవన్నీ చిన్నపిల్లల ఆటలు. ఇద్దరూ, చాలిక్కున్నా కూచుని హాయిగా పేపరు చదువుకోవటం మంచిది" అన్నాడు మా తమ్ముడు గంభీరంగా. ఆ క్షణంలో మా తమ్ముడిని చూసి ఎంతో మురిసిపోయాను.

ఇంకేం పాలుపోక మా నాన్న ఏదో గొణుక్కుంటూ ఇంకో గదిలోకి వెళ్ళిపోయారు. మా ఇల్లంతా చీమ చిటుక్కుమంటే వినపడేంత నిశ్శబ్దంగా వుంది. మా నాన్న మా అమ్మతో రహస్యంగా అంటున్న మాటలు వినపడ్డాయి.

"ఏమైపోయింది వీళ్ళిద్దరికీ? వున్నట్లుండి ఇలా మారిపోయారు" అన్న మా నాన్న మాటలు వింటూంటే మాకు ఎంతో జాలి వేసింది.

"కొంపదీసి ఏమైనా జబ్బు చేసిందేమోనండీ, నేను భరించలేను. అసలు డాక్టర్లు సరిగ్గా నిర్ధారణ చేయలేదు" అంది మా అమ్మ ఉద్వేగంతో. 'దానా అంతే' అన్నారు మా నాన్న.

ఈ మాటలు వింటూంటే నాకు ఏడుపు వచ్చింది.

పక్కనేవున్న మా తమ్ముడ్ని గట్టిగా గిల్లేశాను. వాడు తన్నా రక్కాం. నా తల గట్టిగా పట్టుకొని నా చెవిలో [illegible] ఒక్క అరుపు అరిచాడు. నేను వాడ్ని ఒక్కపోటు పొడిచాను. వాడు వెంటనేలేచి అమాంతం భోరున ఏడ్చాడు. మేం ఇద్దరం కింద పొర్లాడుతున్నాం. వున్నట్లుండి నేను ఎందుకో తలపైకెత్తి చూద్దునుకదా మా అమ్మ, మా నాన్న, మా అమ్మమ్మా మా చుట్టూ మూగి ఆశ్చర్యంగా చూస్తున్నారు. వాళ్ళ ముఖాల్లో సంతోషం తొణికిసలాడుతూంది.

వింతలు - విశేషాలు

స్టాంపుల్ని దొంగిలించే పోస్టుమాన్

ఏడు సంవత్సరాల నుండి ఉత్తరాలు బట్వాడా చేయకుండా ఇంటికి పట్టుకు పోతున్న నేరానికి పశ్చిమ జర్మనీలోని క్రియరిలో ఒక పోస్టుమాన్‌ని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో పోస్టుమాన్ తన నేరాన్ని అంగీకరిస్తూ, తాను యిలా చేయడానికి కారణం ఉత్తరాలమీద వుండే అందమైన స్టాంపులేనని వాటిని చూశాక, చిరునామాదార్లకి ఆ ఉత్తరాలు యివ్వబుద్ధికాలేదని, అందుచేత యింటికి పట్టుకుపోతున్నానని చెప్పాడు. ఆ పోస్టుమాన్‌కి ఆరునెలలు జైలుశిక్ష విధించింది.

హారర్ ఎగ్జిబిషన్

భీకరత్వం, భయానక సినిమాల ఫోటోలు స్టిల్స్ ప్రదర్శన యిటీవల పారిస్‌లో ప్రారంభమైంది. ఇంతవరకూ యిది ఎక్కడా ప్రదర్శించబడలేదట. ఈ ఫోటోలన్నీ అతి భయంకర హైడ్రిష్కన్ సినిమాల్లోనివట. బలహీన మనస్కులు సాయంత్రం పూట యీ ఎగ్జిబిషను చూడవద్దని 'ఫిగారో' అన్న పత్రిక హెచ్చరించింది

పోలీసు పని వంది అన్నందుకు....

అమెరికాలోని పిన్‌సినాటి నగరంలో యీ మధ్య ఒక విచిత్రం జరిగింది. ట్రెవర్ స్మిత్ అన్న 19 ఏళ్ళ కుర్రవాడు ఒక పోలీసుని పంది వెధవా అని తిట్టాట్ట. అయినా అలా తిడతావా అని పోలీసు కోర్టు కెక్కాట్ట. దాంతో జడ్జిగారు 100 డాలర్లు జుర్మానా వేసి స్మిత్‌ను శిక్షించిన సమయంలో ఒక గంట గడిపి ఆ జంతువుకి, పోలీసులకు వున్న తేడా గురించి ఒక సాహిత్య వ్యాసం రాస్తాలా? అని అడిగారట

దాంతో కుర్రాడు తికమక పడి, తేలుకు తమకుకొని, గంటే కదా నంది దగ్గర కూచోని వ్యాసం రాస్తానన్నాట్ట. కాని వ్యాసంలో ఏం రాశాడో ఆనక పోలీసులు బయట పెట్టలేదు

— ••• •••

94 పేజీల ప్రేమలేఖ

స్పెయిన్‌లో ఒకరోజు ట్రాఫిక్ పోలీసు డ్యూటీకి చాలా ఆలస్యంగా వచ్చాడట. కారణం ఏమిటి అని పై అధికారులు ప్రశ్నించినప్పుడు డ్యూటీకి బయలుదేర బోతుంటే తన ప్రియురాలినుండి ఉత్తరం వచ్చిందని అది చదువుతూంటే ఆలస్యం అయిందని సమాధానమిచ్చాడు ఇంతకీ ఆవిడ 94 పేజీల ఉత్తరం రాసిందట.

30 ఏళ్ళు ప్రయాణించిన ఉత్తరం

ఓరెగాన్‌లోని పోర్టులాండ్‌లో రాయ్ ఎల్. పనిన్ అన్న 91 ఏళ్ళ వ్యక్తికి యీ మధ్య 3 సెంట్ల స్టాంపుతో ఒక ఉత్తరం వచ్చింది. ఈ ఉత్తరం రాసింది పనిన్ కుమారుడు. ఇదంతా బాగానే వుంది. కాని యీ ఉత్తరం 30 ఏళ్ళ క్రితం రాయబడ్డ వుంది. కాని 30 ఏళ్ళు ప్రయాణం చేసి వచ్చింది అమెరికాలో కూడా ఉత్తరాలు దశాబ్దాల తరబడి ప్రయాణం చేస్తాయన్న మాట.

సేకరణ : వసంత

వైద్య సలహాలు

రోగం ఎలా వస్తుంది?

ఆరోగ్యమునకు భిన్నమైన లక్షణమే రోగలక్షణము. ఆరోగ్యమునకు ధాతుశక్తి వృద్ధియగుటయు రోగమునకు విధి నశించుటయు మన అజ్ఞాన కారణమున ధాతుశక్తి క్షీణించి, వివిధావయవములు తాము తమ పనులు సక్రమముగ చేయుటకు పోవుట శరీరములోని భాగములన్నియు తమతమ పనులు యథావిధిగ నిర్వర్తించలేక పోవుటయే రోగము. ఉన్నతమైన ప్రకృతి మన కొరకే నిర్దేశించిన స్వచ్ఛమైన గాలిని పీల్చకుండుట, శుద్ధమైన జలమును త్రాగకుండుట, సాత్వికాహారమును తినకుండుట, నిద్ర పోకుండుట, కామ తృష్ణ అదుపులో నుంచుకొనలేకపోవుట పాంచిక నైతిక మానసిక ప్రవర్తన అన్నింటిని అతిక్రమించుట చేతనే రోగము కలుగు" నని మహా మహర్షి యన్నారు.

వ్యాధులు శారీరకముగను, మానసికముగను సంభవించును. శారీరకముగ కలుగు వ్యాధులు అహిత విహిత సావీయ లోపము అచే ఆరోగ్య సూత్రములు తిరస్కరించి కృత్రిమ జీవనము గడుపుటచే సంప్రాప్తమగును. మనము గ్రోలిన యాహారము జీర్ణమై రసరూపమున నవధాతువులుగ మారును. అది రసరూపమునకే వివిధావయవములకు అందింపబడును. అట్లు రసరూపము చెందగా మిగిలిన పిప్పి పదార్థము ప్రేవులలో చేరి, మలాశయము ద్వారా

డా॥ బి. ఎస్. చౌదరి

బహిష్కరింపబడును. పిప్పి పదార్థము బహిష్కరింప బడుటకు వీటి సహాయము గూడ దానికుండు. వ్యర్థ పదార్థము (శ్లేష్మము కొంతవరకు అహిత పదార్థములు) బహిష్కరింపబడక పోయినచో అది మలాశయము, పెద్ద ప్రేవులందు నిల్వయుండి ముసుగును, వీటివి మండనము చెందుట యుండును. సామాన్యముగా మనము ఎక్కువైన పదార్థము ఎక్కువ తీసుకొనినచో దాని దుర్వాసన ఎక్కువ కలుగును. (కిమి ముఖ్యముగను గొంతకమో అపై మండనము చెందియున్న పదార్థము పొత్తికడుపు నిండియుండును. దీనినే అన్య పదార్థము అందురు అంటే శరీరమునకు ఉపయోగములేనిది, హాని కలిగించునది. పొత్తికడుపునందు చేరిన అన్య పదార్థము రక్తముతో కలిసి వివిధావయవములకు చేరి వారివారి పనులకు అడ్డంకు కలిగించును ధాతుశక్తి లేమి రోగనిరోధకశక్తి తగ్గుట యున్నచో అది బహిష్కరింప బడుటకు ప్రయత్నము చేయబడును, ఆ ప్రయత్నమేవ్యాధి యనబడును మండనము చెందియున్న రోగ పదార్థము పొత్తికడుపులో సహజశక్తిచే సంఘర్షణ పడి వేడిని పుట్టించును. అదియే మనము జ్వరమను కొనునది అన్యపదార్థ మతలు అధికముగా చేరిన ఆ యవయవమునకు సహజ స్థితిని కోల్పోవును. దానికాధారమగు ఏ భాగ వయవములందు కలుగు వ్యాధులకు వివిధ నామములు నిడుదురు. కాని వ్యాధి మూలము మాత్రం ఒక్కటే (ఆన్యరోగ మూలము) అని గుర్తింతము.

నాగరికత, విలాసవస్తు వ్యామోహముచే వ్యక్తిత్వమును, మానసికతను, నిర్మలమైన ఆనందమునందున అనవసరమైన పదార్థము సేవనము వలన రాజన కాయ హానిముఖము పడిన, కృత్రిమపు అలవాటుచే ఎంచుకొనబడిన పదార్థములు గ్రోలుట చే, కల్తీనిరోధించిన [illegible] చుట్టబేరాలు మరి సంభవించును. మానవుడు స్వచ్ఛమైన పల్లె పరిసర వాతావరణమైన ప్రదేశముపై మోజును పెంచుకొన్నాడు. స్త్రీ జీవనమును తలంచిన భయము కలుగును. అటటి జీవనమునందలి కలుషితమైనది ప్రకృతిలో కాలాను గుణ్యముగ సంచరించు మార్పులేక, మానవుడిచే కృత్రిమముగ చేయబడుతున్నవియవమోగముచే విస్తరించబడిన వివిధాయువుల కారణమున వాతావరణము చిక్కిన కలుషితమైనసహ ఆత్మనుమార్చి పంపినది అందుచేతనే ఏమగు అకారణ వ్యాధులకు గురియగుట జరుగుచున్నది.

మానసిక వికారముచే శరీర వికారం సంభవించును. మనసుకి శరీరానికి పరస్పర సంబంధమున్నది కోపము విచారం దుఃఖము, ఉద్రేకము ఆనందం మున్నగు మానసిక చర్యలు జరిగినప్పుడు ముఖము శరీరమునందు గమనింపదగిన మార్పులు గోచరించును. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములను అరిషడ్వర్గ ప్రభావము చేతనే పెక్కువ్యాధులు జనించుట కాక కారణము గుండెని మానసిక బాధ్యపెత్తటు కలిగిన. వీని ఫలితముగానే క్షయమై తిరియు చున్నవి. క్రమక్రమముగా ఉద్వేగము అధికమై వ్యాధిగా పరిణమించును మానసిక వ్యాధులు మనసునే పీడించక శరీరమును గూడా పీడింపజేయును హిస్టీరియా, ఉన్మాదము మొన్నగునవి మానసిక వ్యాధులు. వీనివలన శరీరము చిక్కిశల్య క్షీణించును.

వ్యాధి యనగా శరీర శోధనకు పరిశీలనా అన్యపదార్థము బహిష్కరించచేయు ఉపకరణము చేయు ప్రయత్నమే యని ముందు తెలిసియుంటిని. శరీరములో స్థితి స్థాపక శక్తి క్షీణించుటకు కారణము రోగ పదార్థము అధికమగుటయే.

కాన రోగమును నివారించుకొనుటకు అన్యపదార్థమును తొలగించు యత్నించ వలయును. రోగ పదార్థమును బహిష్కరించిన క్షీణించిన ధాతుశక్తిని మరల వృద్ధి చేసుకొనవచ్చును. ధాతుశక్తి, రోగ నిరోధకశక్తి తగ్గిపోయిన్న శరీరమునకు యే వ్యాధియు సంక్రమించదనియు, అంటు రోగములె వచ్చుటకు శరీరమున ప్రవేశించిన జాతనీయ ప్రయోగాత్మకముగ నిరూపింపబడినది. అందుచే వ్యాధి లక్షణములకు మన కృత్రిమ జీవన విధానమే కారణమని చెప్పవచ్చు.

[మార్గదర్శి సౌజన్యంతో]

(8వ కాలం తిరువాయి)

దించిన సమస్యలు అభివృద్ధికి సంబంధించిన సమస్యలు సారూప్యమని, మొగతా అభివృద్ధి కృషిలో వాటిని విడదీసి చూడరాదని తీర్మానాల్లో ఒక ఉత్కృష్ట అవగాహన ఉద్భవించింది. సమగ్ర అభివృద్ధిలో మహిళల ఆర్థిక, సామాజిక న్యాయం సమస్యను విడదీయరాదని వాటిమధ్య పరస్పర సంబంధం వున్నదని ప్రతినిధులు గుర్తించారు. మొత్తం మానవ జాతి పురోగతితోపాటు ముందుకు పోవాలంటే ఈనాడు ఏ దేశంలోనూ మహిళల సమస్యను విస్మరింపరాదు.

మహిళల స్థితిగతులపై ప్రపంచమంతటా తీవ్ర శ్రద్ధాసక్తులతో చూడవలసిన తక్షణ కర్తవ్యం అంతర్జాతీయ మహిళా సంవత్సరం దారితీసింది.

అంతర్జాతీయ మహిళాసంవత్సరం నిర్ణయించిన ముఖ్యమైన కర్తవ్యం ఇదే. చిరకాలం మౌనంగా అనుభవిస్తున్న అన్యాయాలను కళ్ళారా వింటా ప్రశ్నించడం ఎలుగెత్తింది ఇది కూడా అంతర్జాతీయ ఈ మహిళా సంవత్సరం ఫలితమే అపోహలను నిర్దాక్షిణ్యంగా విమర్శకు గురిచేయడం జరిగింది. ప్రపంచ భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో పురుషులతో పాటు తాము కూడా కర్తవ్య నిర్వహణలో పాల్గొనాలన్న ఆత్మవిశ్వాసాన్ని ఈ సమావేశం సంపూర్ణంగా స్త్రీలలో కలిగించడం జరిగింది.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం ఆశయాలు మహిళల లక్ష్యాలు మాత్రమే పరిమితమైనవి కావు, ఇవి మొత్తం ప్రపంచ సమాజానికి చెందిన లక్ష్యాలు. ఈ లక్ష్యాల సాధన వల్ల ఒనగూడే ఫలితాలు స్త్రీలకు మాత్రమే కాక పురుషులు కూడా చెందుతాయని సమావేశం స్పష్టీకరించింది.

సమావేశం రూపొందించిన విధాన నిపాదనలను తమ ప్రభుత్వం ఆచరణ యుక్తం చేయడానికి, జాతీయ ప్రణాళికల ప్రాతిపదికలో నిర్దేశించిన కర్తవ్యాలను అమలుపరచడానికి తమ తమ ప్రభుత్వాలు కృషిచేసేలా చూడాలన్న బాధ్యతను స్వీకరిస్తూ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు స్వదేశం బయలుదేరారు. ఈ మెక్సికో సిటీలో జరిగిన అంతర్జాతీయ సమావేశం యావత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేయగలిగింది. అక్కడ తీసుకున్న అన్ని నిర్ణయాల అమలుకు తీవ్ర కృషి చేయాల్సిన గురుతర బాధ్యతను ప్రతినిధులందరూ విజ్ఞులే.

ఈ ప్రశాంతమైన చారిత్రక కర్తవ్య నిర్వహణలో భారత మహిళలు సైతం ఏమాత్రం వెనుకబడరు.

మన ప్రభుత్వంచే కార్యాచరణ ప్రణాళిక అమలుచేయడానికి అవసరమైన ప్రజాసామ్యాన్ని, ప్రజాతోడ్పాటును సమీకరించడంలో మహిళా సంఘాలు ప్రాముఖ్యమైన పాత్ర నిర్వహించవలసి వుంది. ఎన్నో ఆటంకాలలో బెర్లిన్‌లో జరగబోయే ప్రపంచ మహిళా సమావేశానికి జరిపే సన్నాహ కార్యక్రమాలు మన ఆందోళనను ఉధృతం చేయడానికి మరింత సదవకాశాన్ని కల్పిస్తాయి.

వైజ్ఞానిక సమాచారం

ప్రకృతి రక్షణ ప్రవీణులు

ప్రకృతి రక్షణ గురించి సోవియట్ దేశంలో ఎంతో శ్రద్ధ చూపబడుతోంది దీనికై కృషిచేసే ప్రవీణులను, అనేక సంస్థలు దేశంలో శిక్షణ నిస్తున్నాయి. ఈ సంస్థలలో ఒకటి, కజాన్ ప్రభుత్వ విశ్వవిద్యాలయం. ఈ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక ప్రకృతి పరిరక్షణ విభాగం వుంది. ఈ విభాగ పట్టభద్రులు ప్రకృతి పరిరక్షణకు ప్రణాళికలు రూపకల్పన చేయడంలోనూ, వాటిని నిర్వహించడంలోనూ, ప్రకృతి సహజ వనరులను అధ్యయనం చేయడంలో పాల్గొంటారు. వీరు సోవియట్ దేశంలో రక్షిత అరణ్యాలలోనూ, జాతీయ వనాలలోనూ పై జ్ఞానం ప్రయోగాలు చేస్తుంటారు.



కర్తవ్యాలు

(3వ పేజీ తిరువాయి

ప్రపంచానికి సంబంధించినంత వరకు చేసే పోరాటాలకూ. శాంతి, ప్రజాస్వామ్యం, ఆర్థిక పురోగతి సాధించుకోవడం ప్రపంచ వ్యాపితంగా జరిగే పోరాటంలో భాగం అందువల్ల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ నాయకత్వాన సోషలిస్టు దేశాలు, ప్రపంచ వ్యాపితంగా వర్ధమాన దేశాలలోని ప్రగతిశీల ప్రభుత్వాలు, ప్రపంచ వ్యాపితంగా వున్న ప్రపంచ శాంతి ఉద్యమాలు, ప్రజాతంత్ర సంస్థలు రాజకీయాధికారం హస్తగతం చేసుకోవడానికి అభివృద్ధి నిరోధకులు చేసిన కుట్రలను భగ్నం చేసేందుకు వీలుగా ప్రధాని, పాలకపార్టీ అయిన కాంగ్రెసు తీసుకొన్న శక్తివంతమైన చర్యలను నిర్ద్వంద్వంగా బలపరుస్తున్నాయి. సామ్రాజ్యవాదం ఏ మాత్రం జాప్యం చేయలేదు.

భారతదేశంలోని అభివృద్ధి నిరోధకులను బలపరుస్తున్న సామ్రాజ్యవాద దేశాలు, వారి సంస్థలు ఇది పూర్తి వ్యతిరేకమైన సమయం.

ప్రపంచ సామ్రాజ్యవాదం నేడు తీవ్రమైన సంక్షోభంలోను, పెట్టుబడిదారీ దేశాలలో కొట్టుమిట్టాడుతున్నది. అక్కడ ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయి. ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు దిగజారిపోతున్నాయి.

కాని సోవియట్ యూనియన్ నాయకత్వాన సోషలిస్టు ప్రపంచం, ప్రజాస్వామ్యం, శాంతి ఉద్యమాలు నిర్విరామంగా ముందుకు సాగిపోతున్నాయి ఇది మన దేశంలోని ప్రజాతంత్ర శక్తుల గొప్ప బలాన్ని ఇస్తుంది.

మన పార్టీ రూపొందించిన కర్తవ్యం ముందున్నది. మన దేశంలో గత ఆరు సంవత్సరాలుగా ఏర్పడిన సంక్షోభంలో మనం ఎదుర్కొంటున్న మన బాధ్యతలను నెరవేర్చుకుంటూ వస్తున్నాం అభివృద్ధి నిరోధకుల కుట్రలపై దిగాల్ని అప్రమత్తంగా వుండాలి, కాంగ్రెసు, ఇతర ప్రజాతంత్ర శక్తులతోపాటు పోరాటంలో చొరవ తీసుకొన్నది మన పార్టీయే, మన దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభ సమయంలో 500000 మంది సభ్యులతో మన పార్టీ ఇక బాటపై నిలిచింది అభివృద్ధి నిరోధక మీకట శక్తులను చిత్తుగా ఓడించడానికి కాంగ్రెస్ యితర ప్రజాతంత్ర శక్తులతో ఐక్యం కావాలి.

తక్షణ కర్తవ్యం

(8వ పేజీ తిరువాయి)

సోవియట్ యూనియన్ ఒకవైపు "సామాన్యమైన" ప్రపంచ నిరాయుధీకరణ మంత్రాలను ఉచ్చరిస్తూనే మరోవైపు ఆయుధ పోటీకి, ప్రపంచంపై పెత్తనానికి పూనుకుంటున్నదని అమెరికా పూరిత చైనా ఆరోపించారు.

సోవియట్ ప్రతినిధి ఈ తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

సామరస్యం, నిరాయుధీకరణలపై సమావేశం తీర్మానాన్ని ఆమోదించడంతో "అనవసరమైన" రాజకీయకరణ అనే ఆరోపణ తిరస్కరించబడినట్లయింది.

ప్రపంచ నిరాయుధీకరణకు ప్రపంచ శాంతికి అనుకూలంగా సోవియట్ యూనియన్ నిర్వహించిన ప్రచారం సఫలమైంది. ప్రతినిధులు ప్రస్తావించాలని ఈ ఆశాన్ని నివేదికలో చేర్చాలని ఇండియా ప్రతినిధి చేసిన సవరణ ప్రతిపాదనను కూడా సమావేశం ఆమోదించింది.

చిలీలో మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న సైనిక నియంతలను ఖండిస్తూ ప్రతిపాదించిన తీర్మానం సమావేశంలో కూడా చైనా తోబుట్టువుల మినహా ప్రతినిధివర్గాలు తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. చైనా ప్రతినిధివర్గం ఒక్కటే చిలీ సైనిక పాలకులను సమర్థించింది.

తీవ్రమైన వాదోపవాదాలతో తర్వాత జరిగిన ఈ సంవాదాల్లోనే. అయితే ఈ తర్వాత సంవత్సరంగా కొన్ని దాడులకోసమో తీవ్రమైన వాగ్వివాదాలు జరిగినట్లు భారత పత్రికల్లో వార్తలు వచ్చాయని నేను వింటున్నా. సమావేశం సాధించిన ఫలితాలను తిరస్కరించి 148 దేశాల ప్రతినిధి వర్గాలమధ్య విస్తృత సదవగాహనను ఈ సమావేశం ప్రోత్సహించిన విషయాన్ని అంగీకరించకుండా తిరస్కరించేవారు చేసే నిందలు తప్ప ఎందుకో జాప్యం లేదు.

ఇజ్రాయిల్ ప్రతినిధివర్గ నాయకురాలు రిలిటిన్ ప్రసంగాన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రతినిధివర్గాలు బహిష్కరించాయి. అంతకు మించి వెళ్ళలేదు.

అక్కడ ఎలాంటి అవాంఛనీయ సన్నివేశాలు జరగలేదు. అరబ్ ప్రజల భావాలు — సేద్యాన్ని కాముకి ప్రజల స్వాతంత్ర్య వ్యతిరేక భావ వ్యక్తీకరణ అంతే అంతకు మించిన అవాంఛనీయ సన్నివేశాలేమీలేవు.

అయితే ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే మెక్సికో సిటీలో పూర్తి హింసాపూరితమైన ప్రదర్శనలు, దాడులు జరిగినమాట వాస్తవం.

ట్రిబ్యూన్ అనే అనధికార సంస్థ అంతర్జాతీయ సమావేశంలో ఆ రకం పనులు జరిగాయి.

ప్రపంచ ప్రాంతాల ప్రతినిధివర్గంలో తప్పని సరిగా పాలసిద సలసిన ఆందోళన ఏమాత్రం లెక్కచెయ్యకుండా "ట్రిబ్యూన్" సమావేశంలో ప్రతినిధులు అతిశయించిన ఉత్సాహంతో ఒక్కొక్క తీరు కృతియింది ప్రదర్శించారు.

"ట్రిబ్యూన్" చర్చల్లో అనధికార ప్రతినిధులు, వ్యక్తులుగ ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చలను భగ్నం చేయడానికి కూడా ఎన్నో యత్నాలు జరిగాయి. అయితే వివిధ సిద్ధాంతాలకూ, అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధుల మధ్య ఒక ఉమ్మడి అవగాహనను స్పష్టంతరం జరిగిందని ఆ మేరకు ఆ చర్చలు ఫలప్రదమైనాయని మేము నమ్మాం.

148 దేశాల ప్రతినిధుల మధ్య అతి ప్రాముఖ్యమైనది, అనుభవాల మార్పిడికి మెక్సికో సమావేశం గొప్ప అవకాశాలు కల్పించిందని చెప్పొచ్చు. మహిళల హోదా కు సంబంధించి మాత్రమేకాక, జాతీయ స్వాతంత్ర్యం, అభివృద్ధి, శాంతి వగైరా సమస్యలకు సంబంధించి వివిధ దేశాలమధ్య పరస్పర అవగాహనను పాదించడానికి కూడా, ఆ సమావేశం విస్తృతావకాశాలు సృష్టించిందని చెప్ప వచ్చు.

సమగ్ర అభివృద్ధిలో భాగంగానే

నా స్థానానికి మహిళల హోదాను పంకం

(మిగతా 4వ కాలంలో)


PETER SCOT
Peter Scot
MALT
Whisky
75° PROOF
PRIDE OF INDIA
KHODAY DISTILLERIES PRIVATE LIMITED
DISTILLERS • BREWERS • MALTSTERS
BANGALORE

Our Pride.

Your Pleasure!

Peter Scot Whisky. Easily the best in the house, anywhere Blended with infinite care The flavour of this superb whisky is inimitable The House of Khodays are proud of this whisky, because it's the finest available in the country. Share the pleasure. It is your privilege.

A quality product from:
The House of
Khodays
Estd: 1894

Manufactured by:
KHODAY DISTILLERIES PVT. LTD.
Bangalore



20వ వార్షికోత్సవం జరుపుకున్న బాలల ఫిలిం స్టూడియో

ఉజ్బెకిస్తాన్‌లో పనిచేస్తున్న బాలల ఔత్సాహిక ఫిలిం స్టూడియో ఇటీవలనే 20వ వార్షికోత్సవం జరుపుకుంది. ఆ స్టూడియోలో యువ కెమెరామెన్ రూపొందించిన చలనచిత్రాలు, ఆ రిపబ్లిక్‌లోనూ దేశం మొత్తం మీద జరిగిన అనేక చిత్రోత్సవాలలో అనేకసార్లు బహుమతులను యోగ్యతా పత్రాలను పొందాయి.

ఆ స్టూడియో పేరు కొకంది స్టూడియో. ఇందులో ఇదివరకు పనిచేసిన చాలా మంది బాలలు ఇప్పుడు మధ్యఆసియాలోని ఇతర ఫిలిం స్టూడియోలలో పనిచేస్తున్నారు. దేశంలోని చాలా ఇతర నగరాలలో కూడా బాలల ఫిలిం స్టూడియోలు నిర్మించబడ్డాయి. పెద్దలైన బోధకులు వారికి ఎంతో సహాయపడుతున్నారు. ఈ బాలల ఫిలింస్టూడియోలకూ క్లబ్బులకూ అయ్యే ఖర్చులూ వాటికి కావలసిన పరికరాలను కొనడానికయ్యే ఖర్చులూ అన్నీ ట్రేడ్ యూనియన్లు భరిస్తున్నాయి.

కొరాడకు సన్మానం

ఏలూరు, జూలై 21

ప్రముఖ కళాకారుడు శ్రీ కొరాడ నరసింహారావు నాట్యకళకు ముఖ్యంగా కూచిపూడి నృత్యంలో సాధించిన సిద్ధత్వం, దాని వ్యాప్తికి చేసిన కృషిని పురస్కరించుకుని తెలుగు దర్బారు నిన్న ఇక్కడ సన్మానం చేసింది. సన్మానసభకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ యస్. మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు.

సంస్కృత పండితులు శ్రీ కె. ప్రభాకర శ్రీకృష్ణ భగవాన్, శ్రీ కొరాడ అవిరళమైన ప్రతిభా విశేషాలను గురించి చెప్పారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ కొరాడ బదులు చెప్పారు.

శ్రీ [illegible] వెంకట్. దర్బార్ [illegible] కొద్ది కాలమైనా [illegible] సాహిత్యకళలను, కళాకారులను సన్మానించడమేగాక బీద స్థితిలో పడిన కళాకారులకు ఆర్థిక సహాయం కూడా చెయ్యాలని తెలుగు దర్బారు తలపెట్టిందని చెప్పారు.

అనంతరం తెనాలి శ్రీ నటరాజ నాటక మండలివారు చింతామణి నాటకాన్ని ప్రదర్శించారు.

'కోరస్'కు రజతపతకం

ఇటీవల మాస్కోలో జరిగిన 9వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో మృణాల్‌సేన్ నిర్మించిన 'కోరస్'కు రజతపతకం లభించినట్లు పశ్చిమబెంగాల్ సమాచారశాఖ మంత్రి శ్రీ సుబ్రతో ముఖర్జీ కలకత్తాలో తెలియచేశారు. చిత్రోత్సవాల్లో పాల్గొన్న భారత ప్రతినిధివర్గానికి శ్రీ ముఖర్జీ నాయకులుగా వ్యవహరించారు.

“షైదీపెళ్ళి” చిత్రంలో యం. జి. రామచంద్రన్, జయలలిత




రోడ్డు వినియోగదారులకు వినతి!
అమాయక ప్రాణాలను కాపాడండి!!
కాపలాదారు
లేని
లెవెల్
క్రాసింగువద్ద
ఆగి
ఇరు వైపులా
పరికించి చూసిన
తరువాతనే
రైలుమార్గం దాటండి!
ఆగ్నేయ రైల్వే

“ముత్యాల ముగ్గు” చిత్రంలో నాయిక సంగీత

చిత్ర సమీక్ష

“ముత్యాల ముగ్గు”

పుత్తడి బొమ్మ లాంటి పెళ్ళికూతురు విడియపడుతూ "సిద్ధా" వాకిటిలో ప్రవేశించింది. ఆ ఇంటికి కొత్త వెలుగులు మెరిశాయి. [illegible] నాగరి అంతరంగాన రంగవల్లులు పూచాయి. ఆ పల్లెటూరి పిల్ల [illegible], ఆ [illegible] అమాయక చూపులు, ఆ పాదాల పారాణి [illegible] మనసులను రాగాలు పులిమివేశాయి. పెద్దింటి ముంగిట ఆమె వేసిన ముగ్గులు ముత్యాలైనాయి.

ఆమె భర్తను, వారి ఆస్తిని తమదిగా చేయదలచిన వారు ఆ సంసారాన్ని భగ్నం చేయబోయారు. మరొకరికి అపకారం చేయటం మినహా మరొకటి తెలియని ఓ పెద్దమనిషి కుట్రలతో ఒప్పందం చేసుకున్నారు. భార్య ప్రాతివత్యాన్ని అనుమానించేలా [illegible] స్వభావాన్ని అవకాశంగా చేసుకొని పావులను కదిపారు. మొగం [illegible] ముత్యాలు చెదిరిపోయాయి. అభిమానంగల అమాయకురాలు తన వారింటికి చేరటానికి కూడా మొహం చెల్లక ఓపోకుండా [illegible]. తన సిడ్డలకు(?) తల్లి అమాయకత్వాన్ని పునికి పుచ్చుకున్న పాప, [illegible] నేస్తాలుగా, [illegible] చెంత చేరారు. మొగలి పూలగాలితో ఇంటి ముందటి ముగ్గుపై ముత్యాల వాన కురిసింది.

కథ పాతదే కాని కథనం కొత్తది. [illegible] దర్శకుడు బాపు హృదయానికి [illegible]. [illegible] చేయి కలిపింది ముళ్ళపూడి, మహదేవన్. కొత్తగా చేరింది కెమెరామెన్ ఇషాన్ ఆర్య. ఇందుకే శ్రీ రాఘవేంద్ర చిత్రవారి తరంగం 'ముత్యాల ముగ్గు' [illegible] చిత్రాలలో నిల్పింది. [illegible] చిత్రాలకోరే వారికి పూర్తి సంతృప్తిని కలిగిస్తుంది.

ముళ్ళపూడి మాటలు ఓ కొత్త [illegible] అన్ని [illegible]. సి. నా. రె., ఆరుద్ర, గోపి(?) [illegible] సాహిత్యానికి మహాదేవన్ సంగీతం [illegible] కల్పించారు. [illegible] వెన్నెలలో, [illegible] పాడుకోవచ్చు. [illegible] మీటుతాడు.

మొదటిసారి సంగీత [illegible] అమాయకత్వం, [illegible] అందంగా చూసి సంస్కారం హీరోయిన [illegible] ఉండే చేతిపోయింది. మంచి పర్సనాలిటీ, మంచి కంఠంగల నూతననటుడు శ్రీధర్ ఏమాత్రం బెరుకుతనం లేకుండా పాత్రానుగుణంగా నటించాడు. పాత్ర కావలసిన రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య. సాక్షి రంగారావులకు నమోముఖ [illegible] పాత్రలను [illegible] ఒప్పించడం అసాధారణం కాదు. అయినా రావుగోపాలరావు పాత్ర ప్రేక్షకులను అంత త్వరగా మరవనీయదు.

ఇంకా కాంతారావు, సాక్షి రంగారావు, అత్తిలి జనార్దనరావు, ముక్కామల, పూర్ణిమ ప్రభృతులు నటించారు.

నాయికానాయక పాత్రలకు కొత్తవారిని, పాత్రధారులకు మేకప్ లేకుండా అందమైనా అతిదైన రంగులతో నిర్మించడం సాధారణ విషయం కాదు. ఈ చిత్ర నిర్మాత ఎమ్మెస్ [illegible]. అన్నపూర్ణా ఫిలింస్ వారు విడుదల చేశారు.

—నళిని

'సోగ్గాడు' లో జయచిత్ర

ప్రతిజ్ఞ

ఆగస్టు 1 విడుదల

హేమమాలిని, ధర్మేంద్ర, అజిత్, అభి భట్టాచార్య, జగదీప్, కెష్టోముఖర్జీ, [illegible] నరేంద్రనాథ్, [illegible] జానీవాకర్, ప్రదీప్ కుమార్ [illegible] దులాల్ గుహ దర్శకత్వంలో [illegible] ఫిలింస్ [illegible] నిర్మించిన హిందీ చిత్రం

శ్రీ తిరుమలా ఎంటర్ ప్రైజెస్ ద్వారా ఆగస్టు 1న ఆంధ్రలో విడుదల.

“పుణ్యంకొద్ది పురుషుడు”లో జయంతి

ప్రేమ్ కహానీ

జ్ఞాపకాలు వెళ్తుంటే [illegible] కలుస్తాం [illegible] ఎవ్వరికీ చిక్కని దూరాల్లోకి పోదాం రా! ఆ తీరాల్లో మునిగిపోదాం రా!

అలాగే బతుకంతా పాడుకుందాం మను అన్నారు వాళ్ళు. పుష్కిన్ ప్రేమగీతాల్ని మించిన రంగుల సంగీతాల విన్నారు.

కానీ ఇంతలో జాతీయ ఉద్యమం ఉప్పెనలా వచ్చింది. [illegible] మార్గాన్ని ఎన్నుకున్నాడు రాజేష్. కామిని కళ్ళముందు కటిక చీకట్లు [illegible] పెళ్ళి చేసుకోవాల్సి వచ్చింది. వెంటాడే స్వాతంత్ర్య [illegible] వెంట రాజేష్ వచ్చాడు మళ్ళీ. అటు విప్లవకారుడైన ప్రేమికుడు ఇటు పోలీసు ఆఫీసరైన భర్త. కామిని కన్నీటి ఆరాటం అంతరాంతరాల్లో అంతులేని సంఘర్షణ.

భార్యగా, ప్రియురాలిగా, ప్రేమికురాలిగా [illegible] వెలుగునీడల్ని [illegible] చూపింది. ప్రతిక్షణం [illegible] పోటీ పడ్డాయి.

[illegible] పఠాన్ పాత్రలో వినోద్‌ఖన్నా మొదటి ఆరంభం కలిగించినా మెలోడ్రామాలో మళ్ళీ గొప్పగా [illegible].

అయితే జానా, పక్కన ఎవరిదో పాత పాట. గదిలో రాజేష్ ముంతాజ్ ఉన్న [illegible] సినిమాకి హైలైట్. మొదట నుండి రాజేష్ పాడే గీతం, 'అనే కహా' అనే వినోద్ హమ్మింగ్ చిత్రానికి [illegible] తెచ్చాయి. క్విట్ ఇండియా ఉద్యమం, నాటి పరిస్థితి గురించి తెర మీద ఇంకా కొన్ని సీన్లు కలిపిస్తే ఎంత బాగుండునని పిస్తుంది.

హిట్ సాంగ్. "ఏక్ ఉదాసా హోతీ హై" "ముఝె పార్ కరూంగా తేరీ యాద్ ఆయీ" పాటల్ లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ప్రత్యేకతని చాటిస్తాయి.

—చాందినీ

'పెద్దింటికోడలు' చిత్రంలో ప్రసాద్ బాబు

'ఇద్దరూ—ఇద్దరే'లో శోభన్‌బాబు, కృష్ణంరాజు.

‘ఇద్దరూ – ఇద్దరే’

వల్లి ఇంటర్నేషనల్ పతాకం క్రింద ఫొటోగ్రఫీ డైరెక్టర్ శ్రీ ఎమ్. వెంకటరత్నం, శ్రీ ఎస్. ముత్యాల్‌తో కలిసి నిర్మిస్తున్న "ఇద్దరూ-ఇద్దరే" చిత్ర నిర్మాణం దాదాపు పూర్తయింది.

చిత్రనిర్మాణం హైదరాబాద్‌లో ముగుస్తున్న సందర్భంగా గత ఆదివారం (20వ తేదీ) నాడు సారథి స్టూడియో లాన్స్‌లో తేనీటివిందు ఏర్పాటుచేసి పత్రికా ప్రతినిధుల్ని ఆహ్వానించారు. ఈ చిత్రంలో పాల్గొంటున్న నటులు శోభన్‌బాబు, కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి. మాస్టర్ రాము, మంజుల, చంద్రకళ, నిర్మల, విజయలక్ష్మి, దర్శకులు వి. మధుసూదనరావు, నిర్మాతలు ఎమ్. వెంకటరత్నం, ఎస్. ముత్యం, లక్ష్మీ ఫిలింస్ అధిపతి హరికృష్ణ, సాంకేతిక నిపుణులు తేనీటి విందుకు హాజరైనారు.

శ్రీ మధుసూదనరావు ప్రసంగిస్తూ చిత్రంలోని అన్ని పాటల్లో [illegible] చిత్రీకరణ పూర్తయిందని. మిగతా రెండు పాటల చిత్రీకరణతో చిత్ర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు.

ఇది సాంకేతిక నిపుణులు నిర్మిస్తున్న చిత్రమని, కథకు హైదరాబాదు వాతావరణం అవసరమయినందున ఇక్కడే చిత్రాన్ని నిర్మించామని వివరించారు.

జూలై 28వ తేదీవరకు ఇక్కడ అవుట్‌డోర్ షూటింగు జరుగుతుంది. ఇంకా రెండు రోజుల ఇన్‌డోర్ షూటింగ్ ఉంటుంది. కాని సారథిస్టూడియోస్ ఫ్లోర్‌లో [illegible] మద్రాసులో తీయడమా, లేక అవుట్‌డోర్‌గా మార్చడమా అన్న విషయాన్ని ఆలోచిస్తున్నామని శ్రీ మధుసూదనరావు చెప్పారు.

చిత్రంలోని ఆహ్లాదకరమైన ఒక పాటను యీ సందర్భంగా వినిపించారు.

ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఇంకా పద్మనాభం, త్యాగరాజు, సాక్షి రంగారావు, అనంత్ మోహన్, కె. కె. శర్మ, సత్తిబాబు, [illegible] గణం అతిథినటులుగా రావు గోపాలరావు, బి. వరలక్ష్మి నటిస్తున్నారు.

సంగీతం చక్రవర్తి. మాటలు సత్యానంద్, పాటలు ఆత్రేయ, ఆరుద్ర, సి. నారె, దాశరథి, కె. ఎస్. కృష్ణారావు, ఎడిటింగ్ [illegible], రిలీజ్ లక్ష్మీ ఫిలింస్.



మదనపల్లిలో జూన్ 13 నుండి 15 వరకు జరిగిన నృత్య, నాటక, ఏకపాత్రాభినయ పోటీలలో శ్రీ నటరాజ కళానికేతన్ (ప్రొద్దుటూరు) సభ్యుడు శ్రీ యం. వసంత రెడ్డి ('మయసభ' దుర్యోధన ఏకపాత్రాభినయములో) ఉత్తమనటుడుగా ఎన్నికైనారు.

'అమ్మ-నాన్న' లో కృష్ణంరాజు, ప్రభ

నిజంగా నన్ను ప్రేమిస్తే నీ
నీ విషాదాల ఉషారాల వందించు

మోహన్ లేడు, మోహన్ పాట ఉంది

జూలై, 24

బొంబాయి [illegible] రోజున మధ్యనుంచి [illegible] ఒక చిన్న వార్త "సంగీత దర్శకుడు మదన్ మోహన్ [illegible] మరణించాడు.

"ఆకాశంలో వెలుగు [illegible] ఓ అమర నాదం ఆగిపోయింది. [illegible] వెలుగు వెన్నెలలు చిమ్మిన ఓ తార రాలిపోయింది. ఈ సితార తీగ తెగిపోయింది. రాళ్ళను కరిగించి [illegible] కరిగించి గొంతు [illegible] ఓ గుండె నినాదం మూగవోయింది. "మోహన్ మరణించాడు."

[illegible] రేడియో [illegible] రాత్రి [illegible] ఆ వార్త [illegible]. ఇదిగో మోహన్ పాట [illegible], ఈ పాటల అర్థం చెప్పవు. అవును మళ్ళీ అదే పాట.

"నిజంగా నన్ను ప్రేమిస్తే
నీ విషాదాల
ఉషారాలనందించు
నిజంగా నన్ను ప్రేమిస్తే
నీ కళ్ళ నీళ్ళ
కిషారు వందించు"

కొన్ని అందమైన జ్ఞాపకాలు గుండెల్లో వేణువులు ఊదుతున్నప్పుడు గొంతెత్తి ఆ జ్ఞాపకాలు గుండెల్ని పిండేస్తున్నట్లు గీతాలు పుట్టే ప్రతి అమరాం మధ్యలోనే [illegible] కావున్నందనుకోవడం భ్రమ. మోహన్ పాట అంతరాన్ని అర్థం చేస్తుంది.

పదేళ్ళ వయసు నుండి సంగీత ధ్యాసతో పెనవేసుకున్న కళాకారుడు. [illegible] ఇండియన్ హార్ట్‌బీట్‌గా ఉన్నా [illegible] కళను [illegible] చెయ్యకుండా [illegible] గౌరవం చూపాడు. మనదికాని [illegible] ఎక్కడిదో పల్లవి ముక్కలకి ముక్కలు [illegible] అనుకరించడానికి [illegible] ఇష్టపడలేదు. "హమ్‌దోనో" "[illegible]" "దస్తక్" "హకీకత్" ఇలా చెప్పాలంటే ఎన్నో చిత్రాలు. లక్షలాది ప్రజల [illegible], గుండెల్లో [illegible] ప్రతిధ్వనులు. అవే అవే ధ్వనుల ప్రకంపనలు:

మేరీ యాద్ మే
న ఆసూ బహానా
న జీకో జలానా
ముఝే భూల్ జానా

కాని మోహన్ జ్ఞాపకాన్ని మరవలేం. మోహన్ ఇచ్చిన అపురూపమైన కమ్మని ముత్యాల పదులు పారవేసుకోలేం. "[illegible] ఓ కహీ [illegible] హై" అని పాడేది ఇప్పుడు మనమే.

మోహన్ రాగం ఇక వినబడదు. మోహన్ పాట ఎప్పటికి వినబడుతుంది. ఈ అపూర్వం అనంతంగా వినబడుతుంది. [illegible]



'జేబుదొంగ' లో శోభన్‌బాబు, రాజబాబు.

“[illegible]” చిత్రంలో రాకేష్‌రోషన్, రీనారాయ్

మదనపల్లిలో 1110 బస్తాల ఎరువుల పట్టివేత

హైదరాబాదు, జూలై 26

చిత్తూరుజిల్లా మదనపల్లిలో ఒక ఎరువుల కంపెనీ గోడవున్ పై యీనెల 14 న తేదీన విజిలెన్సు అధికారులు దాడిచేసి లక్ష 11 వేల విలువగల 1110 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.

చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి ఆ కంపెనీపై మదనపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

ఈనెల 15 న చిత్తూరుజిల్లా రాయల్ పేటలోని శ్రీ గంగిశెట్టి హోటలుపై విజిలెన్సు అధికారులు దాడిచేసి 43 క్వింటాళ్ళ మూకలను స్వాధీనం చేసుకున్నారు.

కదిరి వద్ద సిమెంటు స్వాధీనం

ఈనెల 19 న కదిరి విజిలెన్సు అధికారులు కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీ అశ్వత్థయ్య ఇంటిపై దాడిచేసి 144 బస్తాల సిమెంటును స్వాధీనం చేసుకున్నారు.

లైసెన్సు లేకుండా సిమెంట్ అమ్ముతున్నందుకు ఆయనపై కేసు నమోదు చేశారు.

ఒంగోలులో త్వరలో బాలభవన్

ఒంగోలు, జూలై 23

ఒంగోలులో స్థానిక మహిళామండలి వారు త్వరలో ఒక బాలభవన్‌ను ప్రారంభిస్తారు.

ఇందుకుగాను భవన నిర్మాణానికి తగినంత స్థలాన్ని కేటాయించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ స్వామినాథన్ నేడు తెలిపారు.

ఒంగోలులో అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

మహిళల సహకార సంఘం ఒకటి ఏర్పడిందని, ఈ సంఘం సహకార ప్రింటింగ్ ప్రెస్‌ను నిర్వహిస్తుందని యిందులో మహిళలకే ఉపాధి కల్పించబడుతుందని కలెక్టర్ చెప్పారు.

జిల్లాస్థాయిలో జరిగిన ఉత్సవాలను కోస్తా ఆంధ్రప్రాంత అభివృద్ధి బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి జయప్రద ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలకు విద్యాబోధన చేయవలసిందిగా ఆమె విద్యావంతులయిన మహిళలను కోరారు.

సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పి. వెంకయ్య అధ్యక్షత వహించారు.

మహిళామండలి కార్యదర్శి డాక్టరు తిల్లిమండారం తొలుత స్వాగతం పలికారు.

ఒంగోలు మహిళా కళాశాలను ప్రారంభించవలసిందిగా ఎ. యస్. ఆర్. శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. రామచంద్రరావు కోరారు.

శ్రీ స్వరాజ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన చేతివృత్తుల ప్రదర్శనను ఎ. విష్ణుప్రియ ప్రారంభించారు.

తరువాత మహిళల విముక్తి ఉద్యమంలో భారతమహిళల పాత్ర అనే అంశంపై గోష్ఠి జరిగింది.

జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి డి. జె. జగన్నాథరాజు, వరలక్ష్మి ప్రభృతులు గోష్ఠిలో ప్రసంగించారు.

సాయంత్రం సాంస్కృతిక పోటీలు జరిగాయి.

జూదమాడినందుకు జరిమానా

ఏలూరు, జూలై 26

ఉభయ గోదావరి జిల్లా పరిషత్ అవరణలో గెస్టుహౌస్‌కు వెనుకవున్న భవనంలో చాలకాలంగా ముమ్మరంగా సాగుతున్న జూదాన్ని, జూదరులను స్థానిక పోలీసులు పట్టి దాడిచేసి, నగదును, జూదపు పరికరాలను స్వాధీనపరచుకుని 10 మందిని అరెస్టుచేసి కేసు పెట్టారు.

మేజిస్ట్రేటు కేసు విచారణ జరిపి ఒక్కొక్కరికి రు. 10 లు జరిమానా విధించారు.

డిటెన్ చేసినందుకు కోర్టుకెక్కిన విద్యార్థినులు

వెలుపల దేవా మహిళా కళాశాల అధికారులు తమ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఉమా, జి. జ్ఞానమ్మ అను ఇద్దరిని రెండవ సంవత్సరం ప్రవేశానికి నిరాకరించి డిటెన్ చేసినందున వారు విషయాన్ని కోర్టుముందుకు తెచ్చారు.

విద్యార్థినులు అపరాధమైన ఫీజు చెల్లించి, రెండవ సంవత్సరపు చదువు సాగించవచ్చునని, పోలీసు కూడ నమోదు చేస్తూ వారి చదువు కొనసాగించవలసిందిగా కోర్టువారు కళాశాల వారికి ఉత్తర్వులు యిచ్చారు.

ఉపాధ్యాయ శిక్షణా శిబిరం

పెంటపాడు గేడ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాన్ని ఏలూరులో ప్రారంభించుటకు ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కేంద్రం 15-8 నుండి ప్రారంభం కానున్నది, అందుపై తరగతులు తీసుకుంటున్నామని జిల్లా విద్యాధికార్లు వెల్లడించారు.

పెంటపాడు గేడ శిక్షణా కేంద్రం ఏర్పాటు దృష్ట్యా ఏలూరు హైస్కూలు తరగతులు వేరే విధంగా సర్దుబాటు చేయబడతాయని, అందువల్ల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగబోదని విద్యాధికారులకు తెలియజేశారు.

జీతాల చెల్లింపులో జాప్యం

గూడూరు, జూలై 24

నెల్లూరు జిల్లా గూడూరు గొగినేనిపురంలో శ్రీ యం. వి. మైకా ఫ్యాక్టరీలోని, జి. వి. యన్ కంపెనీలో పనిచేస్తున్న 400 మంది కార్మికులకు రెండు నెలల నుండి జీతాలు చెల్లింపులో జాప్యం చేస్తున్నారు.

దీనికితోడు జీతాలు యివ్వకుండానే జీతాలు తీసుకున్నట్లు కార్మికుల నుండి బలవంతంగా వేలిముద్రలు పెట్టిస్తున్నారు.

ఏప్రిల్, మే, జూన్ నెలల బాకాయి లక్ష రూపాయలు కార్మికులకు యివ్వాల్సి వుంది.

ఇందులో జోక్యం చేసుకొని తప్పు వ్యక్తి లేనంగా వేలిముద్రలు వేయించుకొని, జీతాలను యివ్వకుండా జాప్యం చేస్తున్న యాజమాన్యంపైన వెంటనే తక్షణ చర్య తీసుకొని జీతాలు ఇప్పించాలని కార్మికులు లేబర్ కమీషనర్‌ను కోరుతున్నారు.

రిట్రెంచ్ మెంట్ కార్మికులను తిరిగి చేర్చుకోవాలి

గొగినేనిపురంలోని రావు ఇన్సులేటింగ్ కంపెనీలో 74 మంది ఫ్యాక్టరీ కార్మికులను తొలగించివేశారు.

1975 లో అందులో కొంతమందిని తిరిగి తీసుకున్న జాబితో రోజుకు 4 నుండి 6 గంటల వరకు, ఆదివారాలు కూడా ఓవర్ టైంపని లేకుండానే మామూలు వేతనాలను మాత్రమే యిస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఓవర్ టైం పని విధానము లేస్తూ రిట్రెంచ్ చేసిన కార్మికులను తిరిగి పని కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధ్యాయినులకు వీడ్కోలు

ఒంగోలు, జూలై 14

ఒంగోలు మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులు శ్రీమతి కమలా యదార్థమ్మ, శ్రీమతి వె. పున్నమ్మలకు ఇటీవల యిక్కడ ఒంగోలు మునిసిపల్ కమీషనర్ శ్రీ వి. వీరయ్య అధ్యక్షతన వీడ్కోలు సభ ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంగా శ్రీయుతులు కొల్లం నర్సయ్య, పి. సీతారామయ్య, శ్రీమతి మార్గరేట్ రామాంజులు సభలో మాట్లాడారు.

అనంతరం సభా కార్యదర్శి శ్రీ పి. సుబ్బారావు ఉపాధ్యాయుల పక్షాన కమీషనర్ ఉపాధ్యాయినులకు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ కోలా వెంకట్రావు వందన సమర్పణతో సభ ముగిసింది.

నాగమణి సంస్మరణ సభ

కడప, జూలై 24

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ నాయకులు శ్రీ కిన్నెర నాగమణి మూడవ సంస్మరణ సభ జూలై 12 న జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సుబ్బారాయుడు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు జె వెంకట్రామిరెడ్డి, విజయ రామరాజు నాగమణి ఆదర్శాలను, కార్యదీక్షను ప్రస్తావిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు.

కృష్ణయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

మంగళ్ దాస్‌నగర్‌లో వయోజన పాఠశాల

గుంటూరు, జూలై 25

గుంటూరులో మంగళ్‌దాస్‌నగర్‌లో ఇటీవల వయోజన పాఠశాల ప్రారంభించబడింది.

హరిజన, క్రైస్తవ వెనుకబడినవర్గాల సంఘ కోశాధికారి శ్రీ అవధానుల వెంకటసుబ్బయ్య పాఠశాలను ప్రారంభించారు.

ఈ వయోజన పాఠశాలలో 40 మంది నిరక్షరాస్యులైన వయోజనులు విద్యనేర్చుకుంటున్నారు.

భీమవరం మార్కెట్ యార్డు అవశ్యకత

భీమవరం, జూలై 24

భీమవరం — ఉండి రోడ్డులో మార్కెటు యార్డు నిర్మించుటకు అన్ని విధాల అనుకూలంగా వున్నదని తలపెట్టి అనంతరం 30 ఎకరాల భూమిని ఎక్వైర్‌చేసి సంవత్సరం గడిచినా యింకా మార్కెటు యార్డు నిర్మాణానికి పూనుకున్నట్లు కనిపించడంలేదు.

వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని మార్కెటు యార్డు నిర్మాణానికి పూనుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

165 బస్తాల సిమెంటు పట్టివేత

ఒంగోలు, జూలై 24

ఒంగోలు పట్టణంలోని బండ్లమిట్టలోని శ్రీ కాకర్ల వెంకటేశ్వర్లు దుకాణంలో దాచిన 165 సిమెంట్ బస్తాలను జూలై 23న పట్టుకున్నారు. జిల్లా పౌర సరఫరాధికారి శ్రీ యం. యస్. రహిమాన్, డిప్యూటీ తహసీల్దారు శ్రీ సి. సుబ్బారావు, శ్రీ సి హెచ్. వి. రమణారావు తమ సిబ్బందితో వెళ్ళి 165 సిమెంటు బస్తాలున్న దుకాణానికి సీలు వేశారు.

అవిశ్వాస తీర్మానంతో సర్పంచ్ తొలగింపు

మచిలీపట్నం, జూలై 26

తనపై వచ్చిన అవిశ్వాస తీర్మానం కారణంగా గంపలగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. వరసింహారావును కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ సంజీవరావు పదవినుండి తొలగించారు.

జూలై 24 న జరిగిన గంపలగూడెం గ్రామ పంచాయతీ సమావేశానికి 11 మంది సభ్యులలో 10 మంది హాజరైనారు. సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి శ్రీ జహీరుద్దీన్ అధ్యక్షత వహించారు.

హాజరైన పది మందిలో అందరూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

ఉపసర్పంచ్‌కు జరిమానా

విజయనగరం, జూలై 25

కావలి తాలూకా విజయనగరం సమీపంలో విశ్వనాథరావుపేట పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ అర్ని సోమశెట్టి తనదుకాణంలో తక్కువ తూనికలు వేయుచుండగా, కావలి తూనికల కొలతల యిన్స్పెక్టరు అతనిపై కావలికోర్టులో కేసు పెట్టగా జూలై 9 న కోర్టు యాభై రూపాయలు జరిమానా విధించింది.

వీరి పేర వున్న రేషన్ డిపోలో 600 కిలోల బియ్యం తక్కువ కలిగి వుండగా పౌరసరఫరాల అధికార్లు స్వాధీనపరచి కేసు నమోదు చేయించారు.

ఆర్. టి. సికి అల్విన్ బాడీ బిల్డింగ్ యూనిట్

హైదరాబాద్ జూలై 25

అల్విన్ మెటల్ వర్క్సుకు చెందిన ఆన్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను ఆర్. టి. సి. కి అప్పగించే అవకాశం వున్నదని రవాణా శాఖామంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఇక్కడ సూచనప్రాయంగా తెలిపారు.

అయితే యీ యూనిట్ ఆర్. టి. సి క్రింద వుండాలా లేక రాష్ట్ర పరిశ్రమల శాఖ క్రింద వుండాలా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ఒక ప్రైవేట్ సంస్థ ఆర్. టి సి కొరకు నిర్మించిన మొదటి బస్సును ఆవిష్కరిస్తూ యీ విషయాన్ని ఆయన చెప్పారు.

కొత్తగా లైసెన్సులు ఇవ్వని స్థితి రేడియో, టి. వి. ల ఉత్పత్తికి

న్యూఢిల్లీ, జూలై 26

రేడియోలు, టెలివిజను, జెన్ కార్డులు, ఎలిక్ట్రానిక్ కాలిక్యులేటర్ల వంటి యీ యాంత్రిక పరికరాల ఉత్పత్తికి కొత్తగా లైసెన్సులిచ్చే అవకాశాలు లేవు.

కేంద్ర పరిశ్రమ, పౌర సరఫరాల మంత్రిత్వశాఖలోని పరిశ్రమల అభివృద్ధి డిపార్టుమెంటు పరిశ్రమలకు పంపిన మార్గదర్శక సూత్రాల్లో పై విషయం తెలిపారు.

ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలు మాత్రం ఎగుమతులకు సంబంధించిన ఎలిక్ట్రానిక్స్ పరికరాలను, టెలిఫోన్ రిసీవర్లు, హియరింగ్ ఎయిడ్స్‌ను, ఎలిక్ట్రానిక్ ట్యూబ్స్‌ను ఎప్పటిలాగే ఉత్పత్తిచేయవచ్చు. వాటి తయారీపై ఎలాటి ఆంక్షలు విధించలేదు.

మహారాష్ట్రకు 100 టి. ఎం. సి. గోదావరిజలాలు

బొంబాయి, జూలై 25

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ అధికార్ల సమావేశంలో కుదిరిన ఒప్పందం మేరకు మహారాష్ట్రకు 100 టి ఎమ్ సి. గోదావరి జలాలు అందనున్నవి.

దవళేశ్వరం పోచంపాడు పైన ఎగువ గోదావరిలో దాదాపు రు. 200 కోట్ల ఖర్చుతో 6 నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మించవచ్చునని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు. పనులు పూర్తి అయ్యే ఈ పథకాల 4 లక్షల హెక్టార్ల భూమికి సాగునీటి సౌకర్యం కలిగించవచ్చు.

ఉభయ రాష్ట్రాల మంత్రుల భేటీ

ఈ 6 ప్రాజెక్టుల పథకాన్ని ఆమోదించేందుకు రెండు రాష్ట్రాల నీటి పారుదల మంత్రులు ఆగస్టు 5 న భేటీలో సమావేశం కాగలరని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

సహకార సంఘాలలో

బినామీ బదలాయింపుల నిరోధానికి మీసా వినియోగం

ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రులు

చొక్కారావు, సుబ్బారావు వెల్లడి

హైదరాబాదు జూలై 25

సహకార పరపతి సంఘాల్లో బినామీ బదలాయింపుల నిరోధానికి అంతరంగిక భద్రతా చట్టం క్రింద ఎలాంటి చర్యలు తీసుకునేందుకైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుదీయదు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలులో సహకారోద్యమానికి సంబంధించి తీసుకోదగిన చర్యలను గురించి చర్చించడానికి నిన్న యిక్కడ జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రిత్వ శాఖ మంత్రులు శ్రీయుతులు జె చొక్కారావు, ఎ. సుబ్బారావులు పై మేరకు ఒక నిర్ణయం తీసుకున్నారు.

సమావేశంలో మంత్రులే కాక, వ్యవసాయోత్పత్తి కార్యదర్శి శ్రీ కె సుబ్రహ్మణ్యం, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ టి. లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు.

చింతలపాడులో హత్య

నూజివీడు, జూలై 25

తిరువూరు తాలూకా చింతలపాడులో జూలై 23 న ఉదయం 10 గంటల సమయంలో పశువుల ఆసుపత్రి వద్ద శ్రీ శాస్త్రి ఆంజనేయులు అనే వ్యక్తిని కొడవలితో మెడపైనరికి వేశారు. ఆ దెబ్బకు అతడు అక్కడికక్కడే మరణించారు. ఆయన వయసు 18 సంవత్సరాలు.

హంతకుడు గంపలగూడెం పోలీసులకు లొంగిపోయాడు. కక్షలు, ఆస్తి తగాదాల కారణంగా హత్య జరిగినట్లు పోలీసులు చెప్తున్నారు. కేసును నూజివీడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు.

జాస్తి ఆంజనేయులుకు కొంతకాలంగా తగాదాలు వున్నాయని, దాంతో సంఘర్షణ జరిగిందని, ఆ దృష్టిలో పెట్టుకొని ఆంజనేయులును ఈ హత్యకు గురిచేసినట్లు తెలుస్తున్నది.

గంట అధికంగా పని చేయాలని పుయ్యూరు సమితి నిర్ణయం

పుయ్యూరు, జూలై 25

ప్రస్తుత ప్రత్యేక పరిస్థితుల్లో ఒక్క గంట అధికంగా పనిచేయాలని పుయ్యూరు పంచాయతీ సమితి యీ నెల 23 న సమావేశమై నిర్ణయించింది. సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు అధ్యక్షత వహించారు. యీ నెలాఖరులోగా మిగిలిపోయిన పని అంతా పూర్తి చేయాలని కూడా సమితి నిర్ణయించింది.

అంతకుముందు సమితి అధ్యక్షులు ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని గురించి వివరించి యీ కార్యక్రమం అమలుకు సమితి స్థాయిలో ఉద్యోగులంతా కృషి చేయాలని కోరారు.

పాకింగ్ సరుకులపై వినిమయదార్లకు రక్షణ

న్యూఢిల్లీ, జూలై 25

పాకింగ్ చేయబడిన సరుకుల విషయంలో వినిమయదార్లకు రక్షణ కల్పించేందుకు పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖ సెట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి లోక్ సభలో నేడొక బిల్లు ప్రవేశ పెట్టారు.

1975 తూనికలు, కొలతల ప్రమాణాల బిల్లు అంగాల కింద మొత్తం బరువు, కొలత, లేక సంఖ్యలో సరి ఎరువు గురించి ఉత్పత్తిదారు పేరు, పాకింగ్ ధర వాటిపై ఉండాలి. అవసరమైన రకంపై ఉత్పత్తి తేదీ, అవి నిరుపయోగమయ్యే తేదీ ఉన్నట్లుండాలి.

జూనియర్ ఇంజనీర్ల వార్షిక మహాసభ

విజయవాడ, జూలై 25

విజయవాడ డివిజనల్ ట్రాంక్ (బెటి) కమ్యూనికేషన్సు అసోసియేషన్ జూనియర్ ఇంజనీర్ల వార్షిక మహాసభ యీ నెల 20 న తేదీన శ్రీ కె. అన్నపూర్ణయ్య అధ్యక్షతన జరిగింది.

1975-76 సంవత్సరానికి యీ క్రింది వారు ఆఫీసుబేరర్లుగా ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీ వి. రామమోహనరావు ఉపాధ్యక్షులు. శ్రీ టి. వాసుదేవరావు, కార్యదర్శి శ్రీ ఎ. సుబ్బారావు కోశాధికారి శ్రీ డి. నాగిరెడ్డి

గోధుమ ఉత్పత్తుల ధరతగ్గింపు

బెంగుళూరు, జూలై 25

రోలర్ ఫ్లోర్ మిల్లులలో ఉత్పత్తిచేసే ఆటా, రవ్వ, మైదా డిపోల ద్వారా సరపరా చేసే గోధుమ ఉత్పత్తుల ధరలను కర్నాటక ప్రభుత్వం తగ్గించింది.

గతంలో కిలో ఒక్కొంటికి రు. 2-54 పైసలకు అమ్ముతున్న పోటీని రు. 2-20 పైసలకు తగ్గించారు. మైదా, రవ్వల ధరలు తగ్గించారు.

వ్యాసరచన పోటీ

మహిళా సంవత్సరం సందర్భంగా

హైదరాబాద్, జూలై 26

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం హిందీ, ఇంగ్లీషులలో వ్యాసరచన పోటీ నిర్వహించడానికి నిర్ణయించింది.

మహిళా సమస్యలపై విద్యార్థినీ విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించే ఉద్దేశంతో ఈ వ్యాసరచన పోటీ నిర్వహించనున్నారు.

రెండు భాషల్లోనూ ప్రథమ బహుమతి కింద రు. 1000 ద్వితీయ బహుమతి కింద రు. 750 తృతీయ బహుమతి కింద రు. 500 నగదు అందచేస్తారు.

వ్యాసంలో 1500 పదాలకు మించివుండరాదు. ఈ క్రింది అంశాల్లో ఏ ఒక దానిపైనైనా రాయవచ్చు: (1) ప్రస్తుత విద్యా విధానంలో ధోరణులు మహిళా ప్రగతికి ప్రతిబంధకాలుగా వున్నాయా? (2) గ్రామీణ వృత్తి విజ్ఞాన కార్యక్రమంలో స్త్రీలు చేయగలిగిందేమిటి? (3) మహిళా ప్రగతికి అనుగుణంగా పురుషుల వైఖరిలో మార్పు తెచ్చేదెలా?

18 సంవత్సరాలు మించని హైస్కూలు విద్యార్థులు, 18, 25 మధ్య వయసుగల కాలేజి విద్యార్థులు పోటీలో పాల్గొనడానికి అర్హులు.

విద్యార్థి వ్రాసిన వ్యాసాన్ని అతని పుట్టిన తేదీని ధ్రువీకరిస్తూ ఆ యా విద్యాసంస్థల అధిపతులు సర్టిఫికెట్లను జతపరచి పంపాలి.

ఈ క్రింది అడ్రసుకు వ్యాసం నాలుగు ప్రతులను పంపాలి.

స్పెషల్ డ్యూటీ ఆఫీసర్, సోషల్ వెల్ఫేర్ డివిజను, రూము నెం. 616 "ఎ" వింగ్ శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-110001.

వచ్చే ఆగస్టు 31 లోగా పై అధికారికి వ్యాసాలు చేరాలి. వ్యాసాలు పంపే కవరు పైన "ఐ. డబ్ల్యు. వై. వ్యాసరచన పోటీ" అని రాయాలి.

హరిజనులఇళ్ళస్థలాలకు 13 లక్షలు మంజూరు

ఈ సంవత్సరం జిల్లాలోని హరిజనులకు, 13 లక్షల రూపాయలు ఖర్చుతో ఇళ్ళ స్థలాలను సమకూరుస్తున్నామని సమితి గూడెం సమితి సమావేశంలో ప. గో. జిల్లా కలెక్టరు శ్రీ డి కె రెడ్డి చెప్పారు.

చెరువు గట్లపై, కాల్వల పైనున్న కబ్జాలను తొలగించాలని, చెరువుల్లో చేపల పెంపకంపై శ్రద్ధవహించాలని, అధికారులు చెరువుల అభివృద్ధికి అవసరమైనంతవరకు తప్పక కృషి జరగాలని కలెక్టరు పేర్కొన్నారు.

కుమారదేవం ఎత్తిపోతల పథకంవల్ల ఇటీవల పోలవరం తాలూకాలో ఆరువేల ఎకరాలకు సాగునీరు సమకూరుతున్నది. 36 గ్రామాల త్రాగునీరు సమస్య తీరగలదని, దీనికి ప్రభుత్వ యిరిగేషన్ డిపార్టుమెంట్ లిఫ్టు ముందుగా వెళ్ళిపైన పని జరుగునని ఆయన అన్నారు.

బ్లడ్ బ్యాంకు ప్రారంభం

గూడూరు, జూలై 24

గూడూరులో కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన బ్లడ్ బ్యాంక్ భవనాన్ని జూలై 18 న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శాసన సభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గూడూరు మునిసిపల్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు శ్రీ బి దశరథరామిరెడ్డి మాట్లాడారు.

గూడూరు హాస్పటల్ అభివృద్ధికి పట్టణ ప్రముఖులు, దాతలు దీనికోసం చేసిన లక్ష యాభై వేల రూపాయలకు మిగతాడబ్బు చేర్చి 30 పడకలతో ప్రభుత్వం త్వరలోనే ఆసుపత్రిని నిర్మిస్తుందని శ్రీ రాజమల్లు అన్నారు.

ఆటోమేటిక్ టెలిఫోన ఎక్స్ఛేంజి ప్రారంభం

రాజమండ్రి, జూలై 21

వంకవలెపు రాజమండ్రి ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని జూలై 19 న డా. పి. వి. సూర్యారాయుడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు డి.ఇ. టి. శ్రీ కె యన్. రావు అధ్యక్షత వహించారు. ఈ ఎక్స్ఛేంజి కృష్ణా ఫ్యాక్టరీ గెస్ట్‌హౌస్‌లో ప్రారంభించబడింది.

హరిజన, గిరిజనులచే 350 ఎకరాల భూమి ఆక్రమణ

నర్సీపట్నం తాలూకాలో

నర్సీపట్నం, జూలై 26

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకాలో సుమారు 350 ఎకరాల బంజరు భూమిని హరిజన గిరిజన, వ్యవసాయ కార్మికులు ఆక్రమించుకున్నారు.

లింగాపురం, యల్లారాలు గ్రామాలకు చెందిన 80 కుటుంబాల వ్యవసాయ కార్మికులు మాదిలమ్మ రిజర్వుడు ఫారెస్టుకు అనుకొనివున్న 200 ఎకరాల అటవీ బంజరును ఆక్రమించారు. ఈ ఆక్రమణ కార్యక్రమానికి జిల్లా యువజన సమాఖ్య నాయకులు శ్రీ వై. మాణిక్యరెడ్డి నాయకత్వం వహించారు.

గార్లపాడు రిజర్వు ఫారెస్టును అనుకొని వున్న 60 ఎకరాల అటవీ బంజరును గిరిజన సంఘ నాయకులు శ్రీ నాగిరెడ్డి వెన్నయ్యదొర నాయకత్వాన సలంకి, ప్రవరాడ గ్రామాలకు చెందిన 30 కుటుంబాల వారు ఆక్రమించారు.

అన్నవరంపాలెం, జిలెడపూడి, యర్రవరం, ప్రాంతాలలో స్థానిక కార్యకర్తలు శ్రీ పాత వెంకయ్యదొర నాయకత్వం క్రింద భూమిని ఆక్రమించారు.

హరిజన, గిరిజన మహిళలు కూడా అత్యంత ఉత్సాహంతో ఈ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వ భూమి పంపకం

ఖమ్మం, జూలై 23

ఖమ్మంతాలూకా వెంకటాయపాలెం పంచాయతీలోవున్న గొల్లగూడెం గ్రామంలో 63 మంది పేదలకు 18 వేల ఖరీదు చేసిన 6 ఎకరాల భూమిలో ఇండ్ల స్థలాల పట్టాలను జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. వి. ఆర్. కె ప్రసాద్ పట్టాలు పంచి యిచ్చారు.

ఖమ్మంతాలూకా తనికెళ్ళ గ్రామంలో 166 ఎకరాల భూమిపైన 118 మంది పేదలకు పట్టాలు యిచ్చారు. ఖానాపురం హవేలి గ్రామంలో కూడా 16 మంది పేదవారలకు 36 ఎకరాల భూమిపైన పట్టా సర్టిఫికెట్లు యిచ్చారు.

ఈ పట్టాలు అందిన వారందరికీ చిన్న రైతుల అభివృద్ధి పథకం క్రింద ప్రభుత్వం అప్పులు కూడా మంజూరు చేస్తున్నట్లుగా కలెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం తహసీల్దారు శ్రీ నర్సింహారెడ్డి, ఖమ్మం సమితి బి. డి. వో. రామబ్రహ్మాచార్యులు కూడా పాల్గొన్నారు.

10 ఎకరాల భూమి ఆక్రమణ

రామచంద్రపురం జూలై 24

రాజమండ్రి తాలూకా, దుప్పలపూడి శివారు పేరామాతం గ్రామానికి చెందిన పెద్ద లోతట్టులోని దాదాపు 10 ఎకరాల మెరక భూమిని 6 హరిజన కుటుంబాలు జూలై 20 న ఆక్రమించుకున్నాయి.

ఈ ఆక్రమణ ఉద్యమానికి అనపర్తి గ్రామ కమ్యూనిస్టు శాఖా కార్యదర్శి శ్రీ గండేపల్లి వెంకటరావు హరిజన సేవాసంఘం అధ్యక్షులు శ్రీ తనుమేరు వెంకటయ్య నాయకత్వం వహించారు.

పట్టాలు రద్దుచేస్తూ జారీచేసిన ఉత్తర్వులు ఆపివేయాలి

ముదివర్తి చెరువు సాగుదార్ల విజ్ఞప్తి

నెల్లూరు జూలై 25

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలోని ముదివర్తి చెరువు సాగుదార్లకు యిచ్చిన పట్టాలు రద్దుచేస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఆపుచేయాలని, వెంటనే రద్దుచేయాలని ఈ నెల 18 న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లారైతుసంఘం నాయకత్వాన 300 మందికి పైగా సాగుదారులు జిల్లా రెవిన్యూ అధికారిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ముదివర్తి చెరువుకు చుట్టు ప్రక్కల వున్న ముదివర్తి, చిలకల, పడమలూరు గ్రామాలకు చెందిన నిరుపేద హరిజన, గిరిజన తదితర వెనుకబడిన జాతులకు చెందిన 400 కుటుంబాల వారు గత 30 సంవత్సరాలుగా చెరువుపక్క పోరంబోకులో సాగు చేసుకుంటున్నారు. 1972 వ సంవత్సరం నాటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సాగుదారులకు డి. ఫారం పట్టాలు కూడా పంచి యిచ్చారు.

యిప్పుడా ప్రదేశంలో చెరువులేదు విద్యుత్ పరిపూర్ణ సాగుకు వీలుగా టాంకులు వున్నాయి. 6 కరెంటు మోటార్లు, 15 ఆయిల్ యింజన్‌లతో లిఫ్ట్ ఇరిగేషన్ చేసి రెండు మూడు పంటలు పండిస్తున్నారు. ఈ సాగువల్ల చెరువు ఆయకట్టుకు కూడా ఎలాంటి నష్టం జరుగలేదు.

ముఖ్యమంత్రి పట్టాలిచ్చిన తర్వాత, ఈ భూమి సుక్షేత్రమైన పంట భూమిగా మారిన అనంతరం యిప్పుడు తమ అనుమతి లేకుండా ఈ భూములకు పట్టాలివ్వటానికి వీల్లేదని పి. డబ్ల్యు. డి. శాఖవారు అభ్యంతరం తెలియజేయడంవల్ల, ప్రభుత్వం దేనికలెక్టరు నోటీసులు జారీచేసింది.

వెంటనే ఆ ఉత్తర్వులు అపుచేయమని స్థానిక అధికార్లకు చేసిన విజ్ఞప్తులు ఫలించక పోవడంతో, ముఖ్యమంత్రికి జ్ఞాపన పత్రం సమర్పిస్తే వారి ఉత్తర్వులను అపు చేశారు.

కానీ ఈ సంవత్సరం సాగుదార్లపై పెత్తనాలు పెరిగింది, తిరిగి ముఖ్యమంత్రి యిచ్చిన పట్టాలను రద్దుచేస్తూ ఉత్తర్వులిచ్చారు.

ఆయకట్టుకు ఏ లాంటి ఆటంకం లేకుండా 400 కుటుంబాల వారు సాగు చేసుకుంటున్న 500 ఎకరాల భూమిలో మున్ముందు చెరువు నిండా చెరువు దున్నుకుని సాగుచేసుకుంటున్నారని, ఈ ఉత్తర్వులవల్ల 400 కుటుంబాలు జీవనోపాధి పోతుందని వ్యవసాయ కార్మిక, రైతు సంఘ నాయకులు రెవిన్యూ అధికారికి విన్నవించారు.

యిచ్చిన పట్టాలరద్దుకు ఎలాంటి కారణం లేకుండానే పి.డబ్ల్యు.డి.వారి అనుమతినిమిత్తం బెదిరించినట్లు పాంలేక కాలాలు దున్నడం సరికాదని, ఈ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

త్వరలో హెల్సింకిలో సోవియట్ అమెరికా చర్చలు: హెన్రీ కిసింగర్ వెల్లడి

వాషింగ్టన్, జూలై 24

వచ్చేవారం హెల్సింకిలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్‌తోను కీలకాయుధాల పరిమితి, యూరప్‌లో సైన్యాల తగ్గింపు సమస్యలపై చర్చిస్తానని అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ నేడిక్కడ పత్రికా సమావేశంలో తెలిపారు.

బ్రెజ్నెవ్‌తో తాను రెండుసార్లు చర్చలు జరుపుతానన్నారు.

జూలై 30 న హెల్సింకిలో ప్రారంభం కానున్న యూరప్ భద్రతా మహాసభకు హాజరయ్యే సోవియట్ యూనియన్ ప్రతినిధి వర్గానికి బ్రెజ్నేవ్ నాయకత్వం వహిస్తారు.

కీలకాయుధాల పరిమితిపై ఉభయ నాయకులమధ్య ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని కిసింగర్ అన్నారు.

పశ్చిమాసియా సమస్యను ప్రస్తావిస్తూ తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇజ్రాయిల్ ఈజిప్టు రెండూ ఉత్సాహంగా ప్రయత్నిస్తున్నాయన్నారు.

అనేక కీలక సమస్యలపై తీవ్రమైన భేదాలు ఉన్నందున ఒప్పందం కుదురుతుందని ఇప్పుడే చెప్పడం సాధ్యం కాదన్నారు.

అయితే ఉభయుల మధ్య కొన్ని విషయాల్లో సాధించబడిందని "అనుకూల్యం తిరిగి అవసరం కావచ్చునని కిసింగర్ అన్నారు.

పోర్చుగల్ సమస్యను ప్రస్తావిస్తూ ఆ దేశంలో సోవియట్ యూనియన్ జోక్యం చేసుకుంటున్నదని ఆరోపించారు.

హెల్సింకిలో ఈ విషయాన్ని అమెరికా సోవియట్ దృష్టికి తెస్తుందని చెప్పుతున్నారు.

టాస్ ప్రకటన

మాస్కో, జూలై 28

వచ్చే బుధవారం హెల్సింకిలో ప్రారంభం కాబోయే యూరప్ భద్రతా మహాసభకు హాజరయ్యే వర్గాల సభ్యుల గల ప్రతినిధి వర్గానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ నాయకత్వం వహిస్తారని టాస్ ప్రకటించింది.

శిఖరాగ్ర ప్రకటనపై ఫోర్డు వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 26

రోజురోజుకు పెరిగిపోతున్న విమర్శ దృష్ట్యా, హెల్సింకిలో వచ్చేవారం జరిగే యూరప్ భద్రతా మహాసభ శిఖరాగ్ర సమావేశంలో "యూరప్‌కమ్యూనిస్టుబాక్"కు ఎలాంటి న్యాయసంబంధమైన, కీలకమైన రాయితీలు యివ్వబోమని అమెరికా అధ్యక్షుడు ఫోర్డు నేడిక్కడ చెప్పారు.

అధ్యక్షుడు ఫోర్డు, విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్‌లు తూర్పు యూరప్ దేశాల పర్యటనకు బయలుదేరుతున్నారు.

శిఖరాగ్రసభకువ్యతిరేకమైన వైఖరిని తెలిపి కిసింగర్ అన్నారు.

"మానవతకు, చట్టబద్ధమైన ప్రమాణాలను ఐ. రా. స. ప్రణాళిక మానవహక్కుల ప్రకటనలాంటి అనధికార ఒప్పందాలను పునస్కరించుకొని మేము ఇదివరకే చేసిన హామీలకుమించి మేమేమీ వాగ్దానం చేయడంలేదని ఫోర్డు అన్నారు.

పోర్చుగల్ తన భవిష్యత్తును తానే నిర్ణయించుకొనేటట్లు చేయాలి. స్వాతంత్ర్యం కోసం సోవియట్ నాయకులను అమెరికా వత్తిడి చేస్తుందని కిసింగర్ అన్నారు.

పోర్చుగల్ కమ్యూనిజంవైపు సాగిపోవాలన్న ప్రయత్నాలకు సంబంధించింది సోవియట్ యూనియన్ పూర్తిగా నిందించటం పొరపాటు సోవియట్ యూనియన్ను నిందించటం మంచిది కాదు. పోర్చుగల్లో చేయవలసిన పనులకు సంబంధించి పశ్చిమదేశాలు చేయలేక విచారం చెందాయి. ఇందుకు వాటినికూడా నిందించవలసివుంది అని అన్నారు..

సాదత్‌తో చర్చలకు వాల్డ్‌హీమ్ రాక

కైరో, జూలై 26

పశ్చిమాసియాలో ఐ. రా. స. శాంతిసేనల భవిష్యత్తుపై ఈజిప్టు అధ్యక్షుడు సాదత్‌తో చర్చలు జరపటానికి ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్ నేడిక్కడికి వచ్చారు.

సభలు- సమావేశాలు

ప్రకాశంజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల ముఖ్యకార్యకర్తల సమావేశం ఈనెల 29 మధ్యాహ్నం 11 గంటలకు ఒంగోలులోని కల్యాణమంటపంలో జరుగుతుంది. శ్రీయుతులు కె ప్రతాపరెడ్డి,నల్లూరి వెంకటేశ్వర్లు హాజరవుతారు.

* * *

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం ఈనెల 29 మధ్యాహ్నం 12 గంటలకు కావలిలో జరుగుతుంది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు సమావేశంలో ప్రసంగిస్తారు.

* * *

తాడేపల్లి గూడెం తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం యీనెల 27 న మధ్యాహ్నం 1 గంటకు తాడేపల్లిగూడెం తాలూకా మిల్లర్సు ఎసోసియేషన్ హాలులో జరుగుతుంది.

* * *

భీమవరం తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం భీమవరం తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో 27న ఉదయం 11 గంటలకు జరుగుతుంది. శ్రీ డి.ఎం. ఎ. యస్ శర్మ హాజరౌతారు.

* * *

తాడేపల్లి గూడెం తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఆగస్టు 6 న తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది

* * *

ఖమ్మంజిల్లా రైతుసంఘ విస్తృత సమావేశం ఆగస్టు 6 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం మార్క్సు భవన్‌లో జరుగుతుంది. సమావేశానికి రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు హాజరవుతారు.

* * *

వరంగల్‌జిల్లా యువజన విద్యార్థి ఫెడరేషన కార్యకర్తల సమావేశం జూలై 29 మధ్యాహ్నం 12గంటలకు వరంగల్‌లో జరుగుతుంది.

శ్రీ సుధాకర రెడ్డి హాజరవుతారు.

ఉత్తమ చికిత్స

నా స్వప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, ఉద్రేకనష్టము నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా. రండి. డా॥ దేవర, ఫోన్: 651 మార్వాడిగుడివద్ద, తెనాలి. బ్రాంచి 9.డి కెనాల్‌స్ట్రీట్, మద్రాసు-17.



అంతరిక్ష పరిశోధనశాఖ

మద్రాసు

టెండరు నోటీసు

నెం. ఎఐడి/ఎయస్‌ఎ/19/75-76

శ్రీహరికోట రేంజి, శ్రీ హరికోట (వయా, సూళ్ళూరుపేట నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని టెక్నికల్ సెంటర్ వద్ద కమ్యూనికేషన్ సెంటర్ ఎర్తింగ్, ఫాల్స్ ఫ్లోరింగ్ మరియు ఫాల్స్ సీలింగ్ వేయుట కొరకు టెండరు కనస్ట్రక్షన్ యింజనీర్, సి.ఇ.డి. డి ఓ యస్, 8వ ఫ్లోర శాస్త్రి భవన్, 35 హాడోస్ రోడ్, మద్రాస్ 600006 వారిచే 12.8.75 మధ్యాహ్నం 2.30వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3 గంటలకు తెరువబడును. ఎస్టిమేటెడ్ మొత్తం రూ 107000/-. ఎర్నెస్టుమనీ రు. 2615/-. వివరాలు, టెండరు ఫారాలు సొంటు పై కార్యాలయం నుండి మరియు ఇంజనీర్, యస్. ఇ. కన్‌స్ట్రక్షన్ డి ఇ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ అంతరిక్ష పరిశోధనశాఖ, శ్రీహరికోట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయం నుండి 28.7.75 నుండి 11.8.75వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 4వరకు రు.10/- వగైరా సేల్సుటాక్సు చెల్లించి పై పనులు చేయగల్గిన కాంట్రాక్టర్లు దరఖాస్తు వ్రాతమూలంగా దాఖలుచేసి పొందవచ్చును.

davp 643 (41)75

తెలుగు చిత్రసీమకు సరికొత్త చరిత్ర

జాతీయ స్థాయిలో మన తెలుగు చిత్రాలకు ప్రాంతీయ బహుమతులు రావా? అనే హాస్యాస్పదమైన ప్రశ్నకు సమాధానం ఏమిటి? అని అనుకుంటున్న సమయాన

అంతర్జాతీయ స్థాయిలో వైజ్ఞానిక సంబంధాలు పెంచుకుంటూ వాటి ద్వారా మన చిత్రాలకు వ్యాపారరీత్యా మార్కెట్టును పెంచుకునేందుకు విదేశాలలో ఏర్పాటు చేయబడిన భారతీయ చిత్రోత్సవాల సందర్భంగా

పోలెండ్ - యుగోస్లేవియా - సోవియట్ రష్యాలలో

అనేక పట్టణాలలో ప్రదర్శింపబడడానికి మన కేంద్ర సమాచార శాఖ, దాని తాలూకు చలన చిత్రోత్సవ-అనుబంధ శాఖ వారు ఎన్నిక చేసిన ఏడు భారతీయ చిత్రాలలో మన తెలుగు చిత్రం ఒకటి. అదే...

తీర్పు

THE JUDGEMENT

బెర్లిన్ చలన చిత్రోత్సవ కార్య నిర్వాహకులచే పిలువబడి అక్కడ ఫిలిం మార్కెట్‌లో ప్రదర్శింపబడిన చిత్రం మన "**తీర్పు**"

అల్జీరియా గవర్నమెంటుతో మన కేంద్ర సమాచార శాఖ ఒడంబడికలు పూర్తికాగానే 'దేశోద్ధారకులు' చిత్రంతో బాటు ఆ దేశానికి ఎగుమతి కాబోతున్న చిత్రం మన "**తీర్పు**"

ఇండో-నైజీరియన్ కో-ప్రొడక్షన్‌కు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ప్రభుత్వపు సంప్రదింపులు పూర్తికాగానే చిత్ర నిర్మాణానికి సిద్ధమౌతున్న చిత్రం మన "**తీర్పు**"

యింకా ప్రాంతీయ విడుదల కాకముందే యిన్ని దేశాలకు పంపబడుతూ తెలుగు చిత్రసీమకు సరి క్రొత్త చరిత్రను సృష్టిస్తున్న మొట్ట మొదటి తెలుగు చిత్రం.

తీర్పు

THE JUDGEMENT

అంతర్జాతీయంగా ఫిలిం మార్కెట్టులో మన తెలుగు చిత్రానికి యింతటి స్థాయిని కలిగించిన కేంద్ర సమాచార శాఖ వారికి (MINISTRY OF INFORMATION & BROADCASTING) వారి తాలూకు చిత్రోత్సవ అనుబంధ శాఖ వారికి (DIRECTORATE OF FILM FESTIVALS) నా హృదయపూర్వక కృతజ్ఞతలు

రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వపు గుర్తింపును పొందుతున్న వారికంటే కేంద్ర ప్రభుత్వపు గుర్తింపుతో అంతర్జాతీయంగా ఒక స్థాయిని పెంచుకుంటున్న మన తెలుగు చిత్రపరిశ్రమకు ఈ సమయంలో మన రాష్ట్ర ప్రభుత్వపు సహకార సంపత్తులు కూడా తోడైతే మనం మాత్రం ఎవరికంటే తక్కువ? అనే ప్రశ్న వేసుకోగలుగుతాం.

నా **తీర్పు**కు కేంద్ర ప్రభుత్వం వారి తీర్పుతోబాటు రాష్ట్రప్రభుత్వం వారి తీర్పు, ప్రజల తీర్పు కూడా చాలా అవసరం.

అలాంటి తీర్పును ప్రజలూ ప్రభుత్వమూ యిచ్చిన రోజున మేము నిర్మించే బాక్సాఫీసు చిత్రాలతో బాటు
అంతర్జాతీయ స్థాయిలో

తెలుగు తెరకు తీర్పును సాధించగల సాంకేతిక నిపుణులు, నటీనటులు, యువ నిర్మాతలు, మన తెలుగు నాట ఎందరో వున్నారని రుజువు చేయగలుగుతుంది మన తెలుగు చిత్రసీమ.

LION U. విశ్వేశ్వరరావు B.Sc.,
విశ్వశాంతి - మద్రాసు.

A.S Murty

GOTE 71

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు; ఎడిటర్ : సి. రాఘవాచారి; ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-520004 1133/57.